ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, జూలై 31, 2009

13 వ శా. స. II స. వాల్యూం -- I నంబరు -- 6

శక సంవత్సరము - 1931, శ్రావణం - 9

## FRIDAY, THE 31st JULY, 2009

## 13 L.A. II S. VOL-- I No. - 6

9 - Sravan, 1931 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నర్సింహారావు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : ఆరవరోజు)
శుక్రవారము, జూలై **31, 2009**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. జీరో అవర్

4. సభా కార్యక్రమము

(హోం శాఖా మంత్రి స్టేట్‌మెంట్ చేయాలని కోరుతూ)

5. వివరణ

(హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అఫ్జల్‌సాగర్ వద్ద జరిగిన హి ంసాత్మక సంఘటన గురించి హోంశాఖా మంత్రి గారి వివరణ)

6. 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

7. 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై ఐదవరోజు సాధారణ చర్చ

---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motions have received today.

Adjournment Motions notice given by Sri K. Harishwar Reddy and others Regarding problems of farmers and other consumers due to the erratic power distribution systems in the State is disallowed.

Adjournment Motions notice given by Sri E.Rajender and others Regarding Hardships of ryots in Telangana Area due to power cut is disallowed.

Adjournment Motions notice given by Sri G. Mallesh and others Regarding disappearance of cultivated lands and residential houses and many villages in many districts in Telangana Region due to the actions of the management of Singareni Collieries is disallowed.

Adjournment Motions notice given by Smt. Bhuma Sobha Nagi Reddy and others Regarding disappearance of many villages including residential houses, agricultural lands, etc. in many Telangana districts due to the open cast mining in Singareni Collieries is disallowed.

Adjournment Motions notice given by Sri G.Kishan Reddy Regarding the press reports about the activities of international terrorist organization in the State particularly in Hyderabad city is disallowed.

Adjournment Motions notice given by Sri Julakanti Ranga Reddy Regarding the need to discuss on power cut in the State is disallowed.

(Interruptions from the Members of T.D.P., T.R.S. and P,.R.P.)

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి): అధ్యక్షా, విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో చాలా ఇబ్బందులున్నాయి.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, దీని మీద ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ ఎం. నర్సింహులు(తుంగతుర్తి): సార్, కనీసం మూడు గంటలు కూడా విద్యుత్ ఇవ్వక రైతులు ఇబ్బంది పడుతున్నారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ): సార్, 9 గంటలు కరెంటు ఇస్తారని చెప్పి, దానికి అనుగుణంగా రైతులు పంటలు వేసుకొని వున్నారు. పంటలు ఎండిపోతున్నాయి.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు "గ్రామాల్లో రైతుల పాట్లు, రాష్ట్రంలో అధినేతల కునుకుపాట్లు" "విద్యుత్తు లేదు, రైతుకు నిద్ర లేదు" అని వ్రాసి వున్న ప్లకార్డులను ప్రదర్శించారు)

శ్రీ ఈటెల రాజేందర్ : సార్, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. వీళ్ల పరిపాలనలో పవర్‌కట్ వుంటే మాత్రం ఇంత అన్యాయమా సార్?

శ్రీ ఎం. నర్సింహులు : ప్రభుత్వం మాటలే తప్ప, రాష్ట్రంలో లో-ఓల్టేజీ ఒక పెద్ద సమస్యగా వుంది.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, అర్థరాత్రి వచ్చే దొంగ కరెంటుతో నీళ్లు త్రాగలేకపోతున్నాం సార్. చాలా ఇంపార్టెంటు ఇష్యూ సార్.

శ్రీ ఎం. నర్సింహులు : కరెంటు సప్లై మీద స్టేట్‌మెంట్ చేయమనండి. చాలా ఇబ్బందికరంగా వుంది.

శ్రీ టి. హరీశ్‌రావు : సార్, రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి, చాలా ఇబ్బందిగా వుంది.

(తెలుగుదేశం, టీఆర్ఎస్, సిపిఐ, ప్రజారాజ్యం పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు విద్యుత్ సరఫరాకు సంబంధించి ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ ఇప్పించాలంటూ గౌరవ సభాపతికి విజ్ఞప్తి చేయసాగారు)

(అంతరాయం)

MR. SPEAKER : Come in some other form, I will surely allow To-day we have got budget discussion. You have got the opportunity to raise this issue in the budget discussion also when the Minister for Finance giving his reply మీరు అడిగిన ప్రశ్నలకు సంబంధించి కూడా సమాధానం ఇస్తారు. దాని తరువాత, ఈ రోజు మనకు ఇంకా బడ్జెట్ మీద మాట్లాడటానికి రెండు రోజులుంది. ఈ రోజూ, సోమవారం వుంది. మీరు ఏ సబ్జెక్టు కావాలో బడ్జెట్‌లో చర్చిస్తే, మనం కావాలనుకుంటే ఏదో ఒక రూపంలో దాన్ని లిస్ట్ చేయడం జరుగుతుంది.

('స్టేట్‌మెంట్ ఇప్పించండి సార్' అని ప్రతిపక్షాల సభ్యులు గౌరవ సభాపతికి విజ్ఞప్తి చేయసాగారు)

Today, we are already in short of time. మధ్యలో ఒక రోజు పోయింది. అందువల్ల కొంచెం టైం పోయింది. About four and a half an hour budget discussion we have to finish before Monday. అంటే మనం ఏదైతే పది, పన్నెండు గంటలు అనుకున్నామో, అందులో సభ్యులు మీరంతా మాట్లాడే సమయమే ఇంకా నాలుగున్నర గంటలు మిగిలుంది. అందుకని, ఇప్పటికే మనకు టైం షార్టేజి వుంది కాబట్టి, let's not waste the time. సోమవారం తరువాత, you please come in some other form, I will surely allow you about discussion on power.

శ్రీ టి. హరీశ్‌రావు (సిద్దిపేట): సార్, 9 గంటలు కరెంటు ఇవ్వమనండి, పంటలు ఎండిపోతున్నాయి.

శ్రీ ఈటెల రాజేందర్ : సార్, 9 గంటలు కాదు సార్, ఇస్తామన్న ఏడు గంటలు కరెంటు ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ : మీరు మీ బడ్జెట్ స్పీచ్‌లో కూడా మెన్షన్ చేసారు. మీరు అడిగిన వాటన్నింటికీ కూడా, I think the Government will reply to that.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః సార్, మాకు కరెంటు సప్లై కావాలి గాని, రి ప్లైకాదు.

MR. SPEAKER : We have got four and a half an hour time to discuss about budget today. To-day is the final day for discussion. We have got only Monday and we have to go by schedule.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ః సార్, స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER : Statement has got no effect. ఇప్పుడూ..you come in some other form. You know you are a senior person, you were the Chief Whip. You were in Parliament. We will not allow questions on statements. Please come in some other form, I will surely allow. Come under Rule 344 or some other form, I will surely allow.

(Interruption)

You please take the opportunity in the Budget and the Minister for Finance will reply on it. He is an expert on Electricity also. Many years, he was the Power Minister. He will give an appropriate reply to you.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు(నిజమాబాద్) ః నా మనవి ఏమంటే, ప్రాముఖ్యత లేదూ అన్నప్పుడు, స్ట్రక్చర్ డిబేట్ వుంటే బాగుంటుంది.

MR. SPEAKER : Please come in some other form, I will surely allow it.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు ః రోశయ్య గారి రిప్లై మీద మాకు డౌట్ లేదు.

MR. SPEAKER : Now, Question No. 41(63), Minister for Major and Medium Irrigation.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## శ్రీశైలం, వెలుగోడు ప్రాజేక్టుల నిర్వాసితులకు నష్టపరిహారం

ప్రశ్న నెం. 41(63)

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ)– గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) శ్రీశైలం, వెలుగోడు ప్రాజెక్టులను నిర్మించడం వల్ల నష్టపోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు కోసం ఏదేని కాలపరిమితిని నిర్ణయించడమయిందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య ):**

అ) నష్టపరిహారం చెల్లింపుతో సహా ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబముల రీసెటిల్‌మెంట్, రీహాబిలిటేషనులను ప్రాజెక్టుల నిర్మాణంతోపాటే ఏకకాలంలో చేపట్టడమయింది. నష్టపరిహారం చెల్లింపుకు ఎటువంటి నిర్ధిష్ట కాలపరిమితిని నిర్ణయించలేదు. ఈ రెండు ప్రాజెక్టుల క్రింద

నిర్వాసితులకు నష్టపరిహారాన్ని చెల్లించడమయింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తగిన విధంగా పునరావాసం కల్పించడమయింది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.8.40

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి: అధ్యక్షా , మంత్రిగారు అందరికీ నష్టపరిహారం దాదాపు చెల్లించినట్లుగా చెబుతున్నారు. దాంట్లో పూర్తిగా వాస్తం లేదు. ఎందుకంటే లోక్ అథాలత్‌లో ఎవరైతే ఒప్పుకొని ప్రభుత్వానికి రాసిచ్చారో, వాళ్ల కేసులకు మాత్రమే ప్రభుత్వం పూర్తిగా కాంపెన్‌సేషన్ చెల్లింది. ఆ డబ్బులు సరిపోని వాళ్లందరూ కోర్టుకెళ్లారు. కోర్టుకు వెళ్లిన వాళ్లలో దాదాపుగా ఇంకా కొంత మందికి రావల్సి ఉంది. దాదాపు రూ.8 కోట్ల వరకూ రైతులకు అందవలసి ఉంది. ఇంకా కొంత మందికి లీగల్‌గా డాక్యుమెంట్లు కరెక్ట్‌గా లేవని చాలా వరకూ పెండింగ్ పెట్టారు. కొన్ని డాక్యుమెంట్లను అధికారులే మిస్సైపోయాయని రైతులకు చెబుతున్నారు. అన్నదమ్ముల మధ్య ఉన్న పంచాయితీలు కానివ్వండి, గ్రామాలలో ఉన్న కలహాలను బట్టి కానివ్వండి, వీటన్నింటికి కూడా ప్రభుత్వం పూర్తిగా నష్టపరిహారం చెల్లించలేదు. వాటన్నింటినీ కూడా ముఖ్యమంత్రిగారు... మంత్రిగారు, అధికారులకు ఆదేశాలిచ్చి, ఎక్కడైతే పెండిగ్ ఉన్నాయో, వాటన్నింటినీ టేకప్ చేయాలని, గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా, జివో నెం.98 క్రింద భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి కూడా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పి ఆ రోజు 98 జివోలో జారీచేయడం జరిగింది. ఇప్పటిదాకా ఒక్క కుటుంబానికి కూడా ప్రభుత్వం ఎటువంటి ఉద్యోగావకాశాలు కల్పించలేదు. అదేవిధంగా, విశాఖపట్నంలో ఉన్నటువంటి స్టీల్ ప్లాంట్‌లో ఇరవై వేల ఎకరాల భూమిని కోల్పోతే, దాదాపు నాలుగు వేల మందికి ఉద్యోగావకాశాలను కల్పించారు. ఈ ప్రాజెక్టు క్రింద రైతులు యాభై వేల ఎకరాలకు పైగా భూములను కోల్పోతే, ఇప్పటిదాకా ఒక్క కుటుంబానికి కూడా ఉద్యోగావకాశాలను కల్పించలేదు. గౌరవ మంత్రిగారు వెంటనే చర్య తీసుకొని, ఏదైతే 98 జివో ఉందో, ఆ జి.ఓను అమలుపరచాలని చెప్పి, తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ లబ్బి వెంకటస్వామి(నందికొట్కూరు): అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి గారు, 98 జివో గురించి సభలో ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది. ఆ 98 జివో తేది.15.04.1986న అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన జివోకు సంబంధించిన వ్యవహారం ఇది. దానికి సంబంధించి అక్కడ 42 గ్రామాలకు సంబంధించిన నిర్వాసితులు శ్రీశైలం ముప్పుకు గురికావడంతో, నందికొట్కూరు నియోజకవర్గానికి సంబంధించిన 42 గ్రామాలకు ఆనాటి మా డిఆర్‌సీలో మేము రిజల్యూషన్ పాస్ చేసి, 98 జివోకు సంబంధించిన నిర్వాసితులెవరైతే ఉన్నారో, వారినందరినీ కూడా మన ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని, అంటే గతంలో ఇచ్చిన జివోకు ఆరోజు ఆనాటి ప్రభుత్వం స్పందించకపోయినా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఆ జివోలో ఎవరైతే నిర్వాసితులున్నారో, నిరుద్యోగులున్నారో, వారికి కచ్చితంగా మనం ఉపాధిని కల్పించాలనే ఉద్దేశంతో, ఆనాటి గౌరవ మంత్రి కాసు కృష్ణారెడ్డిగారు, మా మంత్రివర్యులందరు కలిసి మేము ఆరోజు జివో తీసుకోవడం జరిగింది. దానిలో భాగంగానే డిడిఆర్‌సిలో రిజల్యూషన్ పాస్‌చేసి, డిడిఆర్‌సి ద్వారా ఆరోజు మనం.....

మిస్టర్ స్పీకర్: మీకు మంత్రిగారి నుండి ప్రభుత్వం నుండి ఏమి అన్సర్ కావాలో అడగండి. మీకు కాంపెన్సేషన్ డ్యూ ఉందా అటువంటి క్వశ్చన్స్ అడగండి.

శ్రీ లబ్బి వెంకటస్వామి: అధ్యక్షా, 98 జివోకు సబంధించి వయో పరిమితి దాటిన వ్యక్తులున్నారు. టోటల్‌గా 98 జివోకు సంబంధించిన బాధితులెవరైతే ఉన్నారో, మన ప్రభుత్వపరంగా రావలసిన కాంపెన్సేషన్ ఆల్‌రెడీ వాళ్ల కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. 98 జివోలో ఎవరైతే ఎలిజిబుల్ ఉన్నారో, వాళ్లందరికీ కూడా ప్రభుత్వ పరంగా ఏదైతే ఉపాధిని కల్పించాలనే ఉద్దేశంతో, ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక్కొక్క కుటుంబానికి గాని, ఆ రోజు కోర్టు డైరెక్షన్స్ ప్రకారం మనం ఏదైతే డబ్బును చెల్లించామో, ఇప్పుడు ఎవరైతే నిర్వాసితులుగా ఉన్న యువతను మనం ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పరంగా అన్ని వ్యవహారాలను కూడా అంటే ఎవరైతే అర్హత కలిగి ఉన్నారో వారిని, ఇరిగేషన్ అండ్ క్యాడ్‌కి సంబంధించిన 1230 జాబ్స్ మా జిల్లాలో ఉన్నాయి. వాటన్నింటినీ వెంటనే అర్హత కలిగిన వారికి ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి విన్నవిస్తున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యురాలు శ్రీమతి ఎ.అన్నపూర్ణ గారు తమ జిల్లాకు సంబంధించి సమస్యల గురించి గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకు వచ్చుటకు అవకాశం కల్పించాలని గౌరవ సభాపతికి విజ్ఞప్తి చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: అమ్మ ఇది కర్నూలు జిల్లాకు సంబంధించిన అంశం, కర్నూలు జిల్లాకు చెందిన నియోజకవర్గమైతే మీకు అవకాశం ఇచ్చే అవకాశముంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, కర్నూలు జిల్లాలో 38 గ్రామలకు గాను దాదాపు 46 వేల 14 ఎకరాల ల్యాండ్ ఎక్వైర్ చేయడం జరిగింది. దానితోబాటు ఆ ప్రాంతానికి సంబంధించిన 13 వేల 779 ఇళ్లకు కూడా నష్టపరిహారం చెల్లించడం జరిగింది. ఆ మొత్తం భూములకు ఇప్పటివరకు రూ.11,24,62,532 చెల్లించడం జరిగింది. ఈ ఇళ్ల కోసం రూ.9,91,27,889 చెల్లించడం జరిగింది. మొత్తం 13 వేల 964 కుటుంబాలకు గాను ఈ పునరావాసం క్రింద రూ.3,95,35,885 చెల్లించడం జరిగింది. అయితే, గౌరవ సభ్యురాలు ప్రత్యేకంగా, పూర్తి వాస్తవం కాదని ఇంకా చెల్లించాల్సిన అవసరం ఉందనే మాట చెప్పినారు. కాని ఆరోజు ఉన్న ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎవరైతే నష్టపోయారో, ఎవరి దగ్గరైతే భూములు సేకరించబడ్డాయో, వాళ్లందరికీ పేమెంట్ చేయడం జరిగింది. కాని ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారం మాకు సమ్మతం కాదని రాష్ట్ర హైకోర్టులో పిటీషన్ వేసిన అభ్యర్థులెవరైతే ఉన్నారో వారిలో దాదాపు 583 కేసులకు గాను, నాలుగు పర్యాయాలు లోక్ అధాలత్ కూర్చొని, దాదాపు రూ.4,54,65,614 ఇప్పటికే చెల్లించడం జరిగింది. మాకున్న సమాచారం మేరకు రాష్ట్ర హైకోర్టులో కేవలం రెండు కేసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు మా సమాచారం. కోర్టు తీర్పుకు అనుగుణంగా మిగతా చెల్లింపులు కూడా చేయబడతాయనేది గౌరవ సభ్యురాలు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, గౌరవ సభ్యులు జివో 98కి సంబంధించి ప్రస్తావించారు. ఇందులో వయో పరిమితి గురించి వారు మాట్లాడారు. ఈ విషయం లోపట రాష్ట్ర హైకోర్టులో 2000లో ఒకసారి, 2002లో ఒకసారి, 2009లో మరోసారి రాష్ట్ర హైకోర్టు ఈ విషయాల మీద, సీనియారిటీ మీద స్పందిస్తున్న, డైరెక్షన్స్ ఇస్తున్న నేపథ్యంలో, ఒకటి మాత్రం చాలా స్పష్టంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందనేది గౌరవ సభ్యులకు

తెలియజేస్తున్నాను. ఇందులో ముఖ్యంగా, ల్యాండ్ ఎక్విజిషన్ నోటిఫికేషన్ ఇచ్చిన నాడు గాని, లేకపోతే ల్యాండును ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న రోజుకు గాని, ఆరోజుకి ఏవరైతే అర్హత కలిగి ఉన్నారో, వాళ్లకి 34 సంవత్సరాలు ఆరోజుకి ఉన్నట్లయితే, అది ఓసీలకు, నాన్–ఓసీలకు 34 + 5 సంవత్సరాలు అంటే వెసులుబాటు కల్పించిన నేపథ్యంలో వాళ్లందరు కూడా అర్హులుగా గుర్తించబడుతున్నారనే విషయంతోబాటు ఇప్పటికే కర్నూలు జిల్లాలో 29 మందికి ఉద్యోగాలను ఇచ్చిన విషయం, ప్రస్తుతం 57 వేకెన్సీలను పూర్తి చేసే దిశ లోపట ప్రభుత్వం ఉందని, దీనికి కోర్టు కేసుల వల్ల ఆలస్యం జరుగుతుందని, ఇంకా కోర్టు కేసులు దాదాపు కర్నూలు జిల్లాకు సంబంధించి 17 కోర్టు కేసులు, మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి 8 కోర్టు కేసులు పెండింగులో ఉన్నాయి. ఏదేమైనా ఖాళీలను పూర్తి చేయడం ఒకెత్తైతే, మిగతా వారికి కూడా ఉద్యోగాలు కల్పించే దిశలో ప్రభుత్వం చొరవ చుపుతున్నది.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు కేవలం రెండు కేసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని చెపుతున్నారు. ఇటీవలే ముప్పు బాధితులందరు కూడా జిల్లాలో ఉన్న అన్నీ ప్రెస్ రిపోర్టర్లందరికీ కూడా సమాచారం ఇవ్వడం జరిగింది. దాదాపుగా ఇంకా ఎనిమిది కోట్లదాకా పెండింగ్ ఉందని చెప్పి రైతులంతా అడుగుతున్నారు. మరొకసారి తిరిగి సమాచారం తెప్పించుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా, 98 జివో గురించి కూడా ఆ రోజుకి 34 సంవత్సరాలు నిండి ఉండాలని చెబుతున్నారు. దాదాపు 20 సంవత్సరాలు దాటిపోయితంది. ఇప్పుడు వాళ్లు ముసలి వాళ్లైపోతున్నారు. ఇప్పటిదాకా ఒక్కరికి కూడా ఉద్యోగం కల్పించలేకపోతున్నాము. 12 మందికి ఇచ్చామని చెబుతున్నారు, కాని ఇద్దరిని మాత్రమే చేర్చుకున్నారు. మిగతా వాళ్లను మహబూబ్ నగర్ జిల్లాకు పంపిస్తే రిజక్ట్ చేసారు. కాబట్టి, కచ్చితంగా 98 జివోను అమలు చేసి, 16 వందల పైననే ధరఖాస్తులు వాచ్చాయి, 12 మందికి ఇచ్చామని చెబుతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి 98 జివోను వెంటనే అమలు పరచాలని, అదేవిధంగా పెండింగులో ఉన్న నష్టపరిహారం కూడా రైతులకు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 8.50

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి(శ్రీశైలం):-అధ్యక్షా, ఎవరైతే భూమిని కోల్పోయారో వారికి రూ.25,000/- ల కంటే తక్కువ పరిహారం ఇచ్చిన వారికి ప్రభుత్వం ఆరోజు ఉద్యోగం ఇస్తామని చెప్పిన మాట వాస్తవమా కాదా? మహబూబ్‌నగర్, కర్నూల్ జిల్లాలలో భూ నిర్వాసితులు దగ్గర దగ్గరగా 1200 మంది వున్నారు. ఒక్క కర్నూల్ జిల్లాలోనే 600 మంది వున్నారు. ఈ విషయమై మేం చాలా సార్లు రిప్రజెంటేషన్స్ వారికి ఇచ్చాం, ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్లాం. గాలేరు నగరి ప్రాజెక్టులో లష్కర్ పోస్టులు వస్తున్నాయి. వీటి క్రింద ఎండమర్రి గ్రామ నిర్వాసితులకు టెంపరరీ పోస్టులు ఇస్తారా లేదా? ఇస్తే ఎంత మందికి ఇస్తారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- అధ్యక్షా, శాఖాపరంగా ఏర్పడే ఖాళీలలో ప్రాజక్టు పరిధి లోపల ఉద్యోగాలు ఇవ్వాలనేది జి.ఓ సారాంశం. దానికి అనుగుణంగా ఇప్పటికే కర్నూల్ జిల్లాలో 29 ఖాళీలను పూర్తి చేయడమైనది. నేను ప్రభుత్వం దగ్గర వున్న లెక్కల ప్రకారం సమాచారం చెబుతున్నాను. 29 మందికి గతంలో ఇచ్చాం, ఇప్పుడు మరొక 57 ఖాళీలు వున్నట్లుగా

గుర్తించబడ్డాయి. దీనికి అభ్యర్థుల సీనియారిటీని జిల్లాలో నిర్ణయించవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది. దీని మీద 2000, 2002, 2009 సంవత్సరంలో కోర్టు ద్వారా వచ్చిన వ్యాజ్యాలను ప్రభుత్వం పరిష్కరింపజేసి సీనియారిటీ లిస్టును తయారు చేయమని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాం. ఇదే కాకుండా గౌరవ సభ్యులు చెబుతున్న లష్కర్ పోస్టుల గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేసింది. సుమారు 400, 500 లష్కర్ పోస్టులు కర్నూల్ జిల్లాలో అవసరం వుందని ప్రభుత్వం గుర్తించింది. దానికి అనుగుణంగా ఆ జి.ఓకు సంబంధం లేకపోయినా గాని అర్హులైన వారికి ఈ జి.ఓ క్రింద భర్తీ చేయడానికి ప్రభుత్వ పరిశీఇలనలో ఉంది. వాటిని త్వరలోనే భర్తీ చేస్తాం.

ఇక గౌరవ సభ్యురాలు అడిగిన చెల్లింపుల విషయంలో నేను చాలా స్పష్టంగా మా దగ్గర వున్న సమాచారం మేరకు రెండు కేసులు మాత్రమే హైకోర్టులో వున్నాయి.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యురాలు వేరే విధంగా చెబుతున్నారు కనుక మీరు మళ్లీ ఒకసారి ఎగ్జామిన్ చేయించండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- అధ్యక్షా, ఎగ్జామిన్ చేయిస్తాం. వాళ్లు సమాచారం ఇచ్చినట్లైతే తప్పనిసరిగా పరిష్కరించి నష్ట పరిహారం చెల్లించే విషయంలో కూడా ప్రభుత్వం చిత్త శుద్ధితో పూర్తి చేస్తుందని మనవి చేస్తున్నాను.

## గిరిజనులకు కేటాయించిన పోస్టుల భర్తీ

ప్రశ్న నం.42 (451)

శ్రీ జి. నగేష్(బోథ్), శ్రీమతి సత్యవతి రాథోడ్(డోర్నకల్) – గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో, గత ఐదు సంవత్సరాల కాలంలో, గిరిజనుల కోసం కేటాయించిన సుమారు 36,000 పదవులను భర్తీ చేయలేదన్న విషయం వాస్తవమేనా?

ఆ) శాఖల వారీగా అట్టి ఖాళీల వివరాలు, సదరు పదవులను భర్తీ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఇ) ఎప్పటిలోగా ఈ పదవులను భర్తీ చేస్తారు?

**గిరిజన సంక్షేమం, సుదూర, మారుమూల ప్రాంతాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి. బాలరాజు) :**

అ) లేదండీ.

ఆ) 3903 ఎస్టి బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయవలసిందిగా అన్ని శాఖలను ప్రభుత్వం

ఆదేశించింది. 31.05.2009 తేదీ నాటికి శాఖావారీ బ్యాక్‌లాగ్ వివరాలను సభా వివరణలో

ఇవ్వడమయింది.(జతపరచడమయినది).

ఇ) బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడం కోసం సమయాన్ని పొడిగించే విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలించడం జరుగుతున్నది.

శ్రీ జి. నగేష్‌:- అధ్యక్షా, మొదటి ప్రశ్నకు మంత్రిగారు లేదండీ అని సమాధానం చెప్పారు. అయితే గత అయిదు సంవత్సరాలలో గిరిజనుల కోసం కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టులను ఎన్నింటిని భర్తీ చేశారు?

అదే విధంగా రెండవ ప్రశ్నకు 3903 ఖాళీలున్నాయని చెబుతూ, వాటి వివరాలను కూడా మంత్రిగారు చెప్పారు.

ఖాళీలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు అన్న దానికి బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడం కోసం సమయాన్ని పొడిగించే విషయాన్ని చురుకుగా పరిశీలించడం జరుగుతుందన్నారు. చాలా సంవత్సరాల నుండి బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా వుంటున్నాయి. ప్రధానంగా 2004 సంవత్సరంలో కూడా 50,000 యస్.సి, యస్.టి బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలో భర్తీ చేస్తామని చెప్పారు. అయితే గత అయిదు సంవత్సరాలలో ఎన్ని ఖాళీలను భర్తీ చేయడం జరిగింది? గత శాసన సభ చివరి బడ్జెట్ సమావేశాలలో కూడా ఈ ప్రశ్న రావడం జరిగింది. ఆ సందర్భంలో ముఖ్యమంత్రిగారు కూడా జూన్, 2008 లోగా భర్తీ చేస్తామన్నారు. గత సమావేశాలలలో వచ్చిన ప్రశ్నలో ఈ ప్రశ్న కూడా వున్నది. అయితే ఇప్పుడు జూన్ 2009 కూడా అయిపోయింది. ఈ మధ్యనే నేను ఒక పత్రికలో యస్.సి, యస్.టి బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి మళ్లీ జూన్, 2010 వరకు పొడిగిస్తామని చెబుతున్నారు.

నేను మంత్రి గారిని అడిగేదేమిటంటే ఈ విధంగా ప్రతిసారి పొడిగిస్తూ పోతే అవి భర్తీ కావు, సమస్య పరిష్కారం కాదు. దయచేసి తొందరలోనే భర్తీ చేసే కార్యక్రమం చేయాలి. ప్రధానంగా 50,000 యస్.సి, యస్.టి బ్యాక్‌లాగ్‌పోస్టులలో గత అయిదు సంవత్సరాలలో ఎన్ని భర్తీ చేశారు? దీని కొరకు ఒక ప్రత్యేకమైన అధికారిని నియమిస్తే ఏ శాఖలో ఎన్ని బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీలు వున్నాయో వాటిని గురించి తొందరగా నిర్ణయం తీసుకుని ఒక నిర్ణీత కాల వ్యవధి పెట్టుకుని చేయవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా అర్హులైన అభ్యర్థులు లేనట్లైతే అర్హతలను కూడా కొంత సడలించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. బాలూ నాయక్(దేవరకొండ):- అధ్యక్షా, ముందుగా నాకు అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో గత అయిదు సంవత్సరాల క్రింద అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రత్యేకంగా గిరిజనుల కొరకు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినందుకు వారికి ముఖ్యంగా గిరిజన జాతి అంతా ఋణపడి వుంటుందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గత అరవై సంవత్సరాలుగా భారత దేశ చరిత్రలో ఎవరూ చేయలేని పనిని భారత ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం తేవడం ద్వారా గిరిజనుల అటవీ హక్కుల చట్టంతో పాటు, గిరిజనులకు సంబంధించిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఈనాడు రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం చేపట్టడంతోపాటు అనేక సంక్షేమ పథకాలను కూడా చేపడుతోంది. ప్రభుత్వం గతంలో చేసిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు యస్.సి, యస్.టిలకు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టులను గౌరవ మంత్రివర్యులు వెంటనే పూర్తి చేయాలని నేను కోరుతున్నాను. ముఖ్యంగా గిరిజనులకు కావలసిన సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నందుకు ముఖ్యమంత్రి గార్కి ప్రత్యేకమైన ధన్యవాదాలు చెబుతున్నాను. యస్.సి, యస్.టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి సమయాన్ని కూడా ఇచ్చారు కాబట్టి వాటిని త్వరగా పూర్తి చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఊకె అబ్బయ్య(ఎల్లందు):- అధ్యక్షా, ఇచ్చిన బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి గత శాసన సభ బడ్జెట్ సమావేశంలో తేది. 30.06.2008 న ప్రశ్న నం. 9386 ప్రకారం బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. అది ఇంతవరకు చేయలేదు. ఈరోజు ప్రశ్నలో (సి) ప్రశ్నకు సమాధానంగా దీనికి సమయాన్ని ఇంకా పొడిగిస్తామన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ గురించి అయిదు, ఆరు మాసాలలో భర్తీ చేస్తామనే హామీ గత ఎన్నికల వాగ్దానంలో వున్నది, ఇప్పుడు కూడా వున్నది. గత సమావేశాలలో ఈ ప్రశ్నకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఇన్‌వాల్వ్ అయ్యారు. దయచేసి దీనిని సీరియస్‌గా తీసుకుని బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసే విషయంలో సమయం పొడిగించకుండా వెంటనే భర్తీ చేయాలని మంత్రి వర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ. 9.00

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు,

శ్రీ టి. బాలరాజు(పోలవరం): అధ్యక్షా, 2004వ సంవత్సరం నుండి 2009వ సంవత్సరం వరకు గల మధ్య కాలంలో 3,811 ఖాళీలకు గాను 2,524 ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది. 1999వ సంవత్సరం నుండి ఈనాటి వరకు కూడా వున్నటువంటి ఖాళీలను కలిపితే మొత్తం 3,903 ఉద్యోగాలు ఖాళీగా వున్నట్టుగా గుర్తించడం జరిగింది. ఈ ఖాళీలను అన్నింటిని కలిపి మామూలుగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అయితే ఆర్థిక శాఖ నుండి అనుమతి తీసుకోవాల్సి వుంటుంది. అయినప్పటికీ కూడా ప్రభుత్వం వివిధ శాఖల్లో గిరిజ నుల కొరకు కేటాయించిన ఖాళీలన్నింటిని కూడా భర్తీ చేయాలనేటటువంటి సంకల్పంతో, లక్ష్యంతో గౌరవ

ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని ఏర్పడిన ఖాళీలనన్నింటిని సత్వరమే భర్తీ చేయాలని 03.06.2009వ తేదిన జి.ఓ.యం.యస్. నెంబర్: 161 ప్రకారంగా తక్షణమే ఖాళీలు భర్తీచేసేందుకు గాను చర్యలు తీసుకోమని వారు ఆదేశించడం జరిగింది. భర్తీలు పూర్తి చేయడమనేటటువంటి కార్యక్రమం ఒక రోజుతో ఆగిపోయేటటు వంటి చర్య కాదు. ఇది నిరంతర ప్రక్రియ కాబట్టి దీన్ని కొనసాగించడానికి ప్రభుత్వం అనుమతించినదని తమరి ద్వారా గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ యం. నర్సింహులు(తుంగతుర్తి): అధ్యక్షా, ఏదో స్పెసిఫిక్‌గా ఒక డేట్‌ను మంత్రి గారు చెప్పాలి. గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వం ఇదే మాట ప్రజలకు చెబుతూనే వుంది. మళ్లీ అధికారం లోకి వచ్చారు. అధికారం లోకి వచ్చిన తరువాత మరల పాత మాటే చెబుతున్నారు. యాభై వేల బ్యాక్‌లాగ్ ఖాళీలు వున్నాయని ఎన్నికల మ్యానిఫెస్టోలో మీరు పెట్టుకున్నారు. మళ్లీ అధికారం మరోసారి చేపట్టారు. యస్.సి., యస్.టి.లకు కేటాయించిన పోస్టులను ఎప్పటిలోగా ప్రభుత్వం భర్తీ చేస్తుంది. దానికి ఒక టైమ్ బౌండ్ ఏమి లేదా? ఎంతసేపు హౌస్‌లో మేము ప్రశ్న అడగడం, మేము అడిగిన ప్రశ్నను ప్రభుత్వం దాటవేసే ధోరణిని ప్రదర్శించడం తప్ప వేరే ఏమి లేదు. పేదవాళ్లకు దానివల్ల ఒరిగిందేమిటి? గౌరవ ముఖ్యమంత్రి గారు యస్.సి., యస్.టి.ల విషయంలో బయట మాట్లాడం కాదు, దయచేసి వారు హౌస్‌లో సభ్యులకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఒక నమ్మకం కల్గించేట టువంటి విధంగా నిర్థిష్టమైన హామీ ఇవ్వాలి. నమ్మకం కల్గించలేని హామీలను ప్రభుత్వం వారికోసం ఎంత కాలం ఇస్తుంది? యస్.సి., యస్.టి.లు ఈ రాష్ట్రంలో పుక్కడ్‌కు దొరికినారా? ఎందుకు వారి పేరు చెప్పుకుని ప్రభుత్వం కాలం గడుపుతోంది? గత ఐదు సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

(అధికార పక్షం వైపు నుండి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.)

(అంతరాయం)

MR.SPEAKER: You are deviating from the subject. When an opportunity is given, avail the opportunity. Don't get into conflicting situation. ఆబ్‌జెక్టివ్ స్టేట్‌మెంట్ వద్దు నర్సింహులు గారు. ఎప్పటిలోగా, త్వరగా భర్తీ చేయమని మీ రిక్వెస్టు?

శ్రీ యం. నర్సింహులు: అధ్యక్షా, ఒక్క నిమిషం, ఇందులో రాజకీయం అవసరం లేదు. నేను ఒక్కటే అడుగుతున్నాను. దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు ఇందులో ఇంటర్‌ఫియర్ అయితే తప్ప, సమస్య పరి ష్కారం కాదు. ఎప్పటి లోగా ఖాళీలను భర్తీ చేస్తారు. స్పెసిఫిక్‌గా ఒక తేదిలోపల ఖాళీలను భర్తీ చేయడం జరుగు తుందని సభకు గౌరవ ముఖ్యమంత్రి గారు తెలియజేసినట్లైతే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: సరే, నర్సింహులు గారు ప్లీజ్ కూర్చోండి. నెక్స్ట్ నగేష్ గారు.

శ్రీ జి.నగేష్: అధ్యక్షా, ఇందాకనే అడిగాను. గౌరవ ముఖ్యమంత్రి గారు గత బడ్జెట్ సమావేశాల్లోనే, ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, 2008వ సంవత్సరం జూన్ మాసం లోగా ప్రభుత్వంలో వివిధ శాఖల్లో వున్న యస్.సి., యస్.టి.ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. హౌస్‌లో హామీ ఇచ్చారు. సరే, బయట అయితే, యాభై వేల ఉద్యోగాలు వున్నాయని చెప్పారు, మేము అధికారంలోకి వస్తే ఆరు మాసాల లోపల భర్తీ చేస్తామని చెప్పారు. కానీ హౌస్‌లో ఇచ్చినటువంటి మాటను, హామీని కూడా నిలబెట్టుకోలేదు, 2009వ సంవత్సరం జూన్

మాసం కూడా అయిపోయింది. మళ్లీ నెక్స్ట్  2010వ సంవత్సరం జూన్ మాసం చివరి లోపల ఖాళీలను భర్తీ చేస్తామని గౌరవ గిరిజన శాఖా మంత్రి గారు సభలో చెబుతున్నారు.  ఇంకొక విషయమేమిటంటే, విద్యా శాఖలో దాదాపుగా  2,102 ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. ఎక్కువ మొత్తంలో ఆ శాఖలో వున్నాయి కాబట్టి నేను ఇందాకనే అడిగినట్టుగా, ఉద్యోగానికి సంబంధించిన క్వాలిఫికేషన్స్ అభ్యర్థికి లేనట్లయితే, ఆ స్పెసిఫిక్ క్వాలిఫికేషన్స్ ఆ పోస్టుకు సడలించి, పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అంతేగాకుండా, మంత్రి గారు చెప్పినట్టుగా ఇది నిరంతర ప్రక్రియ, వాస్తవం కాబట్టి,  అందు నిమిత్తం ప్రత్యేకంగా ఒక స్పెషల్ ఆఫీసర్‌ను ప్రభుత్వం నియమించినట్లైతే బాగుంటుంది.  దానివల్ల కాలం ఎక్కువగా వృధా కాదు. ప్రత్యేక అధికారిని అందు నిమిత్తం నియమించి సత్వర పోస్ట్‌ల భర్తీకి  ప్రభుత్వం ఒక టైమ్ బౌండ్ లోపల చర్యలు చేపట్టాలని నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:  మినిస్టర్ గారు,

శ్రీ పి. బాలరాజు: అధ్యక్షా,  ఈ  ఖాళీల తాలూకు  సమాచారాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షించడం కూడా జరుగుతోంది.  ఇందులో, ఒక ఖాళీని భర్తీ చేసిన తరువాత రోస్టర్ ప్రకారంగా మరో ఖాళీ ఏర్పడుతూనే వుంటుంది. దీని నిమిత్తం ఒక నిర్థిష్టమైనటువంటి  సమయం అంటూ వుండడమనేది కాదు, గడచిన ఐదు సంవత్సరాల్లో  సుమారుగా ప్రభుత్వం 2,524 మంది గిరిజనులకు కేటాయించిన ఉద్యోగాలనన్నింటిని కూడా  భర్తీ చేయడం జరిగింది. ఇంకొక విషయమేమిటంటే, ఎక్కడైతే  పోస్టుకు కావల్సిన క్వాలిఫికేషన్స్ వున్నటువంటి అభ్యర్థి దొరకరో, వారికి వున్నటువంటి విద్యనే క్వాలిఫికేషన్‌గా పరిగణనలోనికి తీసుకుని, ముందుగా ఖాళీని భర్తీ చేసి, వారికి తగిన శిక్షణను ఇచ్చేటటువంటి కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టడం జరుగుతోందని గౌరవ సభ్యులకు నేను మీద్వారా తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Question No. 43(150) is postponed at the request of the Members.

శ్రీ యం.నర్సింహులు: సార్, మంత్రి గారిని ఖాళీ పోస్ట్‌ల భర్తీ నిమిత్తం  టైమ్ బౌండ్‌ను  పెట్టమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్:  ఒక్క నిమిషం నర్సింహులు గారు, మినిస్టర్ గారు స్పెసిఫిక్‌గా 3,903 పోస్ట్‌ల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. అంతే కద. పూర్తి చేసింది, చేయబోయేది కూడా చెప్పారు.

శ్రీ పి. బాలరాజు: అధ్యక్షా, ఖచ్చితంగా చెబుతున్నాం. ఖాళీగా వున్న ఉద్యోగాలను  భర్తీ చేసే బాధ్యత ప్రభుత్వానికి వుంది. ఈరోజున వున్నటువంటి ఖాళీలన్నింటిని కూడా సత్వరమే భర్తీ చేయడానికి  ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

MR. SPEAKER: Right Minister garu. That's enough.

శ్రీ యం. నర్సింహులు: సార్,  అవకాశం ఇవ్వండి. మంత్రి గారి నుండి సరైన సమాధానం రాలేదు.

MR. SPEAKER: Please, already you have taken a lot of time.

శ్రీ యం. నర్సింహులు: అధ్యక్షా, నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను.

MR. SPEAKER: Yes, Narasimhulu garu, register your protest.

శ్రీ యం. నర్సింహులు: అధ్యక్షా, ప్రభుత్వం.....

శ్రీ యన్.చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, ఇది ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన విషయం. మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి అటెన్షన్ సార్.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: మీరు అధికారంలో వున్న తొమ్మిదిన్నర సంవత్సరాలు ఏమి చేశారు?

శ్రీ యన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే, మీరు ఇచ్చిన లిస్టు ప్రకారం 3,903 ఉద్యోగాలు బ్యాక్‌లాగ్ వున్నాయి. అదే మాదిరిగానే ఒక్క స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లోనే 2,102 ఖాళీలు వున్నాయి. ట్రాన్స్‌ఫోర్ట్ డిపార్టుమెంటులో 468 పోస్టులు ఖాళీగా వున్నాయి. మెడికల్ అండ్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంటులో 346 పోస్టులు ఖాళీగా వున్నాయి. హెల్త్ డిపార్లుమెంటులో ఇన్ని వేకెన్సీలు వుంటే, ఈరోజున ఏజెన్సీ ఏరియా మొత్తం చాలా వరకు భయంకరమైన అంటువ్యాధులు వున్నాయి. నిన్న కూడా చాల టి.వి. ఛానల్స్‌లో చూపించారు, ఆ విషయం తమరి దృష్టికి కూడా వచ్చి వుంటుంది. వాటిని చూసినట్లైతే, చాలా భయంకరమైన, బాధాకరమైనటువంటి సంఘటనలు ఆ ప్రాంతాల్లో జరుగుతున్నాయి. అదే విధంగా యూనివర్సిటీల్లో కూడా 186 పోస్టులు ఖాళీగా వున్నాయి. అదే మాదిరిగా పశు సంవర్ధక శాఖలో.......... లిస్టు ఎవరిది అని కాదు ఇక్కడ, మీరు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ట్రైబల్స్ జీవితాలతో ఆడుకునేటటువంటి సమస్య ఇది. ముఖ్యమంత్రి గారు చాలా సార్లు చెప్పారు.

(అంతరాయం)

వాళ్లకు వుండేటటువంటి ఉద్యోగాలే తక్కువ. ముఖ్యమంత్రి గారు అయితే,

**(మంత్రి, శ్రీ కె. లక్ష్మినారాయణ గారు అభ్యంతరం చెప్పేందుకు ప్రయత్నించారు)**

(అంతరాయం)

ఎందుకండి, మీకు అంత కంపరం? అంత కంపరమైతే ఎట్లా? ముందు కూర్చొండి. ఎందుకు అంత కంపరం పడుతున్నావు? నేను కూడా మీపై కామెంట్ చేయాలనుకుంటే, చాలా ఎఫెక్టివ్‌గా చేయగల్గుతాను, మీరు బాగా గుర్తుపెట్టుకోండి.

(అంతరాయం)

MR.SPEAKER: Please, Please, కూర్చోండి మినిస్టర్‌గారు. Let him finish. Let the Leader of the Opposition finish.

**(మంత్రి, శ్రీ కె. లక్ష్మినారాయణ గారు అభ్యంతరం చెప్పేందుకు ప్రయత్నించారు)**

MR. SPEAKER: Please, Minister garu, please resume your seat.

(అంతరాయం)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఫస్ట్ ఆఫ్ ఆల్, మంత్రులు ఇరిటేట్ చేయడం మానేస్తే, హౌస్ సజావుగా జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, ప్లీజ్, go into the subject.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: లేదు అధ్యక్షా, This is my right Sir. దీన్ని నేను మీకు చెప్పాలి. మీద్వారా నేను హౌస్‌కుగానీ, ప్రజలకు కూడా అప్పీల్ చేయాలి. ఫస్ట్ ఆఫ్ ఆల్, మంత్రులనే వాళ్లను ముందుగా ముఖ్యమంత్రి గారు కంట్రోల్ చేసి, ఇరిటేషన్, డైవర్షన్ చేయడం మానితే, హౌస్ సజావుగా జరుగుతుంది. ఆ విషయాన్నే నేను ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారేమో చాలా ఆనందంగా వుంటారు.

(అంతరాయం)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:నేను మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని అడిగేదేమిటంటే, మంత్రి గారి సమాధానంలో చెప్పిన విధంగా ఏర్పడినటువంటి, ఇవ్వాల్సినటువంటి 3,903 బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ విష యంలో మళ్లీ మీరు టైమ్ ఎక్స్‌టెండ్ చేస్తున్నారు. ఇది కరెక్టు కాదు. ఒక నిర్థిష్టమైన టైమ్ పెట్టండి. అంతలో పల చేస్తామని చాలా స్పష్టంగా సభకు తెలియజేయండి. ఇక రెండవ విషయమేమిటంటే, ఏవైతే, ఇందులో రిక్వైర్డ్ క్వాలిఫికేషన్స్ అభ్యర్థికి లేకపోతే, అవి ఎక్జమ్ట్ చేసి వారికి ఇమ్మీడియెట్‌గా ఉద్యోగాలు ఇచ్చి, తరువాత వారు కావ ల్సివస్తే రిక్వైర్డ్ క్వాలిఫికేషన్స్ అన్నింటిని కూడా అక్వైర్ చేసుకుంటారు. దీనికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? లేదా? అనే విషయాన్ని సభకు తెలియజేయవలసిందిగా నేను మీద్వారా మినిస్టర్ గారిని డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు,

శ్రీ పి.బాలరాజు: అధ్యక్షా, ఈ 3,903 బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయడానికి సాంకేతికపరమైనటు వంటి ఇబ్బందులున్నప్పటికి కూడా, నిర్థిష్టమైనటువంటి సమయంలో ఉద్యోగాలను భర్తీచేయమని గౌరవ ముఖ్య మంత్రిగారు ఆదేశించడం జరిగింది.

ఉ.9.10

అధ్యక్షా ఈ 3,903 ఎస్‌టి బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి సాంకేతికపరమైన ఇబ్బందులు వున్నప్పటికి కూడా నిర్దిష్టమైన సమయంలో ఎస్‌టి బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయమని ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగింది. ఎక్కడైతే ఆరోగ్య శాఖకు సంబంధించినటువంటి ఖాళీలను భర్తీ చేయడానికి అర్హత కలిగినటువంటి విద్యార్థులు ఎవరు అయితే వున్నారో వారికి కూడా విద్యను అర్హతగా తీసుకొని భర్తీ చేసి వారికి కావాలిసినటువంటి సాంకేతిక శిక్షణను ఇప్పించమని కూడా ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. అందరికి ఈ రోజున గిరిజనుల మీద ప్రేమ పుట్టుకువచ్చింది. వారి హయాంలో ఎంత మంది మరణించారో ఒకసారి ఆలోచన చేయమనండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను తెలుగు దేశం పార్టీ హయాంలో ఏమి చేయలేదని అంటున్నారు. ఒకసారి చరిత్ర చూసుకోమనండి వారికి అర్థం అవుతుంది. ముఖ్యమంత్రి గారు ముందు ట్రైనింగ్ మంత్రులకు ఇవ్వాలి. మంత్రులు ఎదురుదాడి చేయడం కరెక్ట్ కాదు. ముఖ్యమంత్రి గారు ఆనందంగా నవ్వుతూ వుంటే, మంత్రులు కూడా ఎదురుదాడి చేసే పరిస్థితికి వచ్చారు.

(అంతరాయం )

MR. SPEAKAR: Please, confine to the subject.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః I am coming into the subject. నాకు కూడా ఇక్కడ రైట్ వుంది. నేను ఒక ప్రతిపక్ష నాయకుడిగా అడగాలో లేదో మీరే చెప్పండి? నేను ఏమి అడగాలో మీరే చెప్పండి?

మిస్టర్ స్పీకర్ః నేను చెప్పడం లేదండి. . My request is kindly confine to the subject.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను సబ్జెక్ట్ డివియేట్ అయ్యానా? ఎందుకు వాళ్లు వచ్చారు? మీరు ఎందుకు వారికి చెప్పలేకపోతున్నారు? ముఖ్యమంత్రి గారు ఎందుకు కంట్రోల్ చేసుకోలేకపోతున్నారు?

మిస్టర్ స్పీకర్ః నేను వారికి చెబుతున్నాను. మీకు చెబుతున్నాను. ఇద్దరు వింటేనే సభ సజావుగా జరుగుతుంది. ఒకరు వినకుండ కూడా సభ సజావుగా జరుగదు. మీరు అడిగిన రెండు ప్రశ్నలకు కూడా మంత్రి గారు సమాధానం ఇచ్చారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ గురించి మాట్లాడేటప్పుడు మంత్రి ఆలోచించాలి కదా! తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు 21,773 బ్యాక్‌లాగ్ ఖాళీలన్నింటిని భర్తీ చేశాను. నేను ఈ రోజు మంత్రి గారిని చాలా స్పష్టంగా అడిగాను, ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టారంటే అది ఇక్కడ చెప్పకుండా, ఇక్కడ ఏదేదో మాట్లాడుతున్నారు. ఎప్పటిలోగా భర్తీ చేస్తారనేది చాలా స్పష్టంగా హామీ ఇవ్వండి.

శ్రీ పి. బాలరాజుః అధ్యక్షా, ఈ ఖాళీలు అన్ని కూడా భర్తీ చేయమని జీఓ నెం.161 ప్రకారంగా తక్షణమే ఖాళీలను భర్తీ చేయమని సంబంధిత శాఖలన్నింటిని ఆదేశించడమైనది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడిగేదేమిటంటే చాలా డిపార్టుమెంట్స్ వున్నాయి. అది కూడా గిరిజనులకు సంబంధించిన విషయం. నేను గట్టిగా మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని అడిగింది ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టినా కూడా భర్తీ కావు. మరల దీనిని ఎక్స్‌టెన్షన్ చేసుకుంటూ పోతారు. కాబట్టి మేము చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి గారిని డిమాండు చేశాము. వారు ఏ మాత్రం కూడా టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టలేదంటే ఇది కావాలని కాలయాపన చేసి గిరిజనులకు అన్యాయం చేయడం తప్ప ఇంకొకటి కాదు. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాం 3 నెలలా, 6 నెలలా, 9 నెలలా ఏది చెప్పలేకపోయారు. కాబట్టి ముఖ్యమంత్రి గారు చెబుతారంటే కూర్చుంటాం.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఈ 3,903 ఎస్‌టి బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయమని అంతకు ముందే తేదీః 30.06.2008 నాడు స్పెసిఫిక్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. but due to elections other problems... కొన్ని టెక్నికల్‌గా ఇబ్బందులు వుండడం వలన అది చేయలేకపోయాం. ఈ రోజు మంత్రి గారు తక్షణమే, ఎంత తొందరగా అంటే అంత తొందరగా, మేము పెట్టిన గడువు కూడా అయిపోయింది. ఒకటి దయచేసి గమనించండి. ఈ రోజు గిరిజనుల పైన గడిచిన అయిదు సంవత్సరాల కాలంలో ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కానివ్వండి, కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం కానివ్వండి ఇన్ని విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని వచ్చి గిరిజనులకు మేలు చేశాం. గడిచిన 150 సంవత్సరాల నుంచి అల్లూరి సీతరాములు గాని, కొమరం భీమ్ .....

(అంతరాయం )

గడిచిన 150 సంవత్సరాలుగా గిరిజనులు దున్నుకుంటున్న పొల ం పైన హక్కులు కల్పించమని అల్లూరి సీతరామరాజు కాని, కొమరం భీమ్, విప్లవ యోదుల యొక్క పోరాటాలకు ఇంతకు ముందు వున్న ఏ ప్రభుత్వాలైనా స్పందించాయా? వారికి కావాల్సిన హక్కులు ఇంతకు ముందు వున్న ఏ ప్రభుత్వాలైనా కల్పించాయా? కేంద్ర ప్రభుత్వం ఈ అడవి భూముల పైన హక్కు కల్పించింది. కాబట్టి

(అంతరాయం )

భారత దేశంలో ఎక్కడ లేని విధంగా 1 జనవరి, 2008 వ సంవత్సరం చట్టం పాసు అయితే 2008 వ సంవత్సరం డిసెంబర్ ఆఖరు కల్లా ఈ చట్టానికి సంబంధించిన రూల్స్ ఫ్రేమ్ అయితే భారత దేశంలో గిరిజనులకు

హక్కులు కల్పించిన మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. దీనికి సంబంధించిన ల్యాండ్స్ ఐడెంటిఫికేషన్ వాటికి సంబంధించిన రైట్స్ కల్పించే పట్టా పాసు పుస్తకాలు ఇచ్చే కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన ఈ కార్యక్రమాలు చేయడానికి రు.23 కోట్లు ప్రత్యేకంగా బడ్జెట్‌లో ఏర్పాటు చేశాం. మరల చెబుతున్నాను భారత దేశంలో ఏ యొక్క ఇతర రాష్ట్రం చేయలేదు. కేవలం ఈ ఆర్డర్‌ను అమలు చేయడానికి రు.23 కోట్లు ప్రత్యేకంగా బడ్జెట్‌లో ఏర్పాటు చేశాం. ఇవి చేయడానికి ఎక్కడెక్కడ క్లైమ్స్ వున్నాయని అడిగితే 12 లక్షల ఎకరాలకు పైగా క్లైమ్స్ వచ్చాయి. ఒకొక్క గిరిజన కుటుంబానికి 4 హెక్టార్లంటే దాదాపు 10 ఎకరాల భూమి వరకు రైతుకు కల్పించే అవకాశం వుంటే, ఈ 12 లక్షల ఎకరాలకు సంబంధించిన క్లైమ్స్ డిస్పోజ్ చేయడానికి కాల పరిమితి విధించాం. నా దగ్గర మూడుసార్లు ప్రత్యేకమైన హై లెవెల్ రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ 12 లక్షల ఎకరాలలో దాదాపు 9 లక్షల ఎకరాలకు ఈ రోజు పట్టాలు ఇచ్చే ఏర్పాట్లు చేశాం. మరల భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టాప్. భారత దేశంలో ఏ యొక్క రాష్ట్రం కూడా ఈ ఆరు మాసాలలో 9 లక్షల ఎకరాలకు గిరిజనులకు పట్టాలు ఇప్పించ లేదు. ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే, ఈ ఆరు మాసాలలో 9 లక్షల ఎకరాలకు గిరిజనులకు పట్టాలు ఇప్పించ గలిగింది.

ఉ 9.20

అధ్యక్షా, గిరిజనులకు ఇచ్చిన పొలాలకు లాంగ్ టర్మ్ లోన్స్‌ను ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాం.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: Kindly do not deviate from the subject. గిరిజనులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోంది. గిరిజనులకై ప్రభుత్వం ఏమీ చేయలేదు అన్నారు కాబట్టి, ప్రభుత్వం ఏమి చేస్తోందో ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. Kindly hear him first.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి : నర్సింహులు గారూ, నేను చెప్పే విషయాలను మీరు దయచేసి వినండి. మీ ప్రక్కన కూర్చున్న మీ నాయకుడు సప్లిమెంటరీ అడిగేటప్పుడు, మొత్తం రాష్ట్రానికి సంబంధించిన వివిధ డిపార్ట్‌మెంట్స్‌లో, జనరల్ వేకెన్సీలకు సంబంధించిన లిస్ట్ అంతా చదివితే, అది డీవియేషన్ కాదా? అధ్యక్షా, భూములను అభివృద్ధి చేసుకోవడానికి జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన డబ్బులు ఇచ్చే ఏర్పాటు చేశాం. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ప్రతి ఎకరానికి అవసరమైన కట్టలు వేసుకోవడానికి, Bunds వేసుకోవడానికి, Sow Pits వేసుకోవడానికి భూములకు సంబంధించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాం. గిరిజనులకు సంబంధించి వారి సొంత పొలాలలో వారు అభివృద్ధి చేసుకోవడానికి ఒక్కొక్క రోజుకు 120 రూపాయల కూలీ చొప్పున ప్రభుత్వం డబ్బు ఇచ్చింది. గిరిజనుల భూములపైన వందల, కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం. గతంలో ఎప్పుడైనా గిరిజనుల భూములపైన ఇంత అభివృద్ధి జరిగిందా? గిరిజనులకు సంబంధించిన పోస్టుల భర్తీ మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిందా లేక తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిందా? చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్న సుదీర్ఘమైన ఎనిమిది సంవత్సరాల– ఎనిమిది మాసాల – పదమూడు రోజులలో గిరిజనుల కోసం ఎన్ని పోస్టులను భర్తీ చేశారో చెప్పమనండి. వారు అధికారంలో ఉన్నప్పుడు సర్వీస్ కమీషన్ అసలు పనిచేసిందా? సర్వీస్ కమీషన్ ఆఫీసుకు తాళం వేసి ఆ తాళాలు తన ఇంట్లో పెట్టుకోలేదా? గవర్నమెంట్ ఉద్యోగాలన్నింటినీ తీసేయాలనే కదా ఆయన పాలసీ. ప్రతి సంవత్సరం 1.50 శాతం ప్రభుత్వ ఉద్యోగాలపై కోత విధిస్తాను, కత్తిరిస్తాను అని చంద్రబాబునాయుడు ప్రపంచ బ్యాంకుకు రాసిచ్చాడా, లేదా? అటువంటి ఆయన ఉద్యోగాల భర్తీ గురించి ఎవరికి చెబుతున్నాడు? ఆయనకు గిరిజనుల పైన ప్రేమ వచ్చిందట. చంద్రబాబునాయుడుగారు అలా మాట్లాడితే ఎలా? మేము చంద్రబాబునాయుడి గారి వద్ద పాఠాలు నేర్చుకోవలసిన పని లేదు. గిరిజనులు, హరిజనుల పైన ప్రత్యేకమైన ప్రేమ కాంగ్రెస్ పార్టీకి తప్ప మరొక పార్టీకి లేదు. అటువంటి మేము ఎవరి వద్దా పాఠాలు నేర్చుకోవలసిన అవసరం లేదు. చంద్రబాబునాయుడుగారూ, మీరు మొసలి కన్నీటిని కార్చకండి. వారి ప్రభుత్వం కంటే ఏ ఒక్క విషయంలో కూడా మంచి పరిపాలన చేయలేదని, కలలో కూడా మా ప్రభుత్వం అనిపించుకోదు. ప్రతి రోజూ, ప్రతి చోటా కూడా వారి పరిపాలన కంటే మంచి పరిపాలనే మా ప్రభుత్వంలో ఉంటుంది. కాలపరిమితిని విధించి వెంటనే బ్యాక్‌లాగ్ పోస్టులన్నింటినీ భర్తీ చేసే ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో లక్షల సంఖ్యలో బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీలు ఉండేవి. ఇప్పుడు కొన్నిచోట్ల రెండు, మూడు వేల బ్యాక్‌లాగ్ పోస్టులు ఉండవచ్చు. అసలు లేకుండా ఉండవు కదా. బ్యాక్‌లాగ్ పోస్టులన్నింటినీ త్వరలోనే భర్తీ చేస్తాం.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్‌కు మినిస్టర్‌గారు స్పష్టంగా సమాధానం చెప్పారు. చెప్పిన తర్వాత లీడర్ ఆఫ్ ద అపోజిషన్‌కు మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. తర్వాత లీడర్ ఆఫ్ ద హౌజ్ కూడా మాట్లాడారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మొన్న మా సభ్యులలో ఒకరు ముఖ్యమంత్రిగారిని, ఒక ప్రశ్న అడిగితే, వారు మా సభ్యుడు అడిగిన ప్రశ్న ఇర్రిలెవెంట్ అని అన్నారు. ముఖ్యమంత్రిగారు అందరికీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పెట్టారు. ట్రైనింగ్‌లో వారు కూడా ఉన్నట్లున్నారు. మా సభ్యుడు అడిగిన ప్రశ్నకు, వారు ఆ

విధంగా సమాధానం చెప్పడం సమంజసమో, కాదో వారు ట్రైనింగ్ తీసుకుంటే వారికి పర్‌ఫెక్షన్ వస్తుందని వారు గుర్తుపెట్టుకోవాలి.

( గౌ. ముఖ్యమంత్రి గారు శ్రీ చంద్రబాబునాయుడిని ఉద్దేశించి నీ దగ్గరే ట్రైనింగ్ తీసుకుంటాను అని అన్నారు )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ముఖ్యమంత్రిగారూ, నేను మీకు తప్పకుండా ట్రైనింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. అది తప్పదు. అది జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారు కాబట్టి, ప్రాపర్ ట్రైనింగ్ అవసరం.

MR. SPEAKER: This House needs both training and guidance. Please let us go into the subject.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రిగార్కి రీ-ఓరియంటేషన్ క్లాస్‌లు పెట్టాలి.

MR. SPEAKER: Both of you are senior Members. Both of you have entered into politics at the same time, i.e., in the year 1978. Both of you are having lot of similarities.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక చిన్న విషయం మీద కాన్‌సెంట్రేషన్ చేస్తే సరిపోతుంది. వారు తేది 31.01.2008న 1667 ఉద్యోగాలను ఖాళీ చేయిస్తామని, 9386 క్వశ్చన్ నెంబర్‌లో చెప్పారు. గిరిజనులకు వారు ఏమి చేస్తున్నారనేది సభలో మరియు గవర్నర్స్ అడ్రస్‌లో చాలా బాగా చెప్పారు. 2004-05 సంవత్సరంలో గిరిజనులకు రు.544 కోట్లను కేటాయించి, రు.495 కోట్లను ఖర్చు పెట్టారు. 2005-06 సంవత్సరంలో గిరిజనులకు రు.634 కోట్లను కేటాయించి, రు.556 కోట్లను ఖర్చు పెట్టారు. 2006-07 సంవత్సరంలో గిరిజనులకు రు.656 కోట్లను కేటాయించి, రు.535 కోట్లను ఖర్చు పెట్టారు. 2007-08 సంవత్సరంలో గిరిజనులకు రు.719 కోట్లను కేటాయించి, రు.562 కోట్లను ఖర్చు పెట్టారు. వారి వద్ద సంబంధిత లెక్కలన్నీ ఉన్నాయి. వారు గిరిజనులకు ఉద్యోగాలు ఇవ్వరు, బడ్జెట్ ఖర్చు పెట్టరు, గిరిజనుల ఆరోగ్యం పైన శ్రద్ధ చూపించరు. వారు మంచి పనులు చేస్తే మేము కూడా అభినందిస్తాం. వారు చేయవలసిన పనులను కూడా గుర్తుపెట్టుకోమని ముఖ్యమంత్రిగార్కి చెపుతున్నాను. నేను వారి నుండి ఇప్పుడే సమాధానం ఆశించడం లేదు. ముఖ్యమంత్రిగారిని బడ్జెట్‌లో సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు చెప్పిన దానికి నేను సమాధానం చెప్పకపోతే ఎలాగండీ? ఆయన నన్ను వారి వద్ద కొన్ని విషయాలను నేర్చుకోమన్నారు. చంద్రబాబుగారూ, నేను అందుకు సిద్ధమే ! క్వశ్చన్స్ ఎలా అడగాలి, క్వశ్చన్స్‌కు సమాధానం ఏ విధంగా చెప్పాలో కూడా వారిని నేర్పించమనండి. ట్రైనింగ్‌కు వారు ఏ సమయంలో రమ్మంటే, ఆ సమయంలోనే నేను వారి వద్దకు వెళతాను. బడ్జెట్ ఎస్టిమేట్స్ కంటే ఎక్స్‌పెండిచర్ తక్కువగా ఉందని నాలుగు సంవత్సరాలకు సంబంధించిన వివరాలు చెప్పారు. గతంలో వారు అధికారంలో ఉన్న ఎనిమిది సంవత్సరాల - ఎనిమిది నెలల -పదమూడు రోజుల కాలంలో గిరిజనులకు బడ్జెట్‌లో ఎంత కేటాయింపులు చేశారో, ఎంత ఖర్చు పెట్టారో లేక ఎస్టిమేషన్స్ కంటే తక్కువ ఖర్చు పెట్టారా లేక ఎస్టిమేషన్స్ కంటే ఎక్కువ ఖర్చు పెట్టారో వారిని చెప్పమనండి. చంద్రబాబునాయుడి

గారి పరిపాలనలో కంటే ఏ ఒక్క రోజు కూడా, ఏ ఒక్క విషయంలో కూడా తక్కువ పరిపాలన చేశాం లేక తక్కువ ఖర్చు పెట్టాం, తక్కువ పని చేశామని అనిపించుకోనే అనిపించుకోం.

## పాఠ్య పుస్తకాల ముద్రణ

ప్రశ్న నెం.44(116)

శ్రీ ఇ.ప్రతాప్ రెడ్డి (శ్రీశైలం)– గౌరవనీయులైన అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తక ముద్రణాలయం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. 1వ తరగతి నుండి నుండి 5వ తరగతులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను ప్రయివేటు వ్యక్తులు సంకలనం, రూపకల్పన చేసి ముద్రిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అట్టి పుస్తకాల ధరలు అత్యధికంగా, విపరీతంగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఇ. అయితే, 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలను ముద్రించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా?

ఈ. లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

**ప్రాథమిక విద్య, సర్వశిక్షా అభియాన్ శాఖ మంత్రి ( శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్) :**

అ. లేదండీ.

ఆ. లేదండీ.

ఇ. ప్రభుత్వం ఇదివరకే ఈ పుస్తకాలను ముద్రిస్తున్నందున ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి: అధ్యక్షా, మేము మంత్రిగారిని 1వ తరగతి నుండి 5వ తరగతులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను ప్రయివేటు వ్యక్తులు సంకలనం, రూపకల్పన చేసి ముద్రిస్తున్న విషయం వాస్తవమేనా అని అడిగాం.

ఉ.9.30

అంటే టెక్స్టు బుక్సే కాక మిగతా వర్కు బుక్స్ అయితేనేమి, స్టోరీ బుక్సు అయితేనేమి, చార్టు అయితే నేమి ఇవి మనం ఇస్తున్నామా లేదా అన్నది ఒకటి అధ్యక్షా. పుస్తకాల ధర అత్యధికంగా బైట ఉంది అని చెబితే – లేదు అంటున్నారు. అది కరెక్టు కాదు అధ్యక్షా. ఎందుకంటే ఇంటర్మీడియెట్ గాని, డిగ్రీ గాని మొత్తం సిలబస్ కొంటే కూడా రూ.250 నుంచి రూ.300 కంటే ఎక్కువ కాదు. కాని చిన్న పిల్లల పుస్తకాలు కొంటే మాత్రం రూ.1000 నుంచి, రూ.2000 వరకూ అవుతోంది. ఈ రోజు సర్వశిక్షా అభియాన్ కింద యావరేజ్‌గా ఒక్కొక్క స్కూలుకు రూ.5 వేలు చొప్పున కాలిక్యులేట్ చేసి, ఈ రోజు రూ.70 – 80 కోట్లు ప్రైవేటు వ్యక్తులకు ప్రింటింగు కొరకు ఇస్తున్నాము. ఇవేమీ లేవు, కేవలం కలర్ ఫొటోలు, కలర్ పిక్చర్సు ఉన్న ఈ పుస్తకాలను రూ.70–80 కి అమ్ముతున్నారు. వీటిని నియంత్రణ చేస్తారా? ఈ రోజు ప్రైవేటు వారికిచ్చే ప్రింటింగును మన వద్ద ఎందుకు

ప్రింటు చేయరు? మన ప్రింటింగు ప్రెస్సులను ఎందుకు వాడుకోరు? దీనికి సమాధానం చెప్పమని చెప్పండి అధ్యక్షా.

శ్రీ అహ్మదుల్లా మహ్మద్ సయ్యద్ : సర్వశిక్ష అభియాన్ గురించి మెంబర్ అడిగేరు అధ్యక్షా. ఈ బుక్స్ మన ప్రెస్‌లోనే ప్రింట్ అవుతున్నాయి. పుస్తకాలు ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టరు గారు రిలీజ్ చేస్తారు. పుస్తకాల రేట్లు ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఎక్కువకి అమ్మడం లేదు. ప్రతాపరెడ్డి గారంటున్నారు ఎక్కడో అమ్ముతున్నారని. ఎక్కడా అమ్మడం లేదు. డైరెక్టరు గారితో 5 సార్లు మీటింగు పెట్టాము. కలెక్టర్లకు కూడా చెప్పాము ఎవరైనా పుస్తకాలు అమ్ముతూ వుంటే పట్టుకోమని. ఎక్కడైనా అలా అమ్మితే మా దృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసు కుంటాము. విడిచిపెట్టేది ఉండదు.

నాకు కొంచెం టైము ఇవ్వాలి అధ్యక్షా. మినిస్టరునై రెండు నెలలు మాత్రమే అయింది. కొంచెం టైము కావాలి.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారూ, రెండు నెలలు, ఒక రోజు అనేది ఎక్స్‌క్యూజ్ కాదు. హౌసులో బాగా ప్రిపేర్ అయి రావాలి.

## మహిళలపై అత్యాచారాలు

ప్రశ్న నెం.45(436)

శ్రీమతి సీతాదయాకర్ రెడ్డి(దేవరకాద్ర ), శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి (బోన్‌గిరి), శ్రీమతి హెచ్. హేమలత(సత్యవేడు), శ్రీమతి టి. వనిత(గోపాలపురం), శ్రీమతి డి. అనసూయ(ములుగు) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో గత కొద్ది నెలలుగా మహిళలపై యాసిడ్ దాడులు, అత్యాచారాలు, హత్యలతో సహా మహిళలపై నేరాలు పెరిగిపోతున్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, ఆ వివరాలేమిటి;

ఇ. ఆ నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి;

ఈ. ఈ విషయంలో ప్రభుత్వం కఠినమైన చట్టాలను తెచ్చేందుకు యోచిస్తున్న విషయం వాస్తవమేనా?

**హోం శాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి) :**

అ. అవునండీ.

ఆ. 2008 సంవత్సరం, 2009, జూన్ వరకు వివిధ రకాల నేరాల క్రింద మహిళలపై అత్యాచారాలుగా నమోదైన కేసులు క్రింది విధంగా వున్నాయి :

| వరుస సంఖ్య | నేరం | 2008 | 2009,జూన్ వరకు |
|---|---|---|---|

| | | | |
|---|---|---|---|
| 1. | యాసిడ్ దాడులు | 9 | 12 |
| 2. | హత్య | 46 | 32 |
| 3. | మానభంగం | 662 | 366 |
| 4. | అత్యాచారం/మానభంగం | 515 | 289 |
| 5. | కిడ్నాప్ | 623 | 417 |
| 6. | హత్యాయత్నం/తీవ్రంగా గాయపరచడం | 20 | 17 |

---

ఇ. ప్రభుత్వం, మహిళలపై జరుగుతున్న నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు సాధ్యమైన చర్యలన్నింటినీ తీసుకుంటున్నది.

* ప్రత్యేకించి మహిళలపై జరుగుతున్న నేరాలతో వ్యవహరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 27 మహిళా పోలీసు స్టేషన్లు పని చేస్తున్నాయి.

* రాష్ట్ర మంతటా మహిళలపై జరుగుతున్న నేరాలను పర్యవేక్షించేందుకు రాష్ట్ర నేర నిరోధక శాఖలో ఒక ప్రత్యేక ' ఉమెన్ ప్రొటెక్షన్ సెల్' ను ఏర్పాటు చేయడమయింది.

* గృహ హింస చట్టం కింద 'డి.ఐ.ఆర్' లను దాఖలు చేయడం కోసం పోలీసు అధికారులు, ప్రొటెక్షన్ అధికారికి ఫిర్యాదులు అందజేయడానికి సహకరిస్తున్నారు.

* అన్ని యూనిట్ ప్రధాన కార్యస్థానాలలో మహిళలు ఎవరైనా ఫిర్యాదును నమోదు చేయడానికి '1091' అనే ఒక టోల్ ఫ్రీ మహిళా సహాయక లైను పని చేస్తున్నది.

* లింగ వివక్ష నేరాలను ఉచితంగా నమోదు చేసేందుకు, కేసులను సమగ్రంగా దర్యాప్తు చేసేందుకు, అట్టి కేసులను సీనియర్ అధికారుల ద్వారా పర్యవేక్షణ, తనిఖీ చేసేందుకు, లింగ వివక్ష నేరాలను అరికట్టేందుకు అవగాహన శిబిరాలను చేపట్టేందుకు ఆదేశాలను జారీ చేయడమయింది.

ఈ. యాసిడ్ దాడుల కేసుల విషయంలో ఐ.పి.సి. 326 విభాగాన్ని సవరించేందుకు ప్రభుత్వం యోచిస్తున్నది.

శ్రీ ఈటెల రాజేందర్ : స్త్రీల మీద జరిగే నేరాల మీద సమగ్రమైన చర్చ జరగాలి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : సమగ్రమైన చర్చ అంటూ ఏం వుండదండి. ఇది క్వశ్చనవర్. We will limit it to ladies. One lady Member from each party will be given an opportunity. We will give preference for ladies on this subject. For the first time, we have got a lady Home Minister. So we will give opportunity to ladies.

ఉ. 9.40

శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి : అధ్యక్షా, ముందుగా రాజేందర్ గారికి మీ ద్వారా ధన్యవాదాలు తెలుపు తున్నాను, ఎందుకంటే మా గురించి ఆలోచిస్తున్నందుకు. మాకు అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నాం. మంత్రి గారు ఆహ్లాదకరమైన వాతావరణం నుంచి సీరియస్ టాపిక్ విమెన్ ఎట్రాసిటీస్‌కి రావడం జరిగింది. మాట్లాడ టానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మీరిచ్చిన ఇన్ఫర్మేషను ప్రకారమే 2008లో 9 యాసిడ్ దాడులైతే 2009లో 6 నెలలకు 12 జరిగేయి. హత్యలు 46 పోయిన సంవత్సరంలో అయితే ఈ 6 నెలల్లో 32 అయ్యాయి. మానభంగాలు 2008లో 662 అయితే, ఈ సంవత్సరం 6 నెలల్లో 366 అయ్యాయి. కిడ్నాపులు అప్పుడు 623 అయితే ఈ 6 నెలల్లో 417 అయ్యాయి. హత్యాయత్నాలు, తీవ్రంగా గాయపరచ డాలు 2008లో 20 అయితే ఈ 6 నెలల్లో 17 జరిగాయి. అంటే దీనిని బట్టి చూస్తే తక్కువ కావడం లేదు. ఎక్కువ అవుతున్నాయని, వీటి ప్రోగ్రెస్ బాగా వుందని తెలుస్తోంది. దీనిని అరికట్టాలని ఒక మహిళగా నేను అడ గటం జరుగుతోంది. కొత్తగా ఒక మహిళ హోం మినిస్టరు అయినందున దీని మీద మరింత శ్రద్ధ తీసుకుంటా రని మేము అనుకుంటున్నాం. ప్రత్యేకించి మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు స్టేషన్సునైతే ఇవ్వడం జరిగింది గాని, అక్కడకు వెడితే సమగ్రమైన ఇన్ఫర్మేషను గాని, కరెక్టు డైరెక్షను గాని ఇచ్చే వారు లేరు కాబట్టి దానిని గురించి కూడా ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

గృహ హింస విషయంలో అత్త లాంటి వాళ్లు హింసించే విషయంలో ఎస్ఎంఎస్‌ల ద్వారా గాని, వేరే విధంగా గాని ముందుగా సమాచారం ఇవ్వడం గాని; కాలేజీలలో యాసిడ్ దాడులు విషయంలో ముందుగా ఇన్ఫ ర్మేషను ఇవ్వడం లాంటివి గాని ఉండవు కాబట్టి, ముందుగా పోలీసులకు చెప్పడం కుదరదు కాబట్టి, దీనిని గురించి ఎక్కువగా ఆలోచించాలని కోరుతున్నాను.

చట్టాలు చాలా వున్నాయి గాని అవన్నీ సరిగా పని చేస్తున్నాయని కాకుండా హోం మినిస్టరు గారికి మనవి చేసేది ఏమిటంటే, రెండు, మూడు కేసులలో కఠినమైన చర్యలు తీసుకుంటే తప్పకుండా మార్పు వస్తుందని నేను భావిస్తున్నాను. అలాగే విమెన్ పోలీసు స్టేషన్లలో కాకుండా జనరల్ పోలీసు స్టేషన్సులో మహిళ లకు సరైన సమాచారం ఇవ్వకపోవడమే కాకుండా, వారి పట్ల సరైన బిహేవియర్ చూపకపోవడం వల్ల చాలా మంది మహిళలు అక్కడకు పోవడానికి భయపడుతున్నారు. దీనిని మనం బాగా గుర్తు పెట్టుకోవలసిన అవ సరం ఉంది.

మనకు తెలుసు, గుంటూరు, విజయవాడ, కరీంనగర్, వరంగల్, హైదరాబాదు వంటి చాలా చోట్ల ఆడపిల్లల మీద దౌర్జన్యాలు జరిగేయి. మీకు తెలుసు, మహిళ అంటే అన్ని రంగాలలో ముందుకు వెడుతున్నా, ఫిజికల్‌గా కొంచెం వీక్ అన్న విషయం మనకు తెలుసు. Though mentally Ladies are strong, physically ladies in general, are weak. మంచి జాబ్స్‌లో ఉన్నప్పటికీ, కొన్ని ఇబ్బందులు కలిగిస్తూ వుంటారు. దాన్ని కొంతమంది బైట పెట్టుకుంటారు, కొంతమంది చెప్పుకోలేరు. ఎవరైతే ఫైనాన్షియల్‌గా బాగున్నారో వారు ఏ కేసుల నుంచైనా బైట పడగలుగుతున్నారు. ఎవరైతే ఫైనాన్షియల్‌గా బాగా లేక, అండ లేని వారు మాత్రం ఏం చేయలేకపోతున్నారు. దీనిని కూడా గుర్తు పెట్టుకోవాలని కోరుతూ, నేను సభ ద్వారా హోం మినిస్టరు గారిని కోరేది ఒకటే. నిర్దిష్టమైన చట్టాలెన్ని వున్నా she has to put her foot down and do something for women అనేది మీ ద్వారా తెలియజేస్తూ, మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ (ఆర్మూరు): స్పీకర్ సార్. చాలా సంతోషం నాకు అవకాశం ఇచ్చినందుకు. మీకు ముందుగా ధన్యవాదాలు. సార్. ఇప్పుడు మహిళా కమిషన్ లేదు. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు 1998లో మహిళా కమిషన్‌ను సికిందరాబాదులో ఏర్పాటు చేయడం జరిగింది. అది బ్రహ్మాండంగా పని చేయడం జరిగింది. మహిళల సమస్యల పట్ల బాగా స్పందించడం జరిగింది. 2007 నుంచి మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేయకపోవడానికి కారణం ఏమిటి? ఇది చాలా ముఖ్యమైనది.

తర్వాత, జనాభాలో సగం మంది మహిళలు. మహిళలకు ఎక్కడా రక్షణ అన్నది లేదని అందరూ ఖచ్చితంగా చెప్పగలరు. 6 సంవత్సరాల పాపాయి దగ్గర నుంచి 60 ఏళ్ల ముసలమ్మ వరకూ బయటకు పోతే తిరిగి ఇంటికి రాలేమన్న భయపడే పరిస్థితి. ఉదాహరణకు, నా స్వంత గ్రామం కమ్మరపల్లి మండలం, చోట్‌పల్లిలో ఒక 66 సంవత్సరాల ముసలమ్మ ప్రతి రోజూ పాలు అమ్ముకుని ఇంటికి వచ్చే పెద్దావిడ. కొన్ని సంవత్సరాలుగా ఆమె పాలు అమ్ముకుంటూ వచ్చేది. ఆమె వంటి మీది నగలను తీసేసుకుని, ఆమెను చంపి గోనిసంచిలో పడేశారు సార్. ఈ విధంగా 6 సంవత్సరాల పాప నుంచి పెద్ద వాళ్ల వరకూ ఎవరికీ రక్షణ లేని పరిస్థితి. ఈ రోజు ఒక మహిళ హోం మినిస్టరుగా వచ్చేరంటే మేము చాలా సంతోషపడ్డాం. పత్రికా ముఖంగా కూడా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు చెప్పాము. కాని దురదృష్టమేమిటంటే, మహిళా మంత్రి గారిని పెట్టేరు గానీ, © ★★ మాత్రం మొత్తం ముఖ్యమంత్రి గారి దగ్గరే పెట్టుకున్నారు సార్.

MR.SPEAKER: That is not correct.

( ట్రెజరీ బెంచీల నుంచి తీవ్ర అభ్యంతరాలు)

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : ఇప్పుడు నేను చెప్పేదేమిటంటే, మహిళా మినిస్టర్లను ఆరుగురిని పెట్టారు. సంతోషమే. కాని వాళ్లకు ★★ ఇవ్వండి, వాళ్లకు పని చేయడానికి అవకాశం ఇవ్వండి అని గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను మీ ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: It will not go on record. I am removing it from the records.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : మంత్రి గారు చెప్పారు, మహిళా పోలీసు స్టేషన్సు పెట్టామని.

MR.SPEAKER: I am removing it from the records. Please withdraw your words. I request you to withdraw your words.

(INTERRUPTIONS)

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : మహిళా పోలీసు స్టేషన్సు పెట్టామన్నారు. అవి ఎక్కడ పని చేస్తున్నాయి? తర్వాత మహిళా క్రికెటర్సు విషయంలో చాముండేశ్వరీనాథ్ ...

( తెలుగుదేశం పక్షానికి చెందిన కొందరు సభ్యులు లేచి ట్రెజరీ బెంచీల సభ్యుల నుద్దేశించి గట్టిగా మాట్లాడసాగేరు.)

ఇది మహిళల సమస్య. మహిళలు మాట్లాడాలి సార్. నేనేమైనా తప్పు మాట్లాడేనా సార్?

© Expunged as ordered by the Chair.

(INTERRUPTIONS FROM THE TREASURY BENCHES)

MR.SPEAKER: She is a senior legislator. Annapurnamma Garu, please withdraw the words. After she finishes, I will give you an opportunity.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : నేను మాట్లాడిన దానిలో, ఒక మహిళను హోం మినిస్టరుగా వేశారంటే మహిళల సమస్యలు పరిష్కారం అవుతాయని మేమంతా ఆశపడ్డాం సార్. కాని మంత్రి పదవి ఇచ్చారు గాని ★★ లేవు అన్నాను తప్పా సార్? నేను తప్పేం మాట్లాడేను సార్? గనుల శాఖ మంత్రిగా మంత్రిగా వున్నపుడు గౌరవ మంత్రి గారు బ్రహ్మాండంగా పని చేశారు, పేరు వచ్చింది. ఇప్పుడు కూడా హోం శాఖ మంత్రిగా ఇచ్చారు, చాలా విజయవంతంగా పని చేస్తారని మేము ఆశపడ్డాం. కాని ఈ రోజు పరిస్థితి ఆ విధంగా లేదని నా వేదనని వెలిబుచ్చేను సార్.

ఇంకొకటి సార్, రాష్ట్ర క్రికెట్‌లో (మాజీ) చాముండేశ్వరీనాథ్ మహిళా క్రికెటర్లను ఏ విధంగా వేధిస్తున్నారనేది మనం క్లియర్‌గా విన్నాం. దానికి ఎంక్వయిరీ అని పెట్టి ఇప్పటివరకూ కూడా కాలయాపన చేస్తున్నారు సార్. మహిళా క్రికెటర్లు ప్రతి ఒక్కరూ ఎంక్వయిరీలో చెప్పారు సార్ – మమ్మల్ని ఎస్ఎంఎస్‌ల ద్వారా వేధింపులు చేస్తున్నాడు, నేను చెప్పినట్లు వింటేనే మీకు అందులో ఛాన్సు ఇస్తాను అన్నాడని. ప్రతి మహిళా క్రికెటరూ ఆ విధంగా చెప్పినప్పటికీ ఇంతవరకూ ఆయన మీద చర్య తీసుకోకపోవడానికి గల కారణం ఏమిటి?

నేనొక్కటే మంత్రి గారికి చెప్పేది, చట్టాలలో మార్పులు తీసుకురావాలి. చట్టాలలో లొసుగులు ఉన్నాయని చెబుతున్నాం గానీ, చట్టాలలో మార్పులు తీసుకురావడానికి మాత్రం మనం ముందుకు అడుగు వేయడం లేదు. దాని వల్ల ప్రతి మహిళ ఒక పార్కుకు పోవాలన్నా, ఒక సినిమాకు పోవాలన్నా భయపడే పరిస్థితి.

ఇంకొకటి సార్, మేమిక్కడున్నాం. టీవీలో మేము కనబడకపోతే, మీరు క్షేమంగా అసెంబ్లీకి చేరేరా అని ఫోను చేసే పరిస్థితి సార్. అంటే పరిస్థితి ఆ విధంగా వుంది కాబట్టి, యాక్సిడెంట్సు ఆ విధంగా జరుగుతున్నాయి కాబట్టి.

MR.SPEAKER: Annapurnamma Garu, you put your last question.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : చట్టాలలో ఖచ్చితమైన నిర్ణయాలతో మార్పులు రావాలి. ముఖ్యంగా మంత్రి గారికి ఖచ్చితంగా ★★ ఇవ్వండి. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

(ట్రెజరీ బెంచీల నుంచి శ్రీమతి కొండా సురేఖ, శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని గట్టిగా అభ్యర్థించసాగేరు. )

ఉ.9.50

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, ఒక మహిళా శాసనసభ్యురాలై ఉండి, ఆమె ఆ విధంగా మాట్లాడడం చాలా బాధాకరం. గౌరవ ముఖ్యమంత్రి గారు మహిళలను చిన్న చూపు చూడకుండా, ఆరుగురు మహిళలను తన క్యాబినెట్‌లో తీసుకొని, అందరికి మంచి మంచి పోర్టు ఫోలియోలు ఇవ్వడం ముదావహం. భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా హోం శాఖను ఒక మహిళకు ఇచ్చిన ఘనత గౌరవనీయులైన ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డి గారికే దక్కింది. ఈ శాఖను మహిళకు ఇచ్చినప్పటి నుండి వారు (ప్రతిపక్షం) జీర్ణించుకోలేక

పోతున్నారు. ఎందుకంటే, ఈ శాఖను మహిళకు ఇచ్చినందున ఈ రోజు ముఖ్యమంత్రి గార్కి దేశ వ్యాప్తంగా మంచి పేరు వచ్చింది. ఈ క్రెడిట్ ఆయనకు పోతుందన్న దురుద్దేశ్యంతో ఏదో ఒక పద్ధతిలోడిమెరిట్ చేయాలని వారు ఏ చిన్న అవకాశం వచ్చినా ఈ అంశంలో వారు విమర్శించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు మహిళగా, మహిళా హోం మంత్రి పై శాసనసభ్యురాలు చేసిన కామెంట్స్ ఏవైతే ఉన్నాయో అవి ఆహ్వానించతగ్గవి కావు. గత ప్రభుత్వంలో జరిగిన విషయాలు ఆ మంత్రులందరికి తెలుసు. ఏ ఒక్క ఫైలు కూడా ముఖ్యమంత్రి గారి దగ్గరకు పోకుండా బయటకు వచ్చేది కాదు. ఈ రోజు మహిళలపై దాడులు జరుగుతున్నాయి. వాటిని అరికట్టాల్సిన బాధ్యత మనపైన ఉందని చెప్పక తప్పదు. కొవ్వూరు ఎమ్.ఎల్.ఏ. ★★ నేడు మేము కేసు పెడితే, ఈ రోజు ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టిందని చెప్పడంలోనే వీరి దురుద్దేశ్యం బయట పడుతోందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

నిజంగా మహిళలపై వారికి చిత్తశుద్ధి ఉంటే, ఆయన తప్పు చేశాడు, కేసు పెట్టడం సబబే అని ఒప్పుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వారి ప్రభుత్వంలో ప్రత్యూష హత్యపై కేసు పెడితే, వారి ★★.......

(అంతరాయం)

MR. SPEAKER : Rama Rao issue is listed in the Business. 344 నిబంధన క్రింద తెలుగుదేశం పార్టీ ఆల్‌రెడీ నోటీస్ ఇచ్చింది. అది చర్చకు వచ్చినప్పుడు మాట్లాడడానికి అవకాశం అందరికి లభిస్తుంది. అప్పుడు మాట్లాడండి.

(అంతరాయం)

If there is anything objectionable I will remove it from the record. 344 నిబంధన క్రింద తెలుగుదేశం పార్టీ నుండి నాకు ఆల్‌రెడీ నోటీస్ అందింది. త్వరగా లిస్ట్ చేస్తాము. చర్చకు వస్తుంది. please leave it here.

(అంతరాయం )

If it is un- parliamentary I will remove it from the record.

(అంతరాయం )

శ్రీ ఎమ్. నర్సింహులు : ఏమన్నారని మీరు రిమూవ్ చేస్తారు ?

MR. SPEAKER : Whatever is derogatory and un-parliamentary I will remove it from the record .

(INTERRUPTIONS)

If it is derogatory also I will remove it.

SRI P. ASHOK GAJAPATHI RAJU : It is definitely derogatory . More so on an MLA. That too harassing him, putting him in jail.................

MR.SPEAKER : Let us not go into the subject. Please........ please........ Whatever is objectionable I will remove it from the record. I said I will remove it from the record.

SRI P. ASHOK GAJAPATHI RAJU : This is the Minister who has made that type of allegation. Under the Constitution it is collective responsibility not irresponsibility. You have to be fair. When a legislator is put in jail that too on a false allegation using his name here does not speak well of either the House or you Sir.

(INTERRUPTIONS)

MR.SPEAKER : One minute...........one minute. Once a matter is pending in the Court we cannot discuss it here. Now please we will leave it here.

(INTERRUPTIONS FROM SRI BOTSA SATYANARAYANA)

Minister garu please..........please sit down.

(INTERRUPTIONS)

Important topic is being diverted. Please sit down. It is an important topic. It should not be deviated. Now please take your seat.

(INTERRUPTIONS)

Let us leave it here. Please sit down. It is a very important subject which should not be deviated like this. It is not proper. Please sit down. Minister garu please sit down.......Please sit down.............Please sit down............Vanga Geeta garu kindly raise your voice..........I request all of you not to deviate from the subject. Please get on to the subject.

శ్రీమతి వంగా గీత విశ్వనాథ్: అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో మహిళల, శాంతిభద్రతల విషయంలో చాలా ఆందోళన కరమైన పరిస్థితులు ఉన్నాయి. దీనికి వయస్సుతో, కులముతో, మతముతో, ప్రాంతముతో సంబంధం లేదు. ప్రతి ఒక్కరి మీద ఏ ప్రాంతములో అయినా, అది కాలేజీ, స్కూల్, యూనివర్శిటీ, ఆఫీస్ ఏదైనా కావచ్చు. ఈవెన్ ఎలిమెంటరీ స్కూల్, ఎల్.కె.జీ. స్కూల్ అయినా దానికి పరిమితం లేదు. ప్రతిచోట దాడులు విపరీతంగా జరుగుతున్నాయి. నేను మంత్రి గార్కి తెలియజేసేదేమంటే, మనం చట్టాలు చేస్తే సరిపోదు. దానికి సవరణలు చేస్తే సరిపోదు. సంఘటనలు జరిగినప్పుడు మన కన్‌సర్న్ తెలిపి ఊరకుంటే సరిపోదు. మాకు ప్రభుత్వం భద్రత నమ్మకం కల్గిస్తుందన్న విషయాన్ని ప్రజలు నమ్మాలి. ప్రజలు నమ్మే విధంగా చేయాలి. మీటింగ్స్ పెట్టి ఆదేశాలు ఇచ్చినంత మాత్రాన చాలదు. జిల్లాల వారిగా మహిళా సంఘాలు, మహిళా ప్రజా ప్రతినిధులు, ఎస్.సి.లు గానీ, ఎస్.టిలు ఏ స్థాయిలో ఒక సమావేశం జరిగినట్లు గానీ, మహిళల భద్రత విషయంలో, అభివృద్ధి విషయంలో చర్చించినట్లుగాని ఎక్కడా దాఖలాలు లేవు. తక్షణమే ఆదేశాలు ఇచ్చి ఇటువంటి దాడులు జరిగినప్పుడు తీసుకొనే చర్యలు ఏవైతే ఉంటాయో, వాటిని ఆయా సంఘాలతో చర్చించి, వారి సహకారం తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు కలెక్టర్ల సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంటారు. అప్పుడు దయచేసి కలెక్టర్లకు ఒక ఆదేశం ఇవ్వమని కోరుతున్నాను. ఆఫీసుల్లో సెక్సువల్ హెరాస్‌మెంట్స్ జరుగుతున్నాయి. మహిళలు చెప్పుకోలేక, బయట పెట్టుకోలేక అది భరించలేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. హై కోర్టు డైరెక్షన్ ఒకటి ఉంది. దాని ప్రకారం ప్రతి డిపార్ట్‌మెంట్‌లో హెడ్ ఆఫ్‌ది ఇన్‌స్టిట్యూషన్‌ని ఛైర్మన్‌గా ఉంచి ఒక కమిటి ఉండాలని ఉంది. ఏ ఆఫీసులో కుడా ఈ కమిటీలు లేవు. ఎక్కడా పనిచేయడం లేదు. ఇంతకు ముందు మా సోదరీమణి ఒక విషయం చెప్పారు. కంప్లయింట్స్ ఇస్తారు. ఎంత మంది ధైర్యంతో ముందుకు వచ్చినా కూడా వారికి ఆదరణ ఇచ్చేది, భధ్రత ఇచ్చేది కరువైంది. 2008-09లో చూస్తే, మనకు ఆరు నెలల్లోనే ఇన్ని సంఘటనలు జరిగాయంటే, సంవత్సరంలోపు ఎన్ని సంఘటనలు జరుగుతాయో అన్న ఆందోళన లు కలుగుతున్నాయి. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. ఉమెన్ కమీషన్‌ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఉమెన్ ఫైనాన్స్ కమీషన్‌ని పూర్తిగా మూసేసే పరిస్థితి వచ్చింది. ఎందుకు ఉమెన్ కమీషన్ పట్ల ఉమెన్ ఫైనాన్స్ కమీషన్ పట్ల మహిళలకు సంబంధించిన అంశాల పట్ల ఎందుకు నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.10.00

భద్రతా వ్యవహారాల కమిటి ఏదైతే ఉందో దానిని మన మంత్రిగారు సమర్థవంతంగా నిర్వహించగలరు. ఆడవారికి అవకాశం ఇస్తే చక్కగా చేయగలరు. ఆ కమిటీకి ఛైర్మన్‌గా మా మంత్రిగారినే నియమించాలని ఈ సభద్వారా కోరుతున్నాను. యు.పి.ఎ. ఛైర్మన్‌గా సోనియాగాంధీగారు ఉన్నారు, రాష్ట్రపతిగా మహిళే ఉన్నారు. కనుక 33% మహిళా రిజర్వేషన్ బిల్లు వచ్చేవిధంగా తప్పనిసరిగా సహకరించాలని కోరుతున్నాను. ఆఖరగా ఒక్క మాట చెబుతాను. మహిళలకు మంత్రిపదవులు ఇచ్చారు. ఒక మహిళకు హోంమంత్రి పదవి ఇచ్చినందుకు మా పార్టీ అధ్యక్షులు చిరంజీవిగారు, మిగిలిన వారందరు అభినందనలు తెలియచేశారు. మహిళలకు చిన్ననీటిపారుదల, చిన్నతరహా పరిశ్రమలువంటి శాఖలు కాకుండా పెద్దనీటిపారుదల, పెద్దతరహా పరిశ్రమల శాఖలు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. ఉషారాణి(పాలకొల్లు): అధ్యక్షా, ఈరోజు వరలక్ష్మీ వ్రతం, మహిళలకు ఎంతో శుభదినమైన ఈరోజు శాసనసభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు, అభినందనలు తెలియచేస్తున్నాను. 2004 తరువాత మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చిందని మేము అనుకుంటున్నాము. ఆడపడుచులు సంతోషంగా, ఆనందంగా ఉండాలంటే మహిళలకు రక్షణ ఇవ్వాలి. అప్పుడే సమాజం, రాష్ట్రం బాగుంటుందని నమ్మిన మన ప్రియతమ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు మహిళలకు పావలావడ్డీవంటి అనేక పథకాలుపెట్టి మహిళల ఆత్మస్థైర్యాన్ని పెంచి ఆర్థికస్తోమత కల్పించిన మన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారికి హృదయపూర్వకంగా అభినందనలు తెలియచేస్తున్నాను. అదేవిధంగా మన రాష్ట్ర హోంమంత్రిగా సబితా ఇంద్రారెడ్డిగారికి, ఒక మహిళకు మొట్టమొదటిసారిగా అవకాశం ఇచ్చినందుకు ఇంకొకమారు అభినందనలు తెలియచేస్తున్నాను. మంత్రిగారు మరికొన్ని వివరాలను సభకు తెలియచేయాలని కోరుకుంటున్నాను. మహిళా నేరస్తులను తనిఖీచేయటానికి రాష్ట్రంవ్యాప్తంగా ప్రత్యేకంగా మహిళా కానిస్టేబుళ్లను ఏర్పాటుచేసే ప్రయత్నం ఏదైనా చేస్తున్నారా? మహిళలపై చిత్రీకరిస్తున్న అశ్లీలకరమైన, అభ్యంతరకరమైన దృశ్యాలు వారిని కించపరచేవిగా ఉంటున్నాయి. టి.వి.లలో, సినిమాలలో వస్తున్న ఈ దృశ్యాలను నిరోధించటానికి ఏవైనా చర్యలు తీసుకుంటున్నారా? ఆడది అర్ధరాత్రి స్వేచ్ఛగా తిరిగిన రోజే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని మహాత్మాగాంధీగారు చెప్పారు. మహాత్మాగాంధీగారి కలలను నిజం కావాలంటే, మహిళలకు సమాజంలో రక్షణతోకూడిన గౌరవ స్థానం రావాలంటే ముఖ్యంగా సమాజంలో మార్పురావాలి. ఆవిధమైన మార్పు తీసుకురావటానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు? ఈ సమస్యలను మహిళలు ధైర్యంగా ఎదుర్కోవటానికి ఏవైనా సదస్సులు ఏర్పాటుచేస్తున్నారా? చాముండేశ్వరినాథ్ విషయంలో కూడా ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపడుతోంది. ఇది కూడా చాలా అభినందనీయం. మహిళకు ఈ ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని చెప్పటానికి ఇదే ఋజువు.

మహిళల రక్షణగురించి మాట్లాడుతూ ఇంతకుముందు మాట్లాడిన శాసనసభ్యులరాలు కొవ్వూరు శాసనసభ్యులు రామారావుగురించి మాట్లాడారు.

MR. SPEAKER: It is listed in the Business today. ఆ వివరాలలోకి పోవద్దు.

శ్రీమతి బి. ఉషారాణి: ఆ విషయం కూడా ప్రస్తావించి ఉంటే సంతోషపడేవారము. కొన్ని సంవత్సరాలుగా మహిళలకు రక్షణ లేదు. మన ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన చర్యలు తీసుకుని మహిళల స్వావలంబన మరియు సాధికారతలకొరకు పనిచేయటం హర్షణీయం.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి: అధ్యక్షా, మహిళలమీద దాడుల సంఘటనలు సభలో చర్చ జరుగుతుంటే నిజాయితీగా ఆ చర్చ జరుగుతుందని ఆశించాము. దీనిని కూడా రాజకీయ చర్చగా డీవియేట్ చేస్తున్నారు. ఇది చాలా బాధాకరం. ఈనాడు ఒక మహిళ రాష్ట్రంలో హోంమంత్రిగా ఉన్నారు కాబట్టి రాష్ట్ర మహిళలందరూ వారికి న్యాయం జరుగుతుందని చాలా నమ్మకంగా ఉన్నారు. మీద్వారా కొన్ని విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. 1091 టోల్‌ఫ్రీ నంబర్ పెట్టామని మంత్రిగారు చెబుతున్నారు. ఇప్పటిదాకా ఆ నంబర్‌కు ఎన్ని కంప్లైంట్స్ వచ్చాయి? అందులో ఎన్ని కేసులు పరిష్కరించారు? రాష్ట్రవ్యాప్తంగా 27 మహిళా పోలీస్ స్టేషన్స్ ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను కంట్రోల్‌చేయటానికి ఈ పోలీస్ స్టేషన్స్ సరిపోతాయని మీరు భావిస్తున్నారా? మహిళలువెళ్ల పోలీస్ స్టేషన్లలో కంప్లైంట్ ఇస్తే మగపోలీసులు వారిమీదే అత్యాచారం చేసిన సంఘటనలు ఉన్నాయి కాబట్టి ఖచ్చితంగా ప్రతి నియోజకవర్గంలో ఒక మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటుచేయటానికి మంత్రిగారు చర్యలు తీసుకోవాలి. ఈ రాష్ట్రంలో సెన్సార్‌బోర్డ్ అనేది ఒకటి పనిచేస్తుందా, లేదా అనే విషయం మంత్రిగారు సభకు తెలియచేయాలి. సినిమాలలో, టి.వి.లలో అశ్లీలకరమైన చిత్రాలు, దృశ్యాలు వస్తున్నాయి. ఫ్లెక్సీబోర్డ్‌లపై వేసే దృశ్యాలు చాలా అధ్వాన్నంగా ఉంటున్నాయి. ఈ విషయంలో మంత్రిగారు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి జయసుధకపూర్(సికింద్రాబాద్): అధ్యక్షా, Thank you for giving me this opportunity. 294 మంది గౌరవసభ్యులు ఉన్న ఈ సభలో నేను కూడా ఒక శాసనసభ్యురాలిగా ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారికి, మా సికింద్రాబాద్ ప్రజలకు నా ధన్యవాదాలు. అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్నటువంటి 5 జోన్లలో కేవలం 3 మహిళా పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. బేగంపేట్, సి.సి.ఎస్. మరియు పేట్లబురుజు సౌత్ టౌన్‌లో ఇవి ఉన్నాయి. ఇక్కడ చాలామంది పురుషులు ఉన్నారు. ఒక మహిళగా నేను కోరుకునేదేమంటే ప్రతి నియోజకవర్గంలో అక్కడ ఉన్న జనాభాను దృష్టిలో ఉంచుకుని ఒకటి లేదా రెండు మహిళా పోలీస్ స్టేషన్లు ఏర్పాటుచేయాలని కోరుకుంటున్నాను. ఈ మహిళా పోలీస్ స్టేషన్‌లో టాప్ టు బాటమ్ మహిళలే ఉండాలి. ప్రతి

పోలీస్ స్టేషన్‌కు ఒక మహిళా ఎస్.ఐ.ని డెప్యూట్ చేయాలని కోరుకుంటున్నాను. టోల్‌ఫ్రీ నంబర్ 1091 ఏర్పాటుచేశామని మంత్రిగారు చెప్పారు. ఆ నంబర్‌ను అన్ని పబ్లిక్ ప్లేసెస్‌లో, కమ్యూనిటి హాల్స్‌లో, స్ట్రీట్స్‌లో ఉన్నటువంటి సింటెక్స్ ట్యాంక్‌లపైన, రేషన్‌షాప్స్‌వద్ద ప్రజలకు కనిపించేట్లు డిస్‌ప్లే చేయాలని కోరుకుంటున్నాను.

**ఉ.10.10**

అలాగే టీవీలలో వచ్చే నేరాలూ, ఘోరాలు కార్యక్రమం, సినిమాల్లో చూపిస్తున్న దృశ్యాలకు సంబంధించి సెన్సార్ నిబంధనల్లో కొన్ని మార్పులు తీసుకొచ్చి వాటిని డెఫినిట్‌గా సెన్సార్ చేయాలని కోరుకుంటున్నాను. అలాగే ఈ రోజు మహిళల మీద జరుగుతున్న అట్రాసిటీస్‌కు కారణం even though being a film star..... సినిమాలు కూడా ఒక కారణమని నేననుకుంటున్నాను. సొసైటీలో మార్పులు రావాలంటే డెఫినెట్‌గా ఇవన్నీ మనం సెన్సార్ చేయాలి. Sir, through you I would like to request the Government to take necessary steps to stop atrocities on women and children. అధ్యక్షా, అట్లాగే పేరెంట్స్ కూడా తమ పిల్లలకు చిన్నతనం నుండే తమ ఇంట్లో నుంచి ఇలాంటి వాటికి సంబంధించిన కౌన్సెలింగ్ ప్రారంభించినప్పుడే మహిళల మీద జరిగే యాసిడ్ ఎటాక్స్ కాని, కాలేజీలలో జరిగే ర్యాగింగ్స్‌ను కాని నివారించగలుగుతాం.

శ్రీమతి పి.సబిత: అధ్యక్షా, రాష్ట్రంలో, దేశంలో మొట్టమొదటిసారిగా హోం శాఖను నిర్వహించటానికి మంత్రిగా ఆ పదవిని ఒక మహిళకు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ రోజు గౌరవ మహిళా సభ్యులు శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి గారు, అన్నపూర్ణమ్మ గారు, వంగా గీత గారు, ఉషారాణి గారు, శోభానాగిరెడ్డి గారు, జయసుధ గారు మహిళల సమస్యల మీద మాట్లాడారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఒకసారి గతంలోకి వెళితే అనాదికాలం నుంచి కూడా మహిళల మీద వివక్షత, అత్యాచారాలు, అనాచారాలు జరుగుతునే ఉన్నాయి. ఆ నాటి నుంచి నేటి వరకు వారిపై జరుగుతున్న అత్యాచారాలు, అన్యాయాలు ఒకసారి గమనిస్తే గతంలో కన్నా ఈనాటి మహిళలు తమపై జరుగుతున్న అత్యాచారాలపై కాని, అన్యాయాలపై కాని ధైర్యంగా, నిర్భయంగా చట్టం దృష్టికి, పోలీసు స్టేషన్ల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి ఫిర్యాదు చేయటానికి ముందుకొస్తున్నారు. ఎందుకంటే పోలీసు శాఖ పనితీరు పట్ల ఇటీవలి కాలంలో వాళ్లకు పెరిగిన నమ్మకం వల్ల, పోలీసు డిపార్టుమెంటు దగ్గరకెళితే తమకు జరిగిన అన్యాయం, అత్యాచారం మొదలైన వాటిపైన, అలాంటివి చేసిన వారిపై తగిన యాక్షన్ తీసుకుంటారన్న విశ్వాసం ఉండటం వల్ల చాలా ధైర్యంగా ముందుకొచ్చి కేసులు పెట్టించి తమకు న్యాయం జరిగే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందువల్లనే ప్రస్తుతం పోలీసు స్టేషన్లలో రిజిస్టరైన కేసుల సంఖ్య పెరుగుతున్నదన్న విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అలాంటి సమస్యలున్నప్పుడు వాటిని పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ప్రధానంగా గత రెండు నెలల కాలంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు కాని, దాడులు కాని అన్యాయాలను కాని, ముఖ్యంగా వరంగల్‌లో యాసిడ్ ఎటాక్స్ జరిగిన అనంతరం యాసిడ్ ఎటాక్స్ విషయంలో ముఖ్యమంత్రి గారు వాటిని నివారించటానికి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ యాసిడ్ ఎటాక్స్ అనే వాటిని కారణమంటూ లేకుండానే ఒక ఆయుధంగా వాడుతున్నారు. ఎవరు వాడుతున్నారు, ఎలా వాడుతున్నారు అన్నదలా ఉంచితే అలాంటి దాడులకు పాల్పడిన వారికి కఠినమైన శిక్ష ఉండేలా చట్టంలో

మార్పులు తీసుకురావాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారి ఆదేశాలననుసరించి మర్డర్ అటెంప్ట్ చేస్తే ఏ విధంగా ఒక సెక్షన్ క్రింద కేసు ఉంటుందో దీనికి కూడా అలాంటి సెక్షన్ ఉండాలని భావించి యాసిడ్ ఎటాక్స్‌కు పాల్పడిన వాళ్లకు కూడా ఒక సెక్షన్ క్రింద నాన్ బెయిలబుల్ కేసులు పెట్టాలని, ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించేవిధంగా చట్టాన్ని అమెండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రపోజల్ పంపించే సందర్భంలో ముఖ్యమంత్రి గారు అలాంటి వారికి ఏడు సంవత్సరాల జైలుశిక్ష సరిపోదు, కనీసం పది సంవత్సరాల జైలు శిక్ష అయినా ఉండాలని కొన్ని సూచనలు చేయటంతో ఆ మేరకు యాసిడ్ దాడులకు పాల్పడిన వాళ్లకు నాన్ బెయిలబుల్ కేసుతోపాటు పది సంవత్సరాల జైలు శిక్ష విధించేటట్లుగా చట్టసవరణకు కేంద్రానికి ప్రపోజల్స్ పంపించటం జరిగింది. చట్ట సవరణకు కేంద్రం నుంచి ఆమోదం రావటం ఆలస్యమౌతుందేమోనని, ఆ లోగా ఇలాంటి సంఘటనలు జరగకుండా నివారించాలన్న ఉద్దేశంతో ప్రస్తుతమున్న చట్టాలకు చేయాల్సిన సవరణల నిమిత్తం ప్రస్తుత శాసన సభ సమావేశాలలోనే సభ ముందుకు తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నాం. దానిపై అప్పుడు సభ్యులందరి నుండి సలహాలూ, సూచ నలూ ఆహ్వానిస్తాము. ఒకసారి మనందరం ఆలోచిస్తే మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు, అనాచారాల విషయంలో నిజంగా సమాజంలో మనందరం కూడా బాధ్యులమే. ప్రజా ప్రతినిధులుగా మన బాధ్యత మనందరం ఎంతవరకు నిర్వర్తించామన్నది ఒకసారి ఆలోచించుకోవాల్సిన అవసరమున్నది. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు ఒకసారి మీ దృష్టికి తీసుకొస్తున్నాను. గౌరవ సభ్యులకకు మనవి చేసేదేమంటే ఒక్క పోలీసు డిపార్ట్‌మెంటు మాత్రమే చేయాలంటే అది సాధ్యం కాదు. కొన్ని శాఖలు మిళితమై సమన్వయంతో పని చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఎన్ఆర్ఐ పెళ్లిళ్లకు సంబంధించి కొన్ని మోసాలు జరుగుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఫిర్యాదులు రాకపోయినా పోలీసు శాఖ, కార్మిక శాఖ మరియు న్యాయ శాఖలు కలిసి దానికి సంబంధించిన చట్టాలను ఏ విధంగా మార్పు చేస్తే బాగుంటుందని సలహాలు తీసుకొని దాన్ని చేయటానికి ప్రయత్నం చేస్తున్నాము. తరువాత హోమ్‌శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పనిచేస్తూ మహిళలకు సంబంధించి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళలకు సంబంధించి వారు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో సమావేశాలు జరిపి వారి సలహాలు, సూచనలతో ఈ యాసిడ్ దాడులను ఏ విధంగా నిరోధించాలి, మానవ అక్రమ రవాణా విషయంలో కానీ, గృహ హింస చట్టం అమలులో కానీ ప్రభుత్వం తరఫున తీసుకోవలసిన చర్యల గురించి కానీ ఆయా సమావేశాలలో చర్చించి తీసుకోవలసిన నిర్ణయం గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసులలో దాదాపు 11 శాతం మహిళలకు సంబంధించినవే ఉంటున్నాయి. వాటి పరిష్కారం కోసం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాంటి కేసులు వచ్చినప్పుడు తక్షణమే విచారణ చేయించి తక్షణమే తగిన చర్య తీసుకోమని జిల్లా పోలీసు సూపరింటెండెంట్లకు మరియు పోలీసు కమీషనర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు మహిళలు పోలీసు స్టేషన్ల వరకు వచ్చి కంప్లైంటు ఇవ్వడం చాలా కష్టంగా ఉండేది. దాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీసు స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేయలేని మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 1091 అని ఒక టోల్‌ఫ్రీ హెల్ప్‌లైనును ఏర్పాటు చేయడం జరిగింది. దీనిని వీలయినంత ఎక్కువగా ప్రచారం చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం తరఫున తీసుకున్న చర్యలకు సంబంధించి మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం గురించి ఈ హెల్పులైను నెంబరు గురించి మరింతగా ప్రచారం చేయవలసిన బాధ్యత మన అందరి మీదా ఉంది. ప్రభుత్వం కూడా ఈ దిశగా ఎంతో ప్రయత్నం చేస్తున్నది. మహిళా పోలీసు స్టేషన్లకు సంబంధించి మన రాష్ట్రంలో దాదాపు 27 మహిళా పోలీసు స్టేషన్లు ఉన్నాయి. నేను హోమ్ మినిస్టర్‌గా బాధ్యతలు స్వీకరించగానే పోలీసు మహిళా స్టేషన్లలో అవసరమైన కొన్ని అధికారాల కోసం వెంటనే ఫైలు పుటప్ చేయించి వాటిని పకడ్బందీగా అమలు జరిపే

నిమిత్తం ముఖ్యమంత్రి గారి ఆదేశంతో జారీ చేయడం జరిగింది. అలాగే ఇంకా వారికి అవసరమైన పవర్స్‌కు సంబంధించిన ఫైలును మూవ్ చేస్తున్నాము. అలాగే దేశంలోనే మొట్టమొదటి సారిగా మన రాష్ట్రంలోనే టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ పెట్టి ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ ఏర్పాటు చేయటం జరిగింది. రాష్ట్రంలోని 1635 పోలీసు స్టేషన్లన్నింటిని అనుసంధానం చేసి ఫిర్యాదుల మీద తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విధంగా పోలీస్ పరిపాలనకు సంబంధించి చాలా నిర్ణయాలు తీసుకొని వాటిని చక్కగా అమలు జరిపే ప్రయత్నం చేస్తున్నాం. పోలీసు నిర్వహణకు సంబంధించి మీరు మంచి సలహాలు, సూచనలు ఇచ్చారు. మంచి ఆలోచనతో చాలా మంది మాట్లాడారు. కానీ కొంత మంది రాజకీయం చేసే ప్రయత్నం చేసారు. చాముండేశ్వరినాథ్ విషయం గురించి ప్రస్తావించారు. అలాగే ఒక శాసన సభ్యుని విషయం గురించి ఇంకొకరు ప్రస్తావించారు. ఏది ఏమైనా చట్టం ఎవరి చుట్టం కాదు. చాముండేశ్వరినాథ్ విషయం ప్రభుత్వం దృష్టికి రాగానే తక్షణమే ఒక కమిటీని వేసి నెల రోజులలోపల విచారణ జరిపి నివేదిక ఇవ్వమని కోరడం జరిగింది. ఆ కమిటీ 26 రోజులలోనే నివేదిక సమర్పించింది. ఆ నివేదికపై తగిన చర్య తీసుకోవటం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఇక మహిళా హోమ్ మంత్రికి తగిన అధికారాలు ఇవ్వలేదని కొంత మంది గౌరవ సభ్యులు అన్నారు. అది వారి పరిపాలనా కాలంలో వారికి జరిగిన అనుభవం ఆధారంగా చెబుతున్నారేమో ! కానీ మా ముఖ్యమంత్రి గారు మాకు వంద శాతం పూర్తి అధికారాలు ఇచ్చారు. నేను ఒక మంత్రిగా ఈనాడు సొంతంగా నిర్ణయాలు తీసుకొంటున్నాను. ఇక కమిటీ గురించి ప్రస్తావించారు. ప్రభుత్వ పరిపాలనా క్రమంలో పాలనకు అనుగుణంగా ఉండేలా కమిటీలు వేస్తారు.

ఉ.10.20

కమిటీ పని సలహాలు, సూచనలు ఇవ్వడం వరకే. వాటిని అమలు చేయాల్సింది మళ్లీ ప్రభుత్వమే. భూతద్దంలో చూసి ఏదో ఒక రకంగా చేయాలని ప్రయత్నం చేయకండి. ముఖ్యమంత్రిగారు ఒక మహిళకు హోంమంత్రి పదవి ఇచ్చారు, ఆయనకు చాలా మంచి పేరు వచ్చింది, మహిళలందరూ వన్‌సైడ్ అయిపోతున్నారు కాబట్టి ఏదో రకంగా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఒకటి మాత్రం మనమంతా ఆలోచిద్దాం . మన సంస్కృతిని భావితరాలకు అందిద్దాం . ఎందుకంటే ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని అంటారు. ఆ సంస్కృతిని భావి తరాలకు అందించాలంటే ఈరోజు మహిళలు మీద జరిగే అత్యాచారాలు, అన్యాయాలు, అక్రమాలను అరికట్టాలంటే గౌరవసభ్యులందరమూ కూడా మన బాధ్యతను మనం సక్రమంగా నిర్వహిద్దాం . ఆవిధంగా సహకరించమని మీ అందరికీ ఈ సభాముఖంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ బి.చంద్రావతి (వైరా)ః స్పీకర్ సార్, గౌరవ సభ్యులందరూ రకరకాల ప్రశ్నలు వేశారు. Harassment of women అన్నది అన్ని స్టేజీలలో చూస్తున్నాం . కాలేజీలలో గానీ అలాగే సొసైటీలో గానీ చూస్తున్నాం . రూరల్ ఏరియాలో ఆల్కాహాల్ వినియోగం ఎక్కువగా కనబడుతోంది, అదే విధంగా అర్బన్ ఏరియాస్‌లో కూడా ఇది వుంది. కాబట్టి మద్య నిషేధ శాఖను ఏర్పాటు చేసి మద్యాన్ని నిషేధించే విషయాన్ని దానికి ఎటాచ్ చేస్తే మహిళలకు ప్రయోజనకరంగా వుంటుంది. కాలేజీలలో, స్కూల్స్‌లో కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పారు. అలాగే పేరెంట్సుకు కూడా కౌన్సిలింగ్ ఇస్తే వాళ్లు తమ పిల్లలను తీర్చిదిద్దడానికి అవకాశం వుంటుందని నా అభిప్రాయం .

శ్రీమతి పి. సబిత ః  అధ్యక్షా, నిజానికి ఈ కౌన్సిలింగ్ గురించి ప్రభుత్వం కూడా ఆలోచిస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి సమస్యలు చాలా వస్తున్నాయి. కౌన్సిలింగ్ క్రింది స్థాయిలో ఇవ్వాలని, దానికి సంబంధించి ఒక కమిటీ కూడా వేయాలని ప్రయత్నం చేస్తున్నాం . కాలేజీలలో ర్యాగింగ్ అరికట్టడానికి, అలాగే మహిళా ఉద్యోగస్తులకు ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడానికి సంబంధించి ఇప్పటికే కమిటీలు వేశాం , ఆ కమిటీలను యాక్టివేట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాం . కాలేజీల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు వేసి ఇప్పటికే ఒక మీటింగ్ కూడా పెట్టాం, ర్యాగింగ్‌కు పాల్పడిన వారి మీద కఠిన చర్యలు తీసుకుని శిక్షించేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుంది.

## ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థకు అద్దె బకాయిలు

ప్రశ్న నెం.46(144)

శ్రీ డి.సుధీర్ రెడ్డి (లాల్‌బహదూర్ నగర్)- గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ బేగంపేటలోని పర్యాటక భవన్‌ను, సికింద్రాబాదులోని యాత్రీనివాస్‌ను నెలకు వరుసగా రూ. 60లక్షలు, రూ. 25 లక్షల రేటు చొప్పున ప్రైవేటు పార్టీలకు లీజుకు ఇచ్చిన విషయం వాస్తవమేనా?

ఆ) ఆ ప్రైవేటు పార్టీలు గత కొన్ని సంవత్సరాలుగా అద్దె చెల్లించని విషయం, రూ. 14 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయిన విషయం వాస్తవమేనా?

ఇ) అద్దె బకాయిలు చెల్లించమని ఆ పార్టీలను సంబంధిత అధికారులు గట్టిగా కోరని విషయం నిజమేనా?

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పర్యాటక శాఖ మంత్రి (డా. శ్రీమతి జె. గీతారెడ్డి):**

అ) అవునండీ

**ఎ. పర్యాటక భవన్ ః** ఎపిటిడిసియల్ బేగంపేటలోని పర్యాటక భవన్‌లో గల హోటల్‌ను ప్రతి సంవత్సరం మునుపటి సంవత్సరంకంటే 5 శాతం పెంపుదలతో లీజు మొదటి సంవత్సరం రూ. 59,92,500.00, రెండవ సంవత్సరం(ఆగస్టు,2008 నుండి జూలై,2009 వరకు ) రూ. 62,92,125 చొప్పున 25 సంవత్సరాలకు లీజుకు ఇచ్చింది.

**బి. యాత్రీనివాస్ ః** నెలకు లీజు అద్దె రూ. 3,10,500/-లు . టర్నోవర్ పై వాట 2006 వరకు అమ్మకాల టర్నోవర్‌పై 2 శాతంగా వుంది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తరువుల ఆధారంగా 1.5.2007 తేదీ నుండి నెలకు రూ. 25.00 లక్షల మొత్తాన్ని చెల్లిస్తున్నది.

ఆ) అవునండీ

**ఎ. పర్యాటక భవన్ ః** ఏప్రిల్ 2008 నుండి జూలై 2009 వరకు లీజు అద్దె బకాయి వున్నది. లీజు అద్దె బకాయిలు రూ. 11,42,00,850/- లకు పేరుకపోయాయి.

**బి. యాత్రీనివాస్ ః** ఆపరేటర్ రూ. 95.00 లక్షల బ్యాంకు గ్యారెంటీతోబాటు రూ. 75.00 లక్షల బకాయి చెల్లించాల్సి వుంది. ఈ రూ. 75.00 లక్షల బకాయికి గాను ఆపరేటర్ ఒక్కొక్కటి రూ.

25.00 లక్షల చొప్పున మూడు పోస్ట్ డేటెడ్ చెక్కులను ఇచ్చారు. 2009, ఆగస్టులో బ్యాంకు గ్యారెంటీని సమర్పించడం కోసం ఒక అండర్‌టేకింగ్‌ను ఇచ్చారు.

ఇ) లేదండీ. పర్యాటక భవన్ విషయంలో ఒప్పందంలోని 19 వ ఆర్టికల్ ప్రకారం 30.1.2009 తేదీన నోటీసును జారీ చేయడమైనది. 17 వ ఆర్టికల్ ప్రకారం 13.4.2009 తేదీన ఒప్పందాన్ని రద్దు చేసుకునే ఉద్దేశాన్ని కూడా జారీ చేయడమైనది. ఒప్పందంలోని 17(సి) విభాగం ప్రకారం 19.5.2009 తేదీన రద్దు నోటీసును కూడా జారీ చేయడమైనది. అంతిమంగా తొలగింపుకు 30 రోజుల నోటీసును ఇస్తూ ఎపిటిడిసియల్ ఎస్టేటు అధికారి 14.7.2009 తేదీన తొలగింపు ఉత్తర్వును జారీ చేశారు.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. సుధీర్ రెడ్డి : అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరేదేమంటే, 14.7.09 నాడు తొలగింపు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ ఉత్తర్వులు ఇచ్చి ఇప్పటికే 16 రోజులు అయిపోయింది కాబట్టి దీని మీద ఆ సదరు సంస్థ నుంచి ఏమైనా రిప్లై వచ్చిందా? వస్తే దాని మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్ (శ్రీమతి) జె. గీతారెడ్డి : సార్, వారి నుంచి ఎలాంటి కమ్యూనికేషన్ మాకు రాలేదు. 15 రోజులు దాటాయి, ఇంకొక 15 రోజులు చూసి ఎవిక్షన్ ఆర్డర్ తప్పకుండా ఇంప్లిమెంటు చేస్తాం .

MR.SPEAKER: Question Nos.47(79) and 48(442) were postponed at the request of the Members.

## ఈ బుకింగ్ ద్వారా ఆర్..టి.సి. టిక్కెట్లు

ప్రశ్న నెం.49(198)

డా. పి . శంకరరావు (సికింద్రాబాద్-కంటోన్మెంటు)- గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రిజర్వేషన్ టికెట్ల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇ-బుకింగ్ (ఇంటర్‌నెట్ బుకింగ్)ని ప్రవేశపెట్టిన విషయం వాస్తవమేనా?

ఆ) కొంతమంది ఎపియస్ఆర్‌టిసి అధికారులు ప్రైవేటు ఏజెంట్లతో కుమ్మక్కై, ఇ-బుకింగ్ పేరిట సీట్లను బ్లాకు చేసి, అధిక రేట్లకు విక్రయిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రవాణా శాఖా మంత్రి(శ్రీ శత్రుచర్ల విజయరామరాజు):**

అ) అవునండీ

ఆ) లేదండీ . ఇ-బుకింగ్(ఇంటర్నెట్ బుకింగు) సదుపాయంలో సాధారణ సీట్లను బ్లాకు చేసే సదుపాయం లేదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI P.SHANKER RAO: What are the guidelines given for internet bookings? How many bookings are being given? Is there any complaint received by the department so far?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : సార్, ఇంటర్‌నెట్ బుకింగ్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునే సదుపాయం ఈ సంవత్సరం మే 25 వ తేదీ నుంచి మొట్టమొదటిసారిగా ట్రయల్ బేసిస్ మీద ఇరవై రోజుల పాటు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు అమలు చేయడం జరిగింది. ట్రయల్ తర్వాత ఈ సమయాన్ని ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు అమలు చేయడం జరుగుతోంది. గౌరవ సభ్యులు కొన్ని అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అలాంటివేమీ లేవు. ఇ–బుకింగ్ ద్వారా అంటే ఇంటర్‌నెట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునే వ్యక్తి తన ఐడెంటిటీ కార్డును ప్రొడ్యూస్ చేయవలసి వుంటుంది. అలాగే సదరు టికెట్ మీద ప్రయాణం చేసే వ్యక్తి కూడా తన ఐడెంటిటీ కార్డును తీసుకరావలసి వుంటుంది. ఎవరి పేరు మీదైతే ఈ– బుకింగ్ క్రింద టికెట్ తీసుకుంటారో, ఆ వ్యక్తికి బదులు మరొక వ్యక్తి ప్రయాణం చేసినట్లయితే, అటువంటి ఫ్రాడ్‌ను చేసిన వారిమీద యాక్షన్ తీసుకుంటున్నాం . ఇంకొక విషయం ఏమంటే ఒక వ్యక్తి ఒక క్రెడిట్ కార్డు ద్వారా ఆరుకు మించి టికెట్లు తీసుకోవడానికి ఇందులో అవకాశం లేదు. ఈ పద్ధతి ప్రవేశపెట్టి ఇప్పటికే దాదాపుగా రెండు మాసాలైంది. ఇప్పటి వరకు ఎటువంటి కాంప్లెయింట్స్ రాలేదు.

## సాలూరు నియోజక వర్గంలోని గిరిజన గ్రామాలకు త్రాగునీరు

ప్రశ్న నెం.50(38)

శ్రీ పీడిక రాజన్నదొర(సాలూరు) – గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గిరిజన ప్రాంతాలకు రక్షిత త్రాగు నీటిని సమకూర్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

ఆ) అయితే, విజయనగరం జిల్లా, సాలూరు నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలకు రక్షిత త్రాగునీటి సరఫరా సౌకర్యాన్ని కల్పించాల్సిన అవసరం వుందని ప్రభుత్వం గుర్తించిందా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రి( శ్రీ పి. విశ్వరూప్) :**

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) రూ. 71.51 లక్షల అంచనా వ్యయంతో సాలూరు నియోజక వర్గంలో ఇప్పటి వరకు 27 పనులను మంజూరు చేయడమైనది. వాటిలో 9 పనులు పూర్తయ్యాయి. ఒక పని పురోగతిలో వుంది. మిగిలిన 17 పనులను ప్రారంభించవలసి వుంది.

ఉ.10.30

శ్రీ పి. రాజన్న దొర:అధ్యక్షా, మంత్రిగారు అన్ని ప్రశ్నలకు అవునని సమాధానం చెప్పినందుకు థాంక్స్. గిరిజన ప్రాంతం అంటేనే చల్లని గాలి, చక్కని వాతావరణం, పచ్చని వనాలతో అలరారుతూ సుందరంగా ఉంటుంది. కాని త్రాగునీరు మాత్రం లేదు. త్రాగునీరే అన్ని రోగాలకు మూల కారణము. అందుకే రక్షిత మంచినీరు అవసరం . అటవీ హక్కుల అమలుకు ముఖ్యమంత్రివర్యులు శ్రద్ధ తీసుకున్నారు. అడవులలో నివసిస్తున్న గిరిజనుల కోసం రక్షిత మంచినీరు కల్పించాలని కోరుతున్నాను. సాలూరు నియోజక వర్గంలో రక్షిత త్రాగునీరు సదుపాయం కలుగచేయుటకు ఏ స్కీమ్స్ మంజూరు చేస్తున్నారు? అవి ఎంత కాలంలో ఇస్తారు? అలాగే కొండ మీద ఉన్న గిరిజన గ్రామాలకు ఎటువంటి పథకాల ద్వారా రక్షిత త్రాగునీటి సదుపాయం కల్పిస్తారు?

శ్రీ పి. విశ్వరూపు: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మొత్తం 17,539 గిరిజన గ్రామాలు ఉన్నాయి. వాటిలో పూర్తి స్థాయి త్రాగునీరు ఉన్న గ్రామాలు 9,162, పాక్షిక త్రాగునీటి సౌకర్యం ఉన్న గ్రామాలు 7863 గ్రామాలు. 514 గిరిజన గ్రామాలలో పూర్తి స్థాయి రక్షిత మంచినీరు కల్పించాలి. అంతేకాక పాక్షిక త్రాగునీరు ఉన్న గ్రామాలను కూడా పూర్తి స్థాయిలో త్రాగునీరు కల్పించే విధంగా రాబోయే రెండు సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు నడుస్తున్నాయి. ఆ విధంగా ఎఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా 1011 గ్రామాలలో, రు.29.55 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టు ద్వారా 1978 గ్రామాలు కవర్ చేస్తూ , రు.242.75 కోట్లతో ఆ విధంగా 2989 గ్రామాలలో చేయాలని చూస్తున్నాము. రు.272.30 కోట్ల పనులు జరుగుతున్నాయి. అవన్నీ రాబోయే సంవత్సర కాలంలో పూర్తి అవుతాయి. రాజశేఖర్ రెడ్డిగారు రెండవ సారి ముఖ్యమంత్రి అయిన తరువాత మొట్టమొదట తూర్పుగోదావరి జిల్లాలోని ఏజన్సీ ప్రాంతమైన రంపచోడవరం పర్యటించారు. అక్కడున్న భూపతిపాలెం రిజర్వాయర్ ద్వారా ఎస్‌టి గ్రామాలకు త్రాగునీటిని అందివ్వాలని రు.8.75కోట్లతో ప్రాజెక్టు రూపకల్పన చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. రెండవ విడత ఆదిలాబాద్‌లోని ఆసిఫాబాద్ పర్యటించారు. ఆసిఫాబాద్ నియోజక వర్గంలోని కేరి మేరి, జహినూర్, సిర్‌పూర్, నానూరు మండలాల్లో కొమరం భీమ్ సాగునీటి ప్రాజెక్టు ద్వారా రు.68 కోట్లతో మంచినీటి కోసం ఒక పథకాన్ని రూపకల్పన చేయడం జరిగింది. దానికి కూడా ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేయడం జరిగింది. మూడవ విడత ములుగు ప్రాంతంలో రు.8 కోట్లతో ప్రాజెక్టు మంజూరు అయింది. దానికి వారు శంకుస్థాపన చేశారు. ఆ విధంగా ఒక నెల కాలంలో ముఖ్యమంత్రిగారు మూడు పథకాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సంవత్సరం రు.826 కోట్లతో వరల్డ్ బ్యాంక్ నిధులు మాకు శాంక్షన్ అయ్యాయి. దానిలో 400 గిరిజన హ్యాబిటేషన్సులో రక్షిత మంచినీరు ఇవ్వాలని చూస్తున్నాము. రంపచోడవరంలో పర్యటించినప్పుడు రాబోయే రెండు సంవత్సరాలలో ప్రతి ఎస్‌టి హ్యాబిటేషన్‌లో రక్షిత మంచినీటి పథకం ఇవ్వాలని ఆయన ఆదేశించడం జరిగింది. దాని ప్రకారం మా అధికారులు పనిచేస్తున్నారు. సర్వే పనులు పూర్తి అయిన వెంటనే రాబోయే రెండు సంవత్సరాలలో మంచినీరు ఇవ్వడం జరుగుతుంది.

సాలూరు గ్రామంలో రెండు సిపిడబ్ల్యులు పనిచేస్తున్నాయి. 390 ఎస్‌టి హ్యాబిటేషన్సులో 330 హ్యాబిటేషన్సు ఫుల్లీ కవర్డ్ ఉన్నాయి. మిగిలిన 60 గ్రామాలు కొండ ప్రాంతాలు. ఆ గ్రామాలలో ఏ పథకం స్యూటబుల్ అవుతుందో తెలుసుకోవడానికి అధికారులను హిల్ స్టేషన్సు పర్యటనకు పంపించాము. మా అధికారులు అక్కడున్న వాటర్ ప్రాజెక్టులను పరిశీలన చేసి ఆ పథకాలను ఇక్కడ అడాప్ట్ చేయాలని చూస్తున్నాము. ఆ విధంగా కొండ ప్రాంతాలకు రక్షిత మంచినీరు ఇవ్వడం జరుగుతుంది.

# జీరో అవర్

శ్రీ జి. మల్లేష్(బెల్లంపల్లి)ః అధ్యక్షా, మన రాష్ట్రంలో 22 జిల్లాల్లో అక్షర భారతి కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆ పథకం ద్వారా నిరక్షరాస్యులను అక్యరాస్యులుగా చేస్తున్నాము. ఒక ఆదిలాబాద్‌లో అమలు జరగడం లేదు. అది చాలా వెనుకబడిన జిల్లా. అక్షర క్రమంలో ముందున్నా అక్షరాస్యతలో 19 శాతం ఉంది. పట్టణాల్లో కూడా 19 శాతం మాత్రమే ఉంది. గ్రామీణ ప్రాంతాలలో అక్షర జ్ఞానం తక్కువ, మహిళలలో మరీ తక్కువ. ఈ సమస్యపై మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర మానవ వనరుల శాఖ వారు ఆదిలాబాద్ జిల్లాలో అక్షర భారతి కార్యక్రమాలు నిర్వహించడం భావ్యం . దానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.మాణిక్య వర ప్రసాదరావు ః గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. వారికి తగిన సమాధానం పంపిస్తాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి(అంబర్‌పేట)ః అధ్యక్షా, మన రాష్ట్రంలో 40 వేల మంది హోమ్‌గార్డ్స్ పోలీసు శాఖలో పని చేస్తున్నారు. పోలీసు స్టేషన్స్‌లో, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్స్‌లో, క్రైమ్ బ్రాంచ్‌లో, గ్రేహౌండ్స్‌లో, ఆర్‌టిసి, ఎయిర్‌పోర్ట్, ఎన్‌ఫోర్స్‌మెంట్, వుమెన్ ప్రొటెక్షన్ సెల్ మొదలైన చోట్ల మహిళలు, పురుషులు హోమ్‌గార్డ్స్‌గా పని చేస్తున్నారు. వారు రాత్రి, పగలు పోలీసులతో సమానంగా పని చేస్తున్నారు. వారికి రోజుకి రు.130లు మాత్రమే ఇస్తున్నారు. ఆదివారం సెలవు ఉండదు. మహిళలకు డెలివరీ సమయంలో సెలవు కూడా ఇవ్వరు. వారికి ఆరోగ్యం, పిల్లల స్కూలు ఫీజులు, ఇంటి కిరాయి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి బ్రతకలేని పరిస్థితిలో ఉన్నారు. జీతం సరిపోక వీళ్లు చాలా కష్టాలు పడుతున్నారు. విధి నిర్వహణలో అనేక మంది చనిపోయారు. ఈ ఫలక్‌నుమాలో ఐఎస్ఐ ఉగ్రవాదుల చేతిలో స్వామి అనే కానిస్టేబుల్ బలి అయ్యాడు. పోలీస్ కానిస్టేబుల్స్ సెలక్షన్స్‌లో వీరికి ప్రత్యేక పరీక్ష నిర్వహించి సీనియారిటీ ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఎస్ఎస్‌సి పాస్ అయిన వారికి, 40 సంవత్సరాలు వయస్సు నిండిన వారికి పోలీస్ కానిస్టేబుల్‌గా ప్రమోట్ చేయాలని కోరుతున్నాను. వారిని రెగ్యులరైజ్ చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. పిఎఫ్, ఇపిజిఎఫ్ లేదు. వారానికి ఒక రోజు సెలవు ఇవ్వాలి. డ్యూటీలో చనిపోతే ఎక్స్‌గ్రేషియా మిగతా పోలీసులతో సమానంగా ఇవ్వడం లేదు. మహిళా హోమ్ గార్డ్స్‌కు డెలివరీ సమయంలో 60 రోజులు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి. హోమ్‌గార్డ్స్‌ను పరిరక్షించడానికి సమగ్రమైన చట్టాన్ని తేవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి జె. గీతారెడ్డిః నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలిపి సమాధానం పంపిస్తాము.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లలో పనిచేసే దడువాయిలు కొన్ని సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో వారిని తీసివేసి కొంతమందిని నియమించడం జరుగుతుంది. కొన్ని సంవత్సరాలనుండి పని చేస్తున్న వారియొక్క వారసత్వంగా వారి పిల్లలను తీసుకోవాలని అడుగుతున్నారు. అనేక చోట్ల తీసుకున్నారు. అయినప్పటికీ ఉన్న వారికి లైసెన్సులు రెన్యువల్ చేయించుకోవడం లేదు. అందువల్ల వారిని వారసత్వంగా తీసుకోవడం లేదు. అందువల్ల వారి కుటుంబాలు చాలా ఇబ్బంది పడుతున్నారు. పని చేస్తున్న వారికి మాత్రమే లైసెన్సులు రెన్యువల్ చేయాలి.

ఉ 10.40

వాళ్ల కుటుంబం నుండి వాళ్లు పెద్దవాళ్లు అయితే ఎవరినో ఒకరిని ప్రత్యామ్నాయంగా తీసుకోవాలి. వాళ్లకు కనీస సౌకర్యాలు లేవు. వాళ్లకు మంచినీటి సౌకర్యాలు, డ్రెయినేజీ సౌకర్యాలు లేవు. చట్టపరంగా అయితే ఏమీ కూడా వర్తింపచేయడం లేదు. చాలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా మార్కెట్‌కి సంబంధించినటువంటి మినిష్టరు గారు ఒక ప్రత్యేకమైన మీటింగ్ ఏర్పాటుచేసి వాళ్ల సమస్యల పరిష్కారం చేసేలా, వాళ్లకు న్యాయం జరిగేటట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను, వారికి సంబంధిత మంత్రి ద్వారా ఆన్సర్ పంపించడం జరుగుతుంది.

డా యన్. జయప్రకాష్ నారాయణ్(కూకట్‌పల్లి): అధ్యక్షా, రాష్ట్రంలో గత పదిహేనేళ్లుగా వందలాది ప్రయివేటు కళాశాలలు వచ్చాయి. వృత్తి కళాశాలలు. ఇప్పుడు బహుశా ఇంజనీరింగ్ కళాశాలలు 600 దాటి వుండవచ్చు. రోజా సంఖ్య మారుతుంది. దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు ప్రయివేటు కళాశాలల్లో ప్రవేశం పొందుతున్నారు. ప్రయివేటు వైద్య కళాశాలలు రాష్ట్రం మొత్తంలో 17 వున్నాయని చెబుతున్నారు. 2,050 సీట్లు దానిలో వున్నాయి. వీటిలో మేనేజ్‌మెంట్ కోటా. ప్రభుత్వ కళాశాలల్లో అందరికీ కూడా మెరిట్ ప్రకారం ప్రవేశం ఇస్తూ వుంటే, రిజర్వేషన్ మెరిట్ ప్రకారం వీటిలో ఏ,బి,సి క్యాటగిరీలు పెట్టారు. మేనేజ్‌మెంట్ కోటా ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ముప్పయి శాతం, ప్రయివేటు వైద్య కళాశాలల్లో నలభై శాతం వుంది. సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. మేనేజ్‌మెంట్ కోటా అంటే సీట్లు అమ్ముకోవడం కాదు. మళ్లీ మెరిట్ ప్రకారం ఎక్కువ ఫీజు కట్టి దానిలో చేర్చుకొని మీరు మామూలు ఫీజుల ప్రకారం కాదని అంటారు. ఎక్కువగా పెట్టుబడి వుంది కాబట్టి ఫీజు ఎక్కువ. ప్రభుత్వం నిర్ధారించిన మేరకు మేనేజ్‌మెంట్ కోటాలో కూడా మీరు చేర్చుకోవచ్చు అని చెప్పారు తప్ప మీరు ఈ పేరుతో విద్యను వ్యాపార వస్తువుగా చేసుకొని కోట్ల రూపాయలు సంపాదించుకోమని కాదు. ఈవేళ రాష్ట్రంలో 50 వేల పైచిలుకు ఇంజనీరింగ్ సీట్లు వున్నాయి. ప్రతి సంవత్సరమూ మేనేజ్‌మెంట్ కోటాలో ఫిలప్ అవుతున్నాయి. దానిలో కాస్త గిరాకీ వున్నటువంటి కాలేజీలలో పది నుండి పన్నెండు లక్షల రూపాయలు మన రాష్ట్రంలో క్యాపిటేషన్ ఫీజు క్రింద తీసుకుంటున్నారు. ఇది రాష్ట్రం మొత్తంలో కఠోరమైన వాస్తవం. ఇక వైద్య కళాశాలల సీట్లు. గౌరవ ముఖ్యమంత్రి గారు వృత్తిరీత్యా వైద్యుడు, నేనూ వైద్యుడినే. ఈవేళ 40 లక్షల నుండి 50 లక్షల రూపాయలు, కొన్ని కళాశాలల్లో 75 లక్షల రూపాయలు యంబిబియస్., సీటు కోసం మేనేజ్‌మెంట్ కోటాలో తీసుకుంటున్నారు ఏ మాత్రం మెరిట్‌తో సంబంధం లేకుండా. అలాగే పోస్టు గ్రాడ్యుయేషన్ అయినటువంటి సూపర్ స్పెషాలిటీలలో ప్రభుత్వం 7 లక్షల ఫీజు పెడితే కోటి రూపాయలు తీసుకుంటున్నారు. అండర్ గ్రాడ్యుయేషన్‌లో 4 లక్షల రూపాయల ఫీజు పెడితే ఈ కాలేజీలో 40 నుండి 50 లక్షల రూపాయలు తీసుకుంటున్నారు. ఇది దారుణమైనటువంటిది. ఈ రాష్ట్రంలో విద్యను పూర్తిగా వ్యాపారం చేసేశారు. సుప్రీం కోర్టు తీర్పును ఉల్లంఘిస్తున్నారు. దయచేసి తమిళనాడులో తీసుకున్న రీతిన ప్రభుత్వం తీసుకోవాలి. తమిళనాడులో ఈ ప్రయివేటు కళాశాలలు అన్నీ కూడా దేశవ్యాప్తంగా కన్సార్టియంగా చేశారు. దానిలో ట్రాన్స్‌పరెంట్‌గా ఒక పద్ధతి పెట్టి అడ్మిట్ చేసుకొని ఈ క్యాపిటేషన్ ఫీజు లేకుండా చేశారు. కళాశాలలు నడపడం చాలా కష్టమైతే ఇంకొక లక్ష ఫీజు పెట్టండి. నిజంగా ఖర్చులు ఎక్కువగా వుండి ఈ రూపంలో ఆదాయం తక్కువగా వస్తే పారదర్శకంగా ఇంకొక లక్ష రూపాయల ఫీజు పెంచండి. విద్యను అమ్ముకోవడం కోసం సీటును 40,50 లక్షల రూపాయలు, అలాగే ఇంజనీరింగ్ కళాశాలల్లో 12 లక్షల రూపాయలకు అమ్ముకోవడం అనే దానికి కనుక మనం అనుమతి ఇచ్చినట్లయితే ఈ రాష్ట్రంలో బిడ్డలకు

న్యాయం జరగదు, ప్రభుత్వం మీద విశ్వాసం పోతుంది. దయచేసి ప్రభుత్వం దీనిని ఏదో మొక్కుబడిగా కాకుండా తీవ్రంగా తీసుకోండి. అడ్మిషన్స్ సమయం ఇది. వెంటనే సుప్రీం కోర్టు తీర్పును, ప్రభుత్వ విధానాన్ని అమలుచేసే పద్ధతి చేయండి. ఏఏసిపి వాళ్లు ప్రకటన చేశారు, కానీ ఆ ప్రకటన కాగితం మీదే వుంది. తమిళనాడులో రీతిన ఒక కన్సార్టియం ఏర్పాటుచేసి, విధిగా అమలయ్యేలా ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది, సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాము. It is a very serious issue అని చెప్పి కూడా నేను మీతో ఏకీభవిస్తున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (రాయదుర్గ్): అధ్యక్షా, కరువుకు అనంతపురం నిర్వచనం అయితే అందులో రాయదుర్గం నియోజక వర్గంలో కరవు తాండవిస్తుంది. ప్రత్యేకించి కెనైకల్లు మరియు గుబ్బునహోల్ మండలాలలోని చాలా గ్రామాలు ఎడారిలాగా అవుతున్నాయి. అక్కడ దానిని తట్టుకొనేందుకు అపర భగీరథుడు అయినటువంటి ముఖ్యమంత్రి గారు ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభం చేయడం జరిగింది. కొన్ని పూర్తయ్యాయి, ఇంకొన్ని ఇంకా కావలసి వుంది. కొన్ని పూర్తి అయినటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, కొన్ని చిన్న చిన్న సమస్యలతో పూర్తి అయ్యి కమీషన్ అయిన తరువాత కాంట్రాక్టర్లకు మరియు అధికారులకు వచ్చిన టరమ్స్ అండ్ కండిషన్స్‌లోని లొసుగులతో అవి నిరుపయోగంగా పడి వున్నాయి. ప్రత్యేకించి కెనైకల్లు మండలంలోని కళయకుర్తి గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వందలాది ఎకరాలకు స్కీం ప్రారంభం చేశారు కానీ ఇప్పుడు అవి పనిచేయడం లేదు. ఎంతోమంది రైతులు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు వుండికూడా వాడుకోలేక వారి భూములను బీడు పెట్టవలసిన పరిస్థితి వుంది. కాబట్టి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ప్రారంభం అయిన తరువాత చిన్న చిన్న చిక్కులతో ఏవైతే నిరుపయోగంగా వున్నాయో అలాంటి వాటికి తక్షణ చర్యలు తీసుకొని మళ్లీ వాటిని పునఃప్రారంభించాలని చెప్పి గౌరవ మంత్రివర్యులను కోరుకుంటున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి పంపించడం జరుగుతుంది.

శ్రీమతి పి.యం. కమలమ్మ : అధ్యక్షా, ఆకాశంలో సగ భాగం స్త్రీలు అన్న నానుడి వుంది.

మిస్టర్ స్పీకర్ : మీరు డ్రింకింగ్ వాటర్ గురించి మాట్లాడతామని అన్నారు.

శ్రీమతి పి.యం. కమలమ్మ (బద్వేలు): అవును అధ్యక్షా, ప్రపథమంగా మాట్లాడుతున్నాను కనుక కొన్ని ఫార్మాలిటీస్. ఇందులో భాగంగా గౌరవనీయులైనటువంటి ముఖ్యమంత్రిగారు ఆ నానుడిని గౌరవించి అనేక మంది స్త్రీలకు క్రొత్తగా అవకాశం ఇచ్చి అటు మంత్రివర్గంలోను, ఇటు శాసనసభలోనూ మెంబర్స్‌గా మాలాంటి క్రొత్త వారికి, ఏ మాత్రం అనుభవం లేని మాలాంటి వారికి అవకాశం ఇచ్చి శాసనసభలో ప్రవేశాన్ని కల్పించినటువంటి ముఖ్యమంత్రి గారికి, అలాగే ప్రపథమంగా ఈ శాసన సభలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చి స్పీకరు అయినటువంటి మీకు నా హృదయపూర్వక నమస్కారాలు. 2004వ సంవత్సరానికి పూర్వమే మా బద్వేల్ నియోజక వర్గం ఎంతో వెనుకబడి వున్న ప్రాంతంగా, ఎడారి లాంటి ప్రాంతముగా వుంది. అయితే

2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి అయినటువంటి వై.యస్. రాజశేఖరరెడ్డి గారు జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులను ప్రారంభించినటువంటి నేపథ్యంలో, ఆ క్రమంలోనే మా బద్వేల్ నియోజక వర్గములో బ్రహ్మసాగర్ ప్రాజెక్టుకు కావలసినటువంటి నీటిని సరఫరా చేసే విషయంలో కూడా ఎంతో శ్రద్ధ తీసుకొన్నారు. 27.09.2006న శ్రీమతి సోనియా గాంధీ గారు బ్రహ్మసాగర్ ప్రాజెక్టును ప్రారంభించారు.

మిస్టర్ స్పీకర్ : మీకు ప్రభుత్వం నుండి ఏమి కావాలి?

శ్రీమతి పి.యం. కమలమ్మ : ఈ బ్రహ్మసాగర్ ప్రాజెక్టు నుండి చుట్టూ వున్న మండలాలు అనగా బద్వేల్, గోపవరం మొదలైన చుట్టూ వున్న నాలుగు మండలాలకు మంచినీటి సౌకర్యం లేదు. బ్రహ్మసాగర్ ప్రాజెక్టును దాదాపు 45 వేల కోట్ల రూపాయలతో ప్రారంభించడమైనది. దీనికిగాను పది కోట్ల రూపాయలు మంజూరు అయ్యి పని కొనసాగుతుంది. అయితే ఈ పని పూర్తికావడానికి ఇంకా 35 కోట్ల రూపాయలు అవసరం. ఈ నేపథ్యంలో 35 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లయితే నాలుగు మండలాలలో వున్న వారి దాహార్తి తీర్చుకోడానికి ఎంతో అవకాశం వుంటుందని ఈ సభాముఖంగా సంబంధిత మంత్రిగారిని మీద్వారా కోరుతూ విరమించుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : 45 కోట్లు, 35 కోట్లు. 45వేల కోట్లు కాదు.

శ్రీమతి పి.యం. కమలమ్మ : క్షమించండి.

శ్రీ పి. విశ్వరూప్ : గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తొందరలోనే సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ బి. శివప్రసాదరెడ్డి (దర్శి): అధ్యక్షా, ఇది దర్శి నియోజకవర్గం యొక్క ప్రజల మంచినీటి సమస్య. మా నియోజక వర్గంలోని దొనకొండ, కురిచేడు రెండు మండలాలు బాగా వెనుకబడి వున్నాయి. అవి జనసంచారం తిరుగుతున్న ఎడారులలాగా భావించవచ్చు. ఎందుకంటే మా ప్రాంతములో సాగర్ నీటి జలాలు లేవు. రాజశేఖర రెడ్డి గారి దయ వలన పోయిన 5 సంవత్సరాలుగా తినడానికి తిండి, వుండడానికి గూడు వచ్చింది కానీ మంచినీటి సమస్య గురించి బాగా ఇబ్బందిగా వుంది. ఎందుకంటే అంతకు ముందు నెదర్లాండ్ ఎయిడెడ్ ప్రాజెక్టు క్రింద 25 సంవత్సరాల క్రితం ప్రాజెక్టు ఒకటి పెట్టారు. 25 సంవత్సరాల క్రితం అప్పటి జీవన ప్రమాణాలను బట్టి, జనాభాను చూసి అప్పుడు స్కీంను శాంక్షన్ చేయడం జరిగింది. కానీ ఇప్పుడు జనాభా పెరిగింది. ఆ స్టోరేజ్ ట్యాంక్స్ గానీ, వాటర్ బెడ్స్ గానీ, ఫిల్టర్ బెడ్స్ గానీ అన్నీ మూలన పడివున్నాయి.
ఉ. 10.50

15, 25 రోజులకు కాని ఎన్.ఎస్.పి వాటర్ వచ్చే పరిస్థితి లేదు కాబట్టి దర్శి నియోజకవర్గంలోని కురిచేడు, దొనకొండ ప్రాంతాలకు సంబంధించి రివైజ్డ్ స్కీమ్‌ని తయారుచేయించి మా నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీరుస్తారని ఆశిస్తున్నాను. 20 సంవత్సరాల క్రితం పైప్‌లైన్స్ వేశారు. అవి ఆర్.సి.సి పైప్ లైన్స్ కాబట్టి

కొత్త పైప్ లైన్స్ శాంక్షన్ చేయించి, మా నియోజకవర్గం వరకూ ముప్పై, నలభై కోట్ల రూపాయలు శాంక్షన్ చేయిస్తే మా నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చుకుంటామని సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పి. విశ్వరూప్: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా తొందరలోనే తీసుకున్న చర్యలను గురించి వారికి తెలియజేస్తాము.

శ్రీ సిహెచ్. రమేష్(వేములవాడ): అధ్యక్షా, మొట్టమొదటిసారిగా మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వేములవాడ పుణ్యక్షేత్ర పట్టణం. ఇక్కడ నలభై వేల మంది జనాభా ఉన్నారు. ప్రతిరోజు ముప్పైవేల మంది జనం ఇక్కడికి వస్తుంటారు. సోమవారమైతే లక్ష మంది ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోడానికి వస్తుంటారు. కాబట్టి ఇక్కడున్నటువంటి పుణ్యక్షేత్రానికి అవసరమైన వసతులకు కాంప్రిహెన్సీవ్‌గా ప్రత్యేక ప్యాకేజ్ ఇస్తేనే అవి పూర్తవుతాయని అక్కడున్నటువంటి మేము, ఇతర పార్టీల వారు ఈ యొక్క అభిలాషకు రావడం జరిగింది. ఈ యొక్క బేసిక్ అమినిటీస్ గురించి ప్రత్యేక ప్రశ్నను వేయడం జరిగింది. యాభై కోట్ల రూపాయల ప్రత్యేక నిధి ఉన్నట్లయితే మూడు సంవత్సరాల కాలంలో అక్కడున్నటువంటి కీలకమైన సమస్యల పరిష్కారానికి మనం కృషి చేసిన వారమవుతామని తెలియజెస్తున్నాను. వేములవాడ పట్టణాన్ని మున్సిపాలిటీగా చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. దానిని వెంటనే మున్సిపాలిటీగా చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మానేరు డ్యామ్ నుండి వచ్చే నీటిని ఒకటిన్నర సంవత్సరం కాలం నుండి ఆపేస్తున్నారు. దానికి సరైన నిధులు లేవు. శానిటేషన్, డ్రైనేజ్ సిస్టమ్ కొరకు పది కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. వంద పడకల ఆసుపత్రి, రోడ్ వైడెనింగ్ ప్రొగ్రామ్స్ ఇవన్నీ ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: జీరో అవర్ అంటే ఒక్క సమస్య గురించి చెప్పాలి. మీరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలన్నీ చెబుతున్నారు. ఒక్క ప్రధాన సమస్య గురించి మీరు చెబితే ఆ డిపార్ట్‌మెంట్ వారు మీకు సమాధానాన్ని తెలియజేస్తారు. నాలుగైదు డిపార్ట్‌మెంట్స్ గురించి ప్రస్తావిస్తే మీకు ఆన్సర్ రావడం కష్టం. ఓ.కే. But, today I will allow you and from tomorrow onwards kindly concentrate on one issue.

శ్రీ సిహెచ్. రమేష్: మా సమస్యలేమిటంటే, .....

MR. SPEAKER: You please come in a different form. I will allow you.

శ్రీ సిహెచ్. రమేష్: ఒక ప్రత్యేకమైన పట్టణం ఇది. ప్రభుత్వ పథకాల ద్వారా ఇక్కడ సమస్యలు తీరవు. కుడి చెయ్యి ఏమి చేస్తుందో ఎడమ చెయ్యికి తెలియకపోతే ఎట్లా? కొన్ని పనులు జరుగుతున్నాయి. ఒక్క వారం రోజులలోనే రెండు లక్షల యాభై వేల మంది ఈ పట్టణానికి వస్తున్నారు. గౌరవ మంత్రి గారు ఇక్కడే ఉన్నారు. వారికి కూడా నేను చెప్పాను. వారికి కూడా తెలుసు. ఒక ప్రత్యేకమైన సమస్య ఉంది సార్. యాభై కోట్ల రూపాయల ప్యాకేజ్ ఇవ్వాలని కోరుతున్నాను. రోడ్ వైడెనింగ్ ప్రోగ్రామ్‌కి తొమ్మిది కోట్ల రూపాయల కాంపెన్సేషన్ అవసరం ఉంది. ఆ డబ్బు ఇస్తే తప్పకుండా రోడ్ వైడెనింగ్ కార్యక్రమాలు చేయవచ్చు. వంద పడకల ఆసుపత్రి కూడా ఉంది. ఇవన్నీ కార్యక్రమాలను చేయడానికి అటు ప్రభుత్వం ఇటు ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ రెండింటినీ సమన్వయం చేయడానికి గౌరవముఖ్యమంత్రి గారు చొరవ తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రశ్నను వేయడం జరిగింది. ఈ సమస్య పరిష్కారం కొరకు ఖచ్చితంగా ప్రభుత్వం స్పందించాలని హృదయపూర్వకంగా తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా అన్ని డిపార్ట్‌మెంట్ల వారితో మాట్లాడి సమాధానం పంపిస్తాను.

శ్రీ ఏ. బ్రహ్మణయ్య (అవనిగడ్డ): అధ్యక్షా, నేను మాట్లాడే విషయం అటవీశాఖ మంత్రిగారికి సంబంధించింది. అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంక పరిధిలో ఉంది. నాచుకుంట, బ్రహ్మయ్యగారి మూల, జింకపాలం మొదలైన గ్రామాలలోని ప్రజలు సుమారుగా 1600 ఎకరాలు అటవీశాఖకు సంబంధించిన భూములలో గత నలభై అయిదు సంవత్సరాల నుండి వరి పంట సాగు చేసుకుంటున్నారు. కాని, గత సంవత్సరం నుండి అటవీశాఖ వారు ఆ భూములలో, ఆ గ్రామాల పరిధిలో ఉన్న రైతులకు వరి పండించుకునే అవకాశం లేకుండా చేస్తున్నారు. ఆ గ్రామాలకు మూడు వైపుల కృష్ణానది మరొక వైపు సముద్రం ఉంది. వాళ్లకి వరి పంట పండించే అవకాశం తప్ప మరొక జీవనోపాధి లేదు. అందువల్ల ఆ భూములను సాగుచేసుకునే అవకాశం వారికి కల్పించాలని ప్రభుత్వం వారిని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా సంబంధింత మంత్రికి తెలియపరచి సమాధానాలు పంపిస్తాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (నగరి): సార్, ఈ పద్ధతిని మానేయమనండి సార్. సభ్యులు రెయిజ్ చేసిన అంశాలపై గవర్నమెంట్‌కి పంపించి ఆన్సర్ తెప్పిస్తే చాలు. ప్రతి మంత్రి లేచి నోట్ చేసుకున్నాని చెప్పడం మానేయమనండి సార్.

MR. SPEAKER: But the thing is, బేసిక్‌గా, మీరు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం నోట్ చేసుకుంటుంది అని చెప్పడానికి వాళ్లు లేచి చెబుతారు. లేదంటే, మా క్వశ్చన్‌ని ఎవరు వింటున్నారనే డౌట్ మీకు వస్తుంది. కాబట్టి, that is the procedure we are following.

శ్రీ ఇ. అనీల్‌కుమార్(బాల్కొండ) : అధ్యక్షా, ఈ శాసనసభలో మొట్టమొదటిసారి నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నా బాల్కొండ నియోజకవర్గంలో ప్రధానంగా గల్ఫ్ బాధితులు ఎక్కువ మంది ఉన్నారు. గల్ఫ్‌కి ప్రజలు ఎందుకు వెళ్తున్నారో మనకి తెలుసు. వారు ఉపాధి అవకాశాలు లేక వెళ్తున్నారు. ఆ ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా అని అడుతున్నాను. బాల్కొండ నియోజకవర్గానికి సంబంధించి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉంది. ఎస్.ఆర్.ఎస్.పిలోకి వరద నీరు చేరినప్పుడు, లక్షల మంది సందర్శకులు దానిని చూడడానికి వస్తారు. దానిని టూరిజం స్పాట్ లాగ తయారుచేసి అక్కడ రిసార్ట్స్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది, దాని వల్ల ఉపాధిఅవకాశాలు అకల్పించినవారమవుతాము. We can create direct and indirect employment. So, I was wondering as to whether the government has taken any measure to create direct or indirect employment, realizing its potential. Sir, time and again I have been asked by my constituents with regard to this and it is very difficult for me to answer to them. Therefore Sir, I would like to draw the attention of the Government through you, to kindly respond to my request positively.

Dr.J.Geetha Reddy: Sir, I will certainly get it examined and respond positively to the Hon'ble Member's request.

శ్రీ కె. విద్యాసాగర్ రావు(కోరట్ల): అధ్యక్షా, మొట్టమొదటిసారిగా సభలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. కరీంనగర్ జిల్లా కోరుట్ల నియాజకవర్గంలో వెటర్నరీ కాలేజి ఒకటి సంవత్సరం క్రింద మంజూరు కాబడింది. ఆ కాలేజీ ప్రైవేట్ బిల్డింగ్‌లో నడపబడుతుంది. విద్యార్థులు కూడా ఆ కాలేజీలో జాయిన్ అయ్యారు. మా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అక్కడ కాలేజీని మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. కాలేజీ భవనాన్ని నిర్మించనందుకు, ప్రైవేట్ బిల్డింగ్‌లో వసతి సరిపోనందుకు ఆ భవనాన్ని వెకేట్ చేయమని చెప్పడం జరిగింది. ఈ కాలేజికి బిల్డింగ్ శాంక్షన్‌తోబాటు ఇతర కాలేజీలకు శాంక్షన్స్ చేశారు. వాటి నిర్మాణాలు శాంక్షన్ అయ్యాయి. ఈ కాలేజి నిర్మాణం శాంక్షన్ కాలేదు. ఈ కాలేజీలో లెక్చరర్లు లేరు, స్టాఫ్ కూడా లేరు. కాలేజీ నత్తనడకన నడుస్తుంది. ఈ పక్కా భవనాల నిర్మాణాన్ని ఎప్పుడు మొదలుపెడతారో ఖచ్చితంగా టైం చెప్పాలని, స్టాఫ్‌ని కూడా ఎప్పటివరకూ ఇస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ డి.మాణిక్యవరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి తగిన సమాధానం పంపించడం జరుగుతుంది.

ఉ.11:00

جناب سید احمد پاشاہ قادری: جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو اس بات پر توجہ دلانا چاہتا ہوں کہ حیدرآباد میں جو وائن شاپس قائم کئے گئے ہے وہ انتہائی نامناسب مقامات پر قائم ہے کیوں کہ اس کی پالیسی ہے اور اس کے رولس ہے کہ تعلیمی ادارے، عدالتیں، دواخانے اور مذہبی مقامات سے دور یہ وائن شاپ اجاد کئے جائے۔ لیکن آج حیدرآباد میں خصوصاً پرانے شہر میں اس بات کو نظر انداز کیا گیا اور پتھر گھٹی کے مسجد کے باز وایک وائن شاپ چل رہا ہے۔ ہائی کورٹ سی ٹی کالج کے نذدیک ایک وائن شاپ ہے چارمنار بس سٹانڈ کے پاس کالج ہے اسکول اور مدارس ہے اس کے پاس وائن شاپ ہے۔ اور یہ وائن شاپ کی اجازت لینے کے بعد یہ لوگوں کو وہی پر بیٹھا کر پیلاتے ہے اور وہاں سے دنیا بھر کے پروبلم پیدا ہوتے ہے۔ اس سے پہلے بھی ہم نے توجہ دلائی کہ ایکسائز ڈیپارٹمنٹ ان پالیسیوں کو سامنے رکھکر وائن شاپ کی اجازت دے کہ مذہبی مقامات، عدالتیں، تعلیمی ادارے اور اسکولوں کے قریب اور مذہبی مقامات کے قریب وائن شاپ قائم نہیں کیا جا سکتا۔ میں چاہتا ہوں کہ محکمہ آبکاری کے لوگ یہ اجازتیں منسوخ کرکے ایک مکمل طور پر اور واضح طور پر یہ پالیسی پر عمل کرے اور تمام مذہبی مقامات پر بدنظمی ہو رہی ہے اور پیکے یہ لوگ جھگڑے کرتے اور لڑتے ہے اور حکومت کا کام ہے کہ وہ اس پر سیریئس نوٹ لے اور یہ پالیسی کے اوپر عمل کرے، مذہبی مقامات کا تحفظ کرے چاہے وہ مسجد ہو، گرجا ہو، مندر ہو اور کچھ بھی ہو۔ یہاں پر دیکھنے کو آتا ہے کہ مندروں اور مسجدوں کے قریب وائن شاپ کی اجازت دیتے ہے اور لوگ وہی پیتیں ہے۔ اور بے حرمتی ہوتی ہے جھگڑے ہوتے ہے۔ اور ہائی کورٹ کے روڈ پر ایک وائن شاپ قائم کیا گیا ہے۔ اگر یہ اکسائز کے لوگ اس کی خلاف ورزی کرینگے تو عوام کیا کرینگی۔ اکسائز کے لوگوں سے میرا مطالبہ ہے کہ وائن شاپ کی اس اجازت ناموں کو منسوخ کرے تا کہ تعلیمی اداروں کا، کالیجوں کا نظم، مذہبی مقامات کی حرمت برقرار رہ سکے۔ میرا سب ہی سے مطالبہ ہے کے صرف حیدرآباد نہیں بلکہ تمام آندھراپردیش میں جہاں مذہبی مقامات اور تعلیمی ادارے ہے وائن شاپ کے اجازتوں کو منسوخ کیا جائے اور اس پر عمل سختی سے کیا جائے۔ شکریہ۔

శ్రీ మహమ్మద్ అహమదుల్లా సయ్యద్: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియపరచి సమాధానము తెలియజేస్తాము.

Mr.SPEAKER: Now the House is adjourned for Tea-Bfreak 15 minutes

(The House then adjourned at 11-02 AM for TEa-Break for 15 minutes)

(The House re-assembled at 11.29 AM with the Hon'ble Deputy Speaker in the Chair)

MR. DEPUTY SPEAKER: I hope all the Members will cooperate. We have a number of Members to speak. Now Sri Revanth Reddy from TDP on the Budget.

SRI VIRASAT RASOOL KHAN: Immediately after Tea Break, Hon'ble Minister for Home will have to give a Statement. I will speak two minutes on that.

MR. DEPUTY SPEAKER: Hon'ble Minister is ready. She has already prepared the Statement. She is just verifying it. She gets back.

(INTERRUPTIONS)

ఉ. 11.30

(INTERRUPTIONS FROM MEMBERS, AIMIM PARTY)

## సభా కార్యక్రమము
## (హోం శాఖామంత్రి స్టేట్‌మెంట్ చేయాలని కోరుతూ)

SRI VIRASAT RASOOL KHAN(Nampally): Let the Home Minister make a Statement Sir.

MR.DEPUTY SPEAKER: Hon'ble Minister is already prepared. I will just check the Statement. I have intimated to you. The Government is ready. Let me just go through the document. I will let you know. I will give you opportunity. Please sit down.

(INTERRUPTIONS CONTINUED)

I said I will accommodate your request. Please sit down. The Minister will make a Statement today.

SRI VIRASAT RASOOL KHAN: From the last three days, we have been requesting the Hon'ble Speaker and the Hon'ble Speaker has been assuring that he will ask the Home Minister to make a Statement. Today when we wanted to raise the issue, the Hon'ble Speaker has given an assurance and said that immediately after the tea break, the Hon'ble Minister for Home will make a Statement and as an MLA of the area, I will be given an opportunity to speak for two minutes. Today is Friday. We have to go mosque to offer prayers.

MR. DEPUTY SPEAKER : We are not deviating much. You first listen to me. I will give you an opportunity. You please sit down.

(INTERRUPTIONS FURTHER CONTINUED)

You please listen. You are a senior legislator. I will give you opportunity well before your prayer time. You please sit down. I will give you an opportunity. I am saying that the Government is ready with the Statement.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): For the last three days, we have been requesting. Yesterday, when we wanted to raise the matter, you asked us to wait. Today also when we wanted to raise the issue in the zero hour, the Hon'ble Speaker has given an assurance and stated that immediately after

the zero hour, a Statement will be made the Home Minister. Now again, you are asking us to wait. How long we have to wait Sir? What is this?

MR.DEPUTY SPEAKER: Owaisi Sahab, please listen to me.

SRI AKBARUDDIN OWAISI: For the last three days, I have been listening to the Chair only. What is wrong in placing a Statement Sir. That boy is seriously injured. The police have beaten him black and blue. They shifted him to a place where there was communal tension. Sir, when we wanted to raise the matter in the zero hour, the Hon'ble Speaker said that immediately after tea break, a Statement will be made by the Minister for Home. And now you are deviating.

MR.DEPUTY SPEAKER: Yes, Minister for Home will now make a Statement.

## వివరణ

## (హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అఫ్జల్‌సాగర్ వద్ద జరిగిన హి ంసాత్మక సంఘటన గురించి హోంశాఖా మంత్రి గారి వివరణ)

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, 28/29 వ తేదీ నాటి రాత్రి హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అఫ్జల్‌సాగర్ వద్ద జరిగిన సంఘటన యొక్క వివరాలు. 28/29.07.2009 నాటి రాత్రి సుమారు మూడు గంటలకు నటరాజ్ నగర్ నివాసి షేక్ యూసుఫ్, 24 సంవత్సరాలు, తన మోటార్ సైకిల్ మీద పెద్దమ్మ ఖతీజా బేగం ఇంటికి అఫ్జల్ సాగర్ వచ్చాడు. ఆ సమయంలో, ఆ పెద్దమ్మ వాళ్ల ఇంటి అరుగు మీద ఐదారుగురు మద్యం తాగుతూ వున్నారు. షేక్ యూసుఫ్ వాళ్లను అక్కడ నుంచి వెళ్లమని చెప్పగా, ఆ విషయంలో గట్టిగా అరుచుకున్నారు. ఇంతలో షేక్ యూసుఫ్ యొక్క పెద్దనాన్న, షేక్ అబ్దుల్ వాహెద్ హ్యాండీకాప్డ్ పర్సన్, చేతిని ఆనించుకునే కర్ర సాయంతో ఇంటి నుంచి బయటకు వచ్చారు. మంగూరు బస్తీకి చెందిన మద్యం త్రాగుతున్న ఐదారుగురు అబ్దుల్ వాహెద్ యొక్క కర్రను లాక్కుని, షేక్ యూసుఫ్ యొక్క తలమీద, మూతి మీద, ఎడమ కాలి మీద కొట్టినారు. యూసుఫ్ అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరిగింది. ఇంతలో ఇరువర్గాల వైపు నుండి ముప్పై మంది చొప్పున అక్కడ గుమికూడటం జరిగింది. అదే సమయంలో ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకోవడం జరిగింది. దీంట్లో షేక్ యూసుఫ్ మోటార్ సైకిల్ ధ్వంసం చేయడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న హబీబ్‌నగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తేవడం జరిగింది. షేక్ యూసుఫ్‌ని మరియు గాయపడిన ఇతరులను ఉస్మానియా ఆసుపత్రికి తరిలించారు. షేక్ యూసుఫ్ అడ్మిట్ కాగా, మిగిలినవారు ఔట్ పేషెంట్‌గా డిస్‌ఛార్జ్ అయ్యారు. 29 వ రోజు ఉదయం ఐదు గంటల సమయంలో అప్పటి వరకు అసస్మారక స్థితిలో వున్న షేక్ యూసుఫ్ చనిపోయాడు. గౌరవ శాసన సభ్యులు పాషా ఖాద్రీ, చార్మినార్, అదే విధంగా శ్రీ విరాసత్ రసూల్ ఖాన్, నాంపల్లి ఎమ్మెల్యే గారు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. తదుపరి హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ ముందు ముద్దాయిలపై చర్య తీసుకోవాలని పది నిమిషాలు ధర్నా చేయడం జరిగింది. ఈ విషయమై షేక్ అబ్దుల్ కరీం అంటే షేక్ యూసుఫ్ సోదరుడు తనకిచ్చిన ఫిర్యాదుపై హబీబ్‌నగర్ పోలీసులు క్రైం నెంబర్. 185/2009, U/s 146,148, 302, 324 r/w 149 IPC మరియు 7 క్రిమినల్ లా అమెండ్‌మెంట్ యాక్టు క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు. ఈ కేసులో ముద్దాయిలు రమేష్

@ చింటూ, గురు, హీరా, సంతోష్, దీపక్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయిలు, ధరమ్, లక్ష్మణ్‌లను కూడా నిన్న అరెస్టు చేయడం జరిగింది. హబీబ్‌నగర్ మరియు టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు పికెట్ ఏర్పాటు చేయడం జరిగింది. అఫ్జల్ సాగర్ మరియు ఇతర సున్నితమైన ప్రాంతాల్లో కూడా పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులో వుందని గౌరవ సభకు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

MR. DEPUTY SPEAKER: After the Statement is made, I think we will not go into the discussion at all.

SRI VIRASAT RASOOL KHAN: I am an MLA of that area. I wanted to raise this matter during the Zero Hour. The Hon'ble Speaker said that immediately after the tea break, the Hon'ble Minister will make a Statement and after the Statement, I will be given an opportunity for two minutes. Hon'ble Speaker is telling one thing and the Deputy Speaker is telling another thing.

MR. DEPUTY SPEAKER: Normally, we do not have a round of discussion after the Statement.

(INTERRUPTIONS)

You have to hear Khan Sahab. Owaisi Sahab, you advise your Member. I cannot permit that.

SRI VIRASAT RASOOL KHAN: Why can't you permit Sir?

MR.DEPUTY SPEAKER: Yes, only for two minutes.

SRI VIRASAT RASOOL KHAN: The instigator, the planner, the peddler of this case is a liquor king by name, Nandu. He has not been arrested till date and 4-5 persons who have been arrested are being provided with biryani and gutka. The person who is responsible for this murder and for this conspiracy by name Nandu has not been arrested. When my Floor Leader and myself went to the Commissioner of Police and requested him to arrest Mr.Nandu, the Commissioner of Police asked the Deputy Commissioner of Police to examine. What is this Sir? Sheikh Yousuf, is only a 24 year old boy. His only mistake was that when Nandu was drinking before his house, he just told him as to why he is drinking. Immediately, he was brutally killed. His mother was injured and his brother was also injured.

Sir, one muslim boy by name Khusro was picked up by Sub Inspector and four constables who were completely drunk. They picked him up from Mallepalli and dumped him at Afzalsagar, a communally sensitive area. I request the Hon'ble Chief Minister to announce at least an ex-gratia of Rs. 10 lakh to the widow. She is only 18 years old and Sheikh Yousuf was the only earning Member and book a case against the concerned Sub Inspector.

ఉ.11.40

శ్రీమతి పి.సబిత : అధ్యక్షా, కేసు ఇన్వెస్టిగేషన్లో ఉంది. దానికి ఇంకా ఎవరైనా బాధ్యులైన వాళ్లు, ఇన్వెస్టిగేషన్లో తేలితే, తప్పకుండా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

MR.DEPUTY SPEAKER: We will take up the Budget Discussion. Yes, Revanth Reddy Garu.

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై ఐదవరోజు సాధారణ చర్చ

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి(కొండగల్): అధ్యక్షా, 2009-10 బడ్జెట్ మీద తెలుగుదేశం పార్టీ పక్షాన స్పందించే అవకాశం కలిగించిన మీకు నా కృతజ్ఞతలు. ఈ సందర్భంగా ఒక్క విషయం స్పష్టం చేయదలచుకున్నాను. రాజకీయమంటే, పెద్దఎత్తున డబ్బు, లేదా అధికారం కోసం ప్రాకులాడటం కోసం కాదు. ఇది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి సమగ్రాభివృద్ధికి సంబంధించిందని ప్రగాఢంగా విశ్వసించే వాళ్లలో నేను మొదటి వాడిని. అదేవిధంగా, సమగ్రాభివృద్ధి అంటే మెరుగైన సంక్షేమం, ఉత్తమ జీవన ప్రమాణాలను సమకూర్చడం, ఆకలితో అలమటించే ప్రతి పేదవాడి కడుపు నింపడం, ఇల్లులేని ప్రతి పేద వాడికి ఇంటి వసతిని కల్పించడం, పనిలేక దారిద్ర్యం అనుభవించే నిర్భాగ్యులకు ఉపాధిని కల్పించడం, ప్రతి విద్యార్థికి విద్యాబుద్దులు నేర్పించడం, ప్రజలందరికీ ఉన్నతమైన వైద్య సేవలు అందించి ఆరోగ్యంగా జీవించే అవకాశం కల్పించడం.

అధ్యక్షా, 2009కి ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో, రెండు విధాలుగా మనం పరిశీలించవచ్చు. 1) సంక్షేమ పథకాలు 2) అభివృద్ధి పథకాలు. సంక్షేమ పథకాల విషయానికొస్తే, ఈ ప్రభుత్వం చెబుతున్న సంక్షేమ పథకాలలో ప్రధానమైనవి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రోడ్లు, ఉపాధి హామీ పథకం, అభయ హస్తం, ఉచిత కరెంటు, రెండు రూపాయలకు కిలో బియ్యం, త్రాగునీటి పథకాలు. అదేవిధంగా, రెండవది, అభివృద్ధి పథకాలకు వస్తే, జలయజ్ఞం, ఎస్.ఇ.జెడ్లు, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు వంటి అనేక అంశాలను పరిశీలించి చర్చించి వాటిలో ఉన్న లోటుపాట్లను ఈ సభ ద్వారా సరిదిద్ది, ఈ రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది. ఈ రోజు ప్రభుత్వం చెబుతున్న సంక్షేమ పథకాలను ఒక్కసారి పరిశీలిద్దాం. ప్రభుత్వం మొదటి నుంచి చాలా గొప్ప సంక్షేమ పథకంగా చెప్పిన, ఇందిరమ్మ ఇళ్లకు వద్దాం. గత సంవత్సరం ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.5,850 కోట్ల నిధులను కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం కేవలం రూ.1800 కోట్లను మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ పథకం క్రింద ఇళ్లు కట్టుకునే పేద వాళ్ల బాధలను పట్టించుకున్నట్లు లేదు. ఈ పథకం క్రింద ప్రతి ఇంటికి కేటాయిస్తున్న నిధులు దాదాపుగా రూ.40 వేలు, అంటే అది సిమెంట్ లేక డబ్బు రూపంలో ఉండవచ్చు, రూ.32,500 50 బస్తాల సిమెంట్ అనేస్తే దాదాపు రూ.40 వేలు. కాని, ఈరోజ రాష్ట్రంలో ఎక్కడ చూసినా, ఏ గ్రామంలో చూసినా, ఇల్లు రాసేవాడికి కమీషన్, బిల్లు రాసేవాడికి కమీషన్ పోను A "పేద వాడికి మట్టి గోడల, నెత్తిమీద అప్పు, చేతిలో చిప్ప" మాత్రమే మిగులుతుంది, ఏ గ్రామాన్నైనా చూడండి. కాని, ఈ ప్రభుత్వం పేదవాళ్ల కష్టాలను ఈ బడ్జెట్లో పట్టించుకున్నట్లు లేదు. ఈ పేద వాళ్ల బడ్జెట్‌ను ఒక వేళ పట్టించుకొనుంటే, దీని విలువ తెలిసుండేది. కాని, పేదవాడు అప్పుజేసో సప్పుజేసో ఇల్లు కట్టుకుంటే, వాడు అప్పులతో కట్టుకున్న ఇంటి మీద మూడు నామాలు పెట్టి, దానిమీద ఇందిరమ్మ బొమ్మ వేసే దానిమీద చూపుతున్న చిత్తశుద్ధి, పెరుగుతున్న స్టీలు, సిమెంట్ ధరలను అదుపు చేయడంలో చూపడం లేదు. నష్టం జరుగుతున్న స్టీలు, సిమెంట్ ధరలు అడ్డగోలుగా పెరుగుతుంటే, ప్రభుత్వం వాటిని అదుపుచేసే ప్రయత్నం చేయలేదు. కాబట్టి, నేను ఒక్కటే అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం దాదాపుగా 75 లక్షల ఇళ్లను కడుతున్నమని చెబుతున్నది. 25 లక్షల ఇళ్లు పుర్తయినై, ఇంకా 50 లక్షల ఇళ్లను

పూర్తి చేయాలని చెబుతున్నారు. Already Indiramma Phase-I, Indiramma Phase-II, Indiramma Phase-III అన్ని అయిపోయినై, అవి పూర్తిచేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉన్నది. మరి ఏ రకంగా ఈ రూ.18 వందల కోట్లతో మిగిలిన 50 లక్షల ఇళ్లను పూర్తిచేస్తుందో, మంత్రిగారు ఈ బడ్జెట్ ద్వారా చెప్పుంటే, నిజంగా మంత్రిగారిని అభినందించి ఉండేవాళ్లం. మిగిలిన 50 లక్షల ఇళ్లు ఈ ప్రభుత్వం ఏ విధంగా పూర్తి చేస్తుందో, ఈ సభకు చెప్పాల్సిన బాధ్యత ఉన్నది.

(అంతరాయం)

ఇక పెన్షన్ల విషయానికొద్దాం. ఈ సంక్షేమ పథకంలో ముఖ్యమంత్రిగారు ఒక ఇష్టమైన పదం వాడుతుంటారు, శాట్యురేషన్... శాట్యురేషన్ అంటే అర్హత కలిగిన ప్రతి వాళ్లకు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది, ఇస్తమని చెబుతున్నారు. 65 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి వారికీ రూ.200 పెన్షన్, వికలాంగులకు రూ.500 పెన్షన్ ఇస్తామని ఈ ప్రభుత్వం చాలా గొప్పగా ప్రకటించుకున్నది. కాని...

(అధికార పక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం)

ఈరోజు రాష్ట్రంలో జనవరి తరువాత ......

(అధికార పక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం)

అధ్యక్షా, వాళ్లను కొంచెం అదుపులో పెట్టండి. ఈరోజు రాష్ట్రంలో ...

(అంతరాయం)

అధ్యక్షా, ప్రభుత్వంలో ఉన్న మంత్రులను చెప్పమనండి. శాట్యురేషన్ అని చెప్పారు. ఈరోజు గ్రామాలల్లో ఉన్న వాళ్లు పెన్షన్లకు అప్లై చేసినవారికి, జనవరి నుండి వికలాంగుల కోసం రూ.500 పెన్షన్ కోసం ప్రభుత్వానికి రికమండ్ చేసిన వారిలో ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదు. అదేవిధంగా, 65 సంవత్సరాలు నిండిన ఎవ్వరికి కూడా ఈరోజు పెన్షన్లు ఇవ్వడం లేదు. ఇది ప్రభుత్వ బాధ్యత కాదా అని అడుగుతున్నాను. ఈ రకంగా పేరుగొప్ప ఊరు దిబ్బలాంటి పథకాలను చెప్పి, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉన్నదా లేదా అని అడుగుతున్నాను?

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు తమకు అవకాశం ఇవ్వవలసినదిగా గౌరవ ఉప సభాపతిగారిని అభ్యర్థించసాగారు.)

అదేవిధంగా, ఉపాధి హామీ పథకం విషయానికొస్తే, నిరుపేదలను ఆదుకోవడం కోసం ఉపాధి హామీ పథకం తీసుకు వచ్చి, శ్రీమతి సోనియా గాంధీ గారు, శ్రీ మన్మోహన్ సింగ్ గార్లచే ఈ పథకం ప్రారంభించబడింది. కాని, ఈరోజు ఉపాధి హామీ పథకంలో అధ్యక్షా.....

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు తమకు అవకాశం ఇవ్వవలసినదిగా గౌరవ ఉప సభాపతిగారిని అభ్యర్థించసాగారు.)

MR.DEPUTY SPEAKER: Yes, Sridhar Babu Garu.

శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు: అధ్యక్షా, I appreciate the energy he has. ఈరోజు సంక్షేమం గురించి గాని, స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు దాటింది, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రతి వ్యవస్థలో, ఒక

ప్రాథమిక బాధ్యతతో, సమాజిక స్పృహతో ప్రవేశపెట్టిన శాట్యురేషన్ అనే కాన్సెప్టును కూడా హేళనచేయడం మంచిది కాదు. పేదరికంలో మునిగితేలుతున్న ఎంతోమంది పేదవారి గురించి we are trying to do something. Please, as an young Legislator గా చెబుతున్నాను. He is the first time Legislator. నేను కోరుతున్నాను. అప్పీల్ చేస్తున్నాను.

(అంతరాయం)

I am appealing to my young colleague, Please…

(అంతరాయం)

No, no, I am not disputing as to whatever he is saying, కాని, కన్‌స్ట్రక్టీవ్‌గా మీరు ఈ సంక్షేమ పథకాలు చేపడుతున్నారు. ఎక్కడైతే ఇబ్బందులున్నాయో, ఆ ఇబ్బందులను అధిగమించడానికి మీరు మంచి సలహాలివ్వండి. We are here to accept. We are on a biggest mission ever done in this country and I request the Hon'ble young Legislator who has lots of energy, I keep seeing him, mostly in Television and on Shows కాని నేను ఈరోజు చెబుతున్నాను అధ్యక్షా, we are here to accept the constructive suggestions. Our Chief Minister is so magnanimous and open minded. He is coming out with all the best suggestions and solutions for the betterment of society. Thank you.

(అంతరాయం)

ఉ.11.50

(Interruptions)

Mr.DY.SPEAKER : Mr. Revanth Reddy do you want to continue or not? ......... Now please continue.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః- అధ్యక్షా, మీ ద్వారా మా ప్రియతమ మంత్రి గార్కి ఒక చిన్న కరెక్షన్ చెప్పదల్చుకున్నాను. నేను గతంలో పెద్దల సభలో పని చేసిన తర్వాతనే ఇక్కడికి వచ్చాను. నేను చాలా చట్ట సభలలో పని చేశాను, మంత్రులతో మాట్లాడాను, ముఖ్యమంత్రిగారు సభలో వున్నప్పుడు ఎలాంటి సజెస్టివ్ ఇష్యూస్ మాట్లాడాలనేది నాకు అవగాహన వున్నది. మంత్రి గార్కి ఇంకొక సూచన కూడా ఇవ్వదల్చుకున్నాను. నేను పథకాలలో వున్న లోటుపాట్లను మాత్రమే చెబుతుంటే భుజాలు తడుముకోకుండా నేను చెబుతున్న లోటుపాట్లను పరిశీలించి, రాసుకుని ప్రభుత్వం వాటిని సరిదిద్దాలని మాత్రమే కోరుతున్నాను. నేను మంత్రి గారినో, ముఖ్యమంత్రి గారినో అవహేళన చేయడానికి మాత్రం మాట్లాడటం లేదు.

పేదల కోసం ఉపాధి హామీ పథకం తీసుకొచ్చి అనంతపురం జిల్లాలో యుపిఏ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు అదే విధంగా భారత ప్రధాని మన్మోహన్ సింగ్ గార్ల చేత ప్రారంభింపచేశారు, చాలా సంతోషం. అయితే, ప్రభుత్వం ఉపాధి హామీలో పని చేసే కూలీలకు, రోజు కూలీ రూ.100/- నుంచి రూ.120/- గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు,

సంతోషం. కాని, ఫీల్డ్ అసిస్టెంటు కూలీలందరిని కోఆర్డినేట్ చేసి ఉదయం ఎనిమిది గంటల నుంచి కూలీలను సమైక్యపరచి ఎక్కడ పని జరుగుతుందో అక్కడికి తీసుకువెళ్లి పని చేయించి, అక్కడ రికార్డ్ మొత్తం రాసి, మండల కార్యాలయానికి వెళ్లి రికార్డులను కంప్యూటర్‌లో భద్రపరుస్తుంటే వారికి ప్రభుత్వం ఇస్తున్న జీతం నెలకు రూ.2,200/-, అంటే వారికి చెల్లించేది రోజుకు రూ.70/- లు మాత్రమే. పదవ తరగతి పాస్ అయి ఇన్ని రకాల పనులు చేసే ఫీల్డ్ అసిస్టెంటుకు ప్రభుత్వం రూ.70/- ఇస్తుంటే వారు పని చేయకుండానైనా వుండాలి లేదంటే అవినీతికి పాల్పడమని ప్రభుత్వం చెప్పినట్లుగా వుంది.

ఒక సామాన్య కూలీకి రోజుకు రూ.100/- నుంచి రూ.120/- వచ్చే అవకాశం కల్పించిన ప్రభుత్వం ఇన్ని పనులు చేసే ఒక నిరుద్యోగికి రూ.70/- మాత్రమే చెల్లిస్తుందంటే సంక్షేమ పథకం ఏ విధంగా ముందుకు పోతుందో, దీంట్లో అవినీతి జరుగుతుందా లేదా అన్నది ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరమున్నదా లేదా అని అడుగుతున్నాను.

అదే విధంగా, రాష్ట్రంలో ఇప్పటి వరకు ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడినవారి మీద చర్యలు తీసుకుంటే కొన్ని వేల మంది ఫీల్డ్ అసిస్టెంట్లను మాత్రమే సస్పెండ్ చేశారు, కాని దానికి సంబంధించిన రాజకీయ నాయకుల మీద గాని, ఉన్నతాధికారుల మీద గాని చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో అవినీతికి సంబంధించి ఒకే ఒక్క క్రిమినల్ కేసు నమోదైంది. అది కూడా నా నియోజక వర్గమైన మద్దూరు మండలం, కొడంగల్ గ్రామం. ఎవరైతే అవినీతికి పాల్పడ్డారో ఆ నాయకుల మీద, ఫీల్డ్ అసిస్టెంట్ మీద క్రిమినల్ కేసు పెడితే వెంటనే అప్పటి స్థానిక ఎమ్మెల్యే గారు రిప్రజెంట్ చేస్తే ప్రభుత్వం క్రిమినల్ కేసులు రాష్ట్రంలో ఎక్కడా పెట్టొద్దు, అవినీతికి పాల్పడిన వారి మీద రెవెన్యూ రికవరీ యాక్టు ఉపయోగించమని ఆదేశాలు ఇచ్చింది. అంటే ప్రభుత్వానికి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ల మీద క్రిమినల్ కేసులు పెట్టమని మొట్ట మొదట ఆదేశాలు ఇచ్చిన తర్వాత, సంబంధిత క్రిమినల్ కేసులలో ఫీల్డ్ అసిస్టెంట్లను అరెస్ట్ చేసినది కానీ, రాజకీయ నాయకులను అరెస్టు చేయలేదు.

ఆ తర్వాత రాష్ట్రంలో ఎక్కడా ఒక్కరి మీద కూడా క్రిమినల్ కేసులు పెట్టలేదంటే ప్రభుత్వం ఉద్దేశ్యంలో అవినీతికి పాల్పడితే దొరికితేనే దొంగ లేకపోతే బలాదూర్, రాజులలాగా, ప్రభుత్వానికి అల్లుళ్లలాగా బ్రతకమని సంక్షేమ పథకంలో అవకాశం ఇస్తున్నది. దీన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద లేదా అని మీ ద్వారా నేను అడుగుతున్నాను. కాబట్టి ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలకు రూ. 2,200/- ఇవ్వడం కాదు వాళ్లకు అవకాశం, బాధ్యత కల్పించాలి. అదే విధంగా అవినీతికి పాల్పడిన రాజకీయ నాయకులు గాని ప్రభుత్వంలో ఉన్నతాధికారులుగా వున్న వారందరి మీద క్రిమినల్ కేసులు పెడితే తప్ప ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు అందుబాటులోకి రాదు.

అదే విధంగా ఈ పథకంలో కూలీలకు పని దినాలను 100 నుంచి 150 రోజులకు పెంచారు. మా మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రత్యేకంగా 365 రోజులు పని దినాలను కల్పిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అది వలస కూలీల కోసం పెడుతున్నామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఏయే గ్రామం నుంచి ఎంత మంది వలస కూలీలు వెళ్లారో, వలస నుంచి ఎంత మందిని వెనక్కి తీసుకొచ్చారో, వెనక్కి తీసుకొచ్చిన వారికి 365 రోజుల పని దినాలు కల్పిస్తారనే దానికి ప్రభుత్వం దగ్గర స్పష్టమైన ఆదేశాలు, సర్వే రిపోర్ట్సు ఏమైనా వున్నాయనే దానికి సమాధానం ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి వున్నదా లేదా అని అడుగుతున్నాను.

ఇక రెండు రూపాలకు కిలో బియ్యం పథకం విషయానికొస్తే ముఖ్యమంత్రి గారు గతంలో ఆగిపోయిన ప్రోగ్రాంను ముందుకు తీసుకొచ్చామని చెప్పారు, సంతోషం. ఈ రోజు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నామంటున్నారు అది వాస్తవమే. నెలకు ఇచ్చే బియ్యం ఇరవై కేజీల నుండి ముప్పై కేజీలకు పెంచామని చెబుతున్నారు, నిజమే కాని ప్రభుత్వం బియ్యం ధర తగ్గించినట్లే తగ్గించి బీరు, విస్కీల ధరలు అడ్డగోలుగా పెంచి పేదవాడి రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నదా లేదా చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదా లేదా? బియ్యం పథకం కోసం బడ్జెట్‌లో ప్రభుత్వం రూ. 3,500 కోట్లు ఇచ్చామని చెప్పారు. కాని, బీరు, విస్కీల ద్వారా పేదవాడి రక్తాన్ని పీల్చి పిప్పి చేసి ఈ రోజు రూ.12,000 కోట్ల నుంచి రూ. 13,500 కోట్ల ఆదాయాన్ని పేదవాడి నుంచి వసూలు చేస్తుందా లేదా చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందా లేదా అని నేను అడుగుతున్నాను.

అదే విధంగా ఆరోగ్యశ్రీ పథకం గురించి చెప్పాలంటే ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చి ప్రతి పేదవాడికి ఆరోగ్య భద్రతను కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇప్పటి వరకు ఇన్సూరెన్సు కంపెనీకి ఎంత మొత్తం చెల్లించింది, ఇన్సూరెన్సు కంపెనీ ఎంత మొత్తాన్ని కార్పోరేట్ హాస్పటల్స్‌కు చెల్లించిందో ఈ సభకు లెక్కలు చెబితే వాస్తవాలు తెలుస్తాయి. ప్రభుత్వం ఉద్దేశ్యం ఆరోగ్యశ్రీ పథకం ఎందుకు పెట్టిందో, ఎందుకు తెచ్చిందో, దీంట్లో ప్రభుత్వం ఉద్దేశ్యమేమిటో బయట పడుతుంది కనుక ఒకసారి వివరాలను చెప్పమని అడుగుతున్నాను.

మ. 12.00

అధ్యక్షా, నిజంగా ఆరోగ్య శ్రీ పథకం అమలులోకి వచ్చినట్టినట్లైతే, తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో నివసిస్తున్నటువంటి అడవి బిడ్డల యొక్క అంటువ్యాధులు ఏమైనా తగ్గాయా? లేకపోతే, నల్లగొండ జిల్లాలో వున్నటువంటి ఫ్లోరైడ్ బాధితుల, చిన్నారుల జీవితాలు ఏమైనా బాగుపడ్డాయా? మీద్వారా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈరోజున ముఖ్యమంత్రిగారు ఏ సభల్లో చూసినా కూడా ఒక మాట చెబుతుంటారు. ఏమిటంటే, అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి ఏ పేదవాడు ఒక ఫోన్ చేస్తే చాలు 104, 108 వాహనాలు ''కుయుం, కుయుం'' అని శబ్దం చేసుకుంటూ వెంటనే అక్కడకి వస్తాయని చెబుతుంటారు. కానీ, ఆ 104, 108 వాహనాలను నడిపేటటువంటి సత్యం సంస్థ ''కుయుం, కుయుం'' అని కొట్టిన శబ్దం దెబ్బకు

ప్రభుత్వం గూబపగిలిన విషయాన్ని ఈ బడ్జెట్ పాఠంలో చెప్పినట్లైతే, మేము నిజంగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభి నందించేవాళ్లం. కానీ, అదే విధంగా గుండె నొప్పి వస్తే ఆరోగ్య శ్రీ పథకం వుంది. కానీ, కడుపు నొప్పి వస్తే, తేలు కుడితే, పాము కరిస్తే మధ్య రాత్రి ప్రజలకు ఏమైనా ఆపద వస్తే, కేవలం ఆరోగ్య శ్రీ పథకానికే వాళ్లు వెళ్లాల్సిన పరిస్థితి వుంది. అయితే, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం ఈరోజున కుంటుపడేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు లేక, సరైన వైద్య వసతులు లేక, డాక్టర్లు లేకుండా నిర్వీర్యం చేసిన ఈ ప్రభుత్వం, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఒక ఇన్సూరెన్సు కంపెనీని బాగు చేసే విషయమై, కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులను బాగు చేసే ప్రయత్నం చేస్తోందా లేదా? ఏ విధంగా రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బాగుపరుస్తారో, డాక్టర్లకు జీతాలు పెంచి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లను నియమిస్తారో బడ్జెట్‌లో చెప్పి వుంటే, నిజంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి గారిని మేము అభినందించి వుండే వాళ్లం. కాబట్టి ఆరోగ్య శ్రీ పథకం ఎవరి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన వుందని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, నేను ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాల పురోగతి గురించి మాట్లాడుతుంటే, సభలో అంతరాయం కల్గించే వాళ్లకు కాస్త కడుపునొప్పిగా వున్నట్టుంది. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వాళ్లకు ఏమైనా వైద్యం చేయించే అవకాశం వుందేమో ఒకసారి పరిశీలించమని మిమ్మల్ని కోరుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఇక ప్రభుత్వం చేసేటటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాల విషయానికి వస్తే, మొట్టమొద టిగా హైదరాబాద్ నగరాన్ని తీసుకుందాం, ఎందుకంటే, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కనుక, ప్రభుత్వం హైదరా బాద్ నగరానికి ఔటర్ రింగ్ రోడ్డును ఎనిమిది లైన్లతో రూ.4,600.00 కోట్లతో 158 కిలోమీటర్ల మేరకు అభివృ ద్ధి చేస్తున్నదని బడ్జెట్‌లో చెప్పడం జరిగింది. అయితే, నేను మీద్వారా ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. ఔటర్ రింగ్ రోడ్డును బి.ఓ.టి. ద్వారా ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి, రోడెక్కిన ప్రతి వాడి తోలు వలచి కప్పం కట్టించుకుంటుందా లేదా ఆ ప్రైవేట్ కంపెనీ? బడ్జెట్ పాఠంలో ఆ విషయం గురించి ఎక్కడేగానీ చెప్ప లేదు. ఇంకొకటి ఏమిటంటే, ఈ ఔటర్ రింగ్ రోడ్డును ఈ ప్రభుత్వం ప్రారంభించలేదు. గత ప్రభుత్వం ఈ ఔటర్ రింగ్ రోడ్డును ప్రారంభిస్తే, ఈ ప్రభుత్వం ఆ ఔటర్ రింగ్ రోడ్డును అనకొండ లాగా వంకర టింకరగ మలుపులు త్రిప్పింది. ఆ సంగతిని ఒకసారి పట్టించుకోవాలని నేను కోరుతున్నాను. ఈ ఔటర్ రింగ్ రోడ్డు విషయంలో ప్రభుత్వం బి.ఓ.టి. ద్వారా డబ్బులు వసూలు చేస్తారా లేదా? చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది.

(అంతరాయం)

అధ్యక్షా, అదే విధంగా హైదరాబాదుకు గోదావరి, జలాల తరలింపు విషయం. ముఖ్యమంత్రి గారు, ఆర్థిక శాఖామంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రూ.3,375.00 కోట్లతో హైదరాబాద్ నగర ప్రజల త్రాగునీటి దాహార్తిని తీర్చేందుకు, గోదావరి జలాలను తరలించడం జరుగుతోందని చెప్పారు. సంతోషం. కానీ, బడ్జెట్ కేటా యింపులు అందు నిమిత్తం కేవలం రూ.250.00 కోట్లు మాత్రమేననే విషయాన్ని తమరు కూడా చూసి వుంటా రని నేను భావిస్తున్నాను. అయితే, ఆ విషయంలో నేను ప్రభుత్వాన్ని మీద్వారా అడిగేదేమిటంటే, కేవలం రూ.250.00 కోట్ల నిధులతో గోదావరి జలాలను నగరానికి తరలించాలంటే, ఈ ప్రభుత్వం చేసే సర్వేలకు, అదే విధంగా హైదరాబాద్ నగరానికి గోదావరి జలాలను తరలిస్తున్నామని చెప్పి ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలకు,

అందులో ముఖ్యమంత్రి గారు నటించి టి.వి.ల్లో ఇచ్చే అడ్వర్‌టైజ్‌మెంట్లకు కూడా ఈ నిధులు సరిపోవు. నేను చాలా టి.వి. ఛానళ్లలో చూస్తున్నాను. ఆ అడ్వర్‌టైజ్‌మెంటులో ముఖ్యమంత్రి గారేమో నడచి వస్తుంటారు, ప్రక్కన నీళ్లేమో పరుగెత్తుకుంటూ వస్తుంటాయి. టి.వి.ల్లో మాత్రం నీళ్లు పరుగెత్తుకుంటు దుంకుతున్నాయి గానీ, నిజ జీవితంలో హైదరాబాద్ నగరంలో ఎక్కడా కొళాయిల్లో నీళ్లు దుంకడం లేదు. నేను ఒక్కటే విషయం మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం హైదరాబాద్ నగర ప్రజానీకానికి ఒకవేళ ఆత్మ హత్య చేసుకోవాలనుకుంటే, సెనైడ్ విషం కొనుక్కోవాలంటే వందో, రెండొందలో ఖర్చు పెట్టి కొనుక్కోవాల్సిన పరిస్థితి. కానీ, అధ్యక్షా, ప్రభుత్వం ఒక క్రొత్త సంక్షేమ పథకాన్ని తీసుకువచ్చింది. ఒక రూపాయి ఖర్చు పెట్టకుండా మనం చావాలంటే, హైదరాబాద్‌లోని భోలక్‌పూర్‌లో ఒక సీసా నీళ్లు త్రాగినట్లైతే, అర్థ రూపాయి కూడా ఖర్చు గా కుండా చనిపోయే అవకాశాన్ని మాత్రం ఈ ప్రభుత్వం ఈ రాష్ట్ర రాజధానికి, ఈ రాష్ట్ర ప్రజ లకు ఇచ్చింది. కానీ, మేము ప్రభుత్వాన్ని అడిగేదేమిటంటే, ఈ రకమైన గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలించే ప్రక్రియకు సంవత్సరానికి రూ.250.00 కోట్లు కేటాయించుకుంటూ పోతే, హైదరాబాద్ నగరానికి గోదావరి త్రాగునీటి జలాలను తరలించడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుందో సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా లేదా అని నేను మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, విద్యకు సంబంధించి ఒకే ఒక విషయాన్ని గురించి నేను ప్రస్తావిస్తాను. ఎక్కువ విషయాలను ప్రస్తావించవలసిన అవసరం లేదు. అన్నం ఉడికిందా లేదా అనే విషయం తెలుసుకోవాలంటే ఒక అన్నం మెతుకు తీసి చూస్తే సరిపోతుంది. ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత, ఉన్నత విద్య విషయంలో, రాష్ట్రంలోని జిల్లాలన్నింటికి జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం చొప్పున ఏర్పాటుజరుగుతుందని, గత ఆర్థిక సంవత్స రంలో గొప్పగా మొత్తం 17 విశ్వవిద్యాలయాలను వివిధ జిల్లాల్లో నెలకొల్పడం జరిగింది. అదే కోణంలో కడప జిల్లాకు యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని, మహబూబ్‌నగర్ జిల్లాకు పాలమూరు విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం కేటాయింపుల్లో కడప జిల్లాలో ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలకు రూ.343.00 కోట్లు కేటాయించింది. ఈ సంవత్సరం దాదాపు ఐదు వందల చిల్లర కోట్ల రూపాయలను అందు నిమిత్తం కేటాయించడం జరిగింది. అదే విధంగా వెనుకబడి, వలసలకు పోయి, వలస లను నివారిద్దాం అభివృద్ధికి బాటలు వేద్దాం, చదువు, విద్యాబుద్ధులు నేర్పిద్దాం అని చెప్పిన పాలమూరు జిల్లాకు ప్రభుత్వం గత సంవత్సరం రెండున్నర కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఈ సంవత్సరం అందు నిమిత్తం కేవలం ఒక కోటి అరవై రెండు లక్షల రూపాయలను మాత్రమే కేటాయించడం జరిగింది. అంటే, ఈ రకంగా కడప జిల్లాకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 850.00 కోట్లు కేటాయించుకున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మహబూబ్‌నగర్ జిల్లాకు రూ. 4.10 కోట్లు కేటాయించడం ఏ విధంగా సబబని రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను మీద్వారా అడుగుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : రేవంత్ రెడ్డి గారు, ఒక్క నిమిషం, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఏమైనా, రేవంత్, చాలా సేపటి నుండి మీ ప్రసంగాన్ని నేను వింటున్నాను. మరీ రెటొరిక్ అంటారే, ఆ విధంగా రెటొరిక్ లోనికి మీరు పోకండి. ఏదైనా ఒక పాజిటివ్‌గా, కన్‌స్ట్రక్టివ్‌గా ప్రభు త్వానికి సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా మాట్లాడండి. మీరు ఎన్నో రకాలుగా, ఎక్కడెక్కడి విషయాలను,

సత్యదూరాలను మీ ప్రసంగంలో ప్రస్తావిస్తున్నారు. పెన్షన్స్ గురించి మాట్లాడారు, ఉపాథి హామీల గురించి మాట్లాడారు. ఏదైనా బయటివారితో మాట్లాడేటప్పుడు, రెటొరికల్‌గా మాట్లాడతారని మీరు అనిపించు కుంటారు, ఆ విధంగా మాట్లాడితే ఎట్లా రేవంత్? I am lot more senior to you. Please take my advice. తరువాత స్పెసిఫిక్‌గా మీరు కడప యూనివర్శిటీలకు నిధుల కేటాయింపు గురించి ప్రస్తావిస్తున్నారు. గత సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన రూ.350.00 కోట్లో లేక రూ.450.00 కోట్లో ఎంతో, ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన రూ. 500.00 కోట్లు, కడప యోగి వేమన యూనివర్శిటీకి కాదు. కడపలో హెడ్‌క్వార్టర్స్ వున్న రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ గురించి. దానికి సంబంధించిన ఒక సెంటర్ కడ పలో వుంది, ఒక సెంటర్ బాసరలో వున్నది మరొక సెంటర్ నూజివీడులో వుంది. అంతేగానీ, కడపలో ఏర్పా టైన రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ సైన్స్‌స్ కు కేటాయించిన డబ్బంతా మీరు దానికి చూపిస్తూన్నారు. అది తప్పు. కేవలం మీరు రెటొరికల్‌గా పోవద్దు రేవంత్. It is not correct. తరువాత మీరు ఆరోగ్య శ్రీ గురించి ప్రస్తావించారు. ఆరోగ్య శ్రీ లో ఎంత బాగా మెరుగైన వైద్యం ప్రజలకు అందుతోందనే విషయాన్ని మీ పార్టీ నాయకులే ఆ పథకాన్ని చాలా మంది ఒప్పుకుంటున్నారు. మీ పార్టీ, మా పార్టీ వారు అనను కానీ, శ్రీ యం. వెంకయ్య నాయుడు లాంటి భారతీయ జనతా పార్టీ నాయకుడు కూడా ఈ పథకాన్ని నేషనల్ లెవెల్‌లో తీసుకురావలెననే రీతిలో మాట్లాడుతున్నారు. అటువంటి ఆరోగ్య శ్రీ పథకం గురించి కూడా మీరు విమర్శిస్తే, మీరు ఇచ్చేటటువంటి ప్రసంగం పబ్లిక్ ప్లాట్‌ఫారంలోనైతే పనికి వస్తుంది. దాన్నే రెటొరిక్ అని అంటారు. I mean, I have got lot of appreciation for you, but this is not correct. మీరు మాట్లాడే విధానం హౌస్‌లో మాట్లాడేది కాదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: రేవంత్ రెడ్డి గారు,

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, నేను ఎక్కడైనా గాని మాట్లాడిన విషయాలను దయచేసి ముఖ్యమంత్రి గారు రికార్డులను మరొకసారి పరిశీలించాల్సిందిగా కోరుతున్నాను. నేను పబ్లిక్ ఉపన్యాసాలు చేయడం లేదు. నేను మాట్లాడినటువంటి విషయాలన్ని సబబుగానే వున్నాయి. ఈరోజు ఈ రాష్ట్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లను వేల సంఖ్యలో సస్పెండ్ చేసిన మాట వాస్తవం కాదా. ఈరోజు ఫీల్డ్ అసిస్టెంట్ల రిక్రూట్‌మెంట్‌ను ప్రభుత్వం నిలిపివే సిన మాట వాస్తవం కాదా.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ సందర్భంగా నేను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి ఒక విషయాన్ని ఆరోగ్య శ్రీ పథకం విషయంలో ప్రత్యేకంగా తీసుకురాదలచుకున్నాను. ఏమిటంటే, ఆరు సంవత్సరాల వయస్సు పైబడిన వారికి పాము కరిస్తేనే, ఆరోగ్య శ్రీ పథకం వర్తిస్తుందనే కండీషన్ పథకంలో వున్నదా? లేదా? గౌరవ ముఖ్యమంత్రి గారిని ఒకసారి ఆ నిబంధనను తిరిగేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, పాముకు ఏమైనా తెలు స్తుందా, ఆరు సంవత్సరాల వయస్సు పైబడిన వారికే కరవాలని, ఆరు సంవత్సరాల లోపు తక్కువ వయస్సు వున్న వాళ్లను కరవకూడదని పాముకు ఏమైనా తెలుస్తుందా? ఎక్కడ అటువంటి నిబంధన వుండదు.

MR. DEPUTY SPEAKER: Let me advice you something Mr. Revanth Reddy. If you want to go so much into the depth of the subject, you have an opportunity again during the Demands. I think it will be unfair for you to use this platform. I don't think, it is correct. దయచేసి, గౌరవ సభ్యులు కూడా, we are talking about the Budget in general. దయచేసి

కూర్చోండి. I am talking to a Member. దయచేసి కూర్చోండి. Let's not go into the details so much.

(INTERRUPTIONS)

The Member is certainly welcome to express his feelings and talk. There is no doubt about it. Yes, Mr. Revanth Reddy,

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, మాకు కేటాయించిన సమయంలోనే నేను మాట్లాడుతున్నాను మొదటిది. రెండవ విషయమేమిటంటే, నేను సజెస్టివ్‌గానే మాట్లాడుతున్నాను. రాష్ట్రంలో 2009వ సంవత్సరం జనవరి తరువాత ఎవరికైనా క్రొత్తగా పెన్షన్లను మంజూరు చేశారా? లేకపోతే, రాష్ట్రంలో ఎక్కడైనా వికలాంగులకు వున్న రెండు వందల రూపాయల పెన్షన్‌ను చెప్పినట్టుగా ఐదు వందల రూపాయలకు పెంచారా? ప్రభుత్వాన్ని ఒకసారి రికార్డులను పరిశీలించాల్సిందిగా నేను మీద్వారా కోరుతున్నాను. అదే విధంగా, నేను కడప జిల్లాలోని యూనివర్శిటీలకు కేటాయించిన బడ్జెట్‌ను గురించి మాట్లాడాను. నేను కౌన్సిల్‌లో సభ్యుడుగా వుండినప్పుడు, సభ్యుడిగా మంత్రిగారిని ప్రశ్న అడిగిన సమయంలో వారు ఆ ప్రశ్నకు సమాధానంగా ఇచ్చిన వివరాల్ని నేను రికార్డు కొరకు మీకు రెఫెరెన్స్‌గా పంపుతున్నాను. వివరాలలోకి వెళితే, రూ. 42.00 కోట్లు యోగి వేమన యూనివర్శిటీకి నిధులు ఇచ్చారు. రాజీవ్ గాంధీ యూనివర్శిటీకి, ఇడుపుల పాయ ట్రిబుల్ ఐఐటికి రూ.301.00 కోట్ల నిధులను ఇచ్చినట్టుగా మంత్రి గారు సమాధానం చెప్పారు. నేను సభలో వేగ్ ఎలిగేషన్స్ ఏమి చేయడం లేదు. దయచేసి ఒకసారి మంత్రి గారు ఇచ్చిన రికార్డును పరిశీలించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.10

అదేవిధంగా మహబూబ్ నగర్ జిల్లా యూనివర్సిటీ మొదలు పెట్టినప్పుడు ప్రభుత్వం 170 ఎకరాల భూమి ఇచ్చింది. ప్రభుత్వం కేటాయించిన 170 ఎకరాల భూమికి ఈ రోజు వరకు జీఓ ఇవ్వలేదు. అది మాత్రం పెండింగ్‌లో వుంది. కాని, 2008వ సంవత్సరంలో మా జిల్లాలో ప్రైవేట్ యూనివర్సిటీలు వస్తున్నాయని చెప్పి టాటా ఇన్‌స్టిట్యూట్ మరియు ఇంకొక సంస్థకు 100 ఎకరాలకు రిజిస్ట్రేషన్ చేసేందుకు జీఓ లు ఇచ్చి, రిజిస్ట్రేషన్ చేసి ఇస్తే, ఈ రోజు ఆ ప్రైవేట్ సంస్థలు కాంపౌండ్ వాల్ కట్టుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు సిద్ధంగా పెట్టుకున్నాయి. కొత్తూరు మండలంలో 2 లక్షల రూపాయలకు 100 ఎకరాలు ప్రైవేట్ యూనివర్సిటీలకు కట్టిపెట్టిన ఈ ప్రభుత్వం మహబూబ్ నగర్ జిల్లా భూములను కట్టబెడుతుంది. కాని,యూనివర్సిటీలను ఎందుకు కట్టించడం లేదు? ముఖ్యమంత్రి గారు దయచేసి ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. కడప జిల్లాలో పుట్టిన విద్యార్థులకు కాలేజీలకు బాత్ రూములు కట్టడానికి కేటాయించిన నిధులు మా పాలమూరు యూనివర్సిటీ మొత్తానికి కూడా కేటాయించకపోతే మేము బాధపడకపోతే, ఆక్షేపించకపోతే, ఇక్కడ ఆవేదన వ్యక్తం చేయకపోతే మేము మా జిల్లాకు ఏమి మొఖం పెట్టుకొని పోయి మా ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలి? రెండు సంవత్సరాలలో 4 కోట్ల రూపాయలు మా జిల్లాకు కేటాయిస్తే, రెండు సంవత్సరాలలో 8 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి గారి జిల్లాకు కేటాయించుకుంటే మాకు అభ్యంతరం లేదు. కనీసం మా జిల్లాను పరిశీలించమని మీ ద్వారా అడుగుతున్నాను. అదేవిధంగా రవాణా శాఖకు సంబంధించి బడ్జెట్‌లో రవాణా శాఖకు ఈ ప్రభుత్వం ఒకటి ప్రతిపాదించింది. ఆంధ్రప్రదేశ్ రోడ్డు సెక్టార్ ప్రాజెక్టు ఒకటి ప్రతిపాదించింది. ప్రాజెక్టు వ్యయాన్ని రు. 8,072 కోట్లకు అంచనా వేయడం జరిగింది. దానికి కేటాయించిన నిధులు రు.200 కోట్లు మాత్రమే. ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నేరవేరాలంటే బడ్జెట్‌లో రు. 8,072 కోట్లకు శాంక్షన్‌కు చూపించుకుంటూ, కేటాయించిన నిధులు రు.200 కోట్లే. మేము ఎందుకు

మేడి పండు బడ్జెట్ అని అంటున్నామంటే కేటాయింపులలో ఘనంగా కనిపిస్తుంది. నిధులకు వచ్చేసరికి చాలా కేటాయింపులు తక్కువ వున్నాయి. ఈ విధంగా సంవత్సరానికి రు.200 కోట్లు కేటాయించుకుంటూ పోతే ఎన్ని దశాబ్దాలు అవుతుందో ఒకసారి ప్రభుత్వాన్ని ఆలోచన చేయమని అడుగుతున్నాను. అదేవిధంగా సెజ్ ల గురించి, ఈ రాష్ట్రములో వున్న నిరుద్యోగులందరి భవిష్యత్తులను తీర్చిదిద్ది ఉద్యోగస్థులుగా చేసి చదువుకున్న ప్రతి వారికి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి దాదాపుగా సెజ్‌ల పేరట లక్షల ఎకరాల భూములను కేటాయించడం జరిగింది. ఈ రోజు నేను ఒకటే అడుగుతున్నాను, భూములు కేటాయించిన సంస్థలు ఎన్ని ఉద్యోగాలు ఇస్తారు? ఎన్ని వందల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెడుతామని ప్రాజెక్టు రిపోర్టును ఈ ప్రభుత్వానికి సబ్‌మిట్ చేసిందో, ఈ అయిదు సంవత్సరాల తర్వాత ప్రభుత్వం ఏ ఒక రోజైన కేటాయించిన భూములలో ఆ ప్రాజెక్టులు కడుతామని అన్న వారు కనీసం కంపౌండ్‌వాల్ అయినా కట్టారా? లేకపోతే పెడుతామన్న ప్రాజెక్టులనైనా పెట్టిందా? ఏమి చేసిందని ఈ ప్రభుత్వం పరిశీలించడానికి మెకానిజం ఏమైనా వున్నాయా? లేకపోతే only మనీ అండ్ manipulation ఏమైనా ఈ ప్రభుత్వం వద్ద వున్నాయని నేను మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదేవిధంగా ఈ ఎస్‌ఈజడ్ లు అనేవి స్పెషల్ ఎకనామిక్ జోన్‌ల క్రింద కాకుండా స్పెషల్ ఎక్స్‌ప్లాయిటేషన్ జోన్‌లుగా మారినాయి. అదేవిధంగా రైతుల పేరిట స్పెషల్ ఎలిమినేషన్‌ల జోన్‌ల క్రింద మారినాయి. ఈ రోజు పేద రైతుల భూములు గుంజుకొని ఎస్‌ఈజడ్ లకు కేటాయించడం అయింది. ఎందుకు ఆ ఉద్యోగాలు రాలేదు? ఈ రోజు ప్రపంచం మొత్తం ఆర్థిక మాంద్యం వచ్చిందని చెబుతున్నారు వాస్తవమే. ఈ రోజే నేను పేపర్లలో చూశాను, ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వం కేటాయించిన భూములలో ఎవరైనా with in the time ప్రాజెక్టులను కట్టకపోతే భూములను వెనుకకుతీసుకోవచ్చునని హైకోర్టు ఒక ఆర్డర్ ఇచ్చింది. ఈ అయిదు సంవత్సరాలలో ప్రభుత్వం కేటాయించిన భూములలో ఆ కంపెనీలు ప్రాజెక్టులు కట్టకపోతే ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆ భూములను వెనుకకు తీసుకుంటాదా లేదా అని నేను ఒకటే అడుగుతున్నాను. రాష్ట్ర పరిస్థితి ఏనుగులాగా వుండేది, ఈ రోజు ఈ రాష్ట్ర పరిస్థితి పీనుగ లాగా తయారు అయింది. కాబట్టే ఈ రోజు ప్రభుత్వం అడ్డగోలుగా ఎస్‌ఈజడ్‌ల పేరుతో ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టిన భూములను గుంజుకొని కనీసం పేదల సంక్షేమ పథకాల కోసం, వికలాంగుల ఫించన్ల కోసం ఆ భూములను తెగనమ్మి అయినా సరే వాళ్లను ఆదుకోమని ప్రభుత్వానికి సూచన ఇస్తున్నాం. అదేవిధంగా జలయజ్ఞం గురించి, 81 ప్రాజెక్టుల ద్వారా 1 కోటి 25 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. ఇప్పటి వరకు రు.40 వేల కోట్లు పైన ఖర్చు పెట్టింది. ఇంకా 1 లక్ష 76 కోట్ల రూపాయలు అవసరం వుందని ఈ ప్రభుత్వం చెబుతుంది. మీ ద్వారా నేను అడుగుతున్నాను, ఈ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే 1 కోటి 25 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేది వుంటే బడ్జెట్‌లో 17 వేల 8 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పింది. కాని, గత అయిదు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టింది 2005-06 వ సంవత్సరంలో రు. 6,500 కోట్లు ఖర్చు పెట్టింది. 2006-07 వ సంవత్సరంలో రు.9,109 కోట్లు ఖర్చు పెట్టింది. 2007-08 వ సంవత్సరంలో రు.12,390 కోట్లు ఖర్చు పెట్టింది. 2008-09 వ సంవత్సరంలో రు.10,000 కోట్లు ఖర్చు పెట్టింది. అప్పుడు మాత్రం ప్రభుత్వం రు.16,500 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తున్నామని చెప్పి, తర్వాత రు.13,000 కోట్లకు తగ్గించింది. నేను ఒకటే అడుగుతున్నాను, రాష్ట్ర పరిస్థితి బాగా వున్నప్పుడు రాష్ట్రంలో వున్న భూములను తెగనమ్మినప్పుడే ఈ ప్రభుత్వం సంవత్సరానికి యావరేజ్‌గా రు. 8,000 కోట్లు ఖర్చు పెట్టలేకపోయింది. ఈ రోజు రు.17,800 కోట్లు ఎక్కడ నుంచి తెస్తుంది? ఈ ప్రాజెక్టులకు ఏ విధంగా కేటాయిస్తుందో ఈ ప్రభుత్వం చెప్పాల్సినటువంటి బాధ్యత వుంది. ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడ చూసినా నిత్యావసర వస్తువుల ధరలు అడ్డగోలుగా 15 శాతం నుంచి 20 శాతం వరకు ఏది తీసుకున్నా పెరుగుతున్నాయి. అంటే ఈ రాష్ట్రంలో ఇప్పుడు ఖర్చు పెట్టాల్సిన రు.1,76,000 కోట్లకు 10 శాతం

ఎస్కలేషన్ ట్యాక్స్ తీసుకున్నా కూడా రు.17,000 కోట్ల ఎస్కలేషన్ ట్యాక్స్ పెరుగుతుంది. ఈ రకంగా రు.17,000 కోట్లు కేటాయిస్తే నికరంగా అవసరము అయ్యే రు.1,76,000 కోట్లు ఎప్పుడు కేటాయిస్తుంది? ఎప్పుడు ఈ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తుందో ఒక రోజైనా ఈ ప్రభుత్వం ఆలోచన చేసిందా అని మీ ద్వారా అడుగుతున్నాను. అదేవిధంగా లిఫ్టు ఇరిగేషన్ విషయానికి వస్తే, 1 కోటి 25 లక్షల ఎకరాలకు దాదాపు 62,000 ఎకరాలు ఈ లిఫ్టు ఇరిగేషన్ క్రిందకు వస్తుంది. దీనిలో 90 శాతం తెలంగాణ ప్రాంత ప్రాజెక్టులన్నియూ కూడా లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులే. ఈ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులకు అవసరం అయ్యే విద్యుత్తు దాదాపుగా 9,500 మెగా వాట్లు ఈ రోజు నేను మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. ప్రభుత్వం బడ్జెట్‌లో 12,300 మెగా వాట్లు ఇప్పుడు వుంది. రాబోయే 5 సంవత్సరాలలో 11,000 మెగా వాట్లు తెస్తుంది. ఏ రకంగా తెస్తుందో చెప్పలేదు. ఈ రోజు నేను మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. 9,500 మెగా వాట్లు విద్యుత్తు ఈ ప్రాజెక్టులకు అవసరమైతే 1 మెగా వాటుకు రు.5 కోట్లు వేసుకున్నా కూడా యావరేజ్‌గా రు. 45,000 కోట్లు అదనంగా ప్రభుత్వానికి ధనం అవసరం అవుతుంది. ఇదే కాకుండా ఎక్కడైతే ఇరిగేషన్ ప్రాజెక్టులు వున్నాయో, ఎక్కడైతే విద్యుత్తు తయారు అవుతుందో అక్కడ నుంచి విద్యుత్తు తీసుకొని రావాలంటే పవర్ లైన్‌లు వేయాలి. అదేవిధంగా ప్రత్యేకంగా సబ్‌స్టేషన్‌లు కట్టాల్సివస్తుంది. దీనికి ఎంత ఖర్చు అవుతుందో ఎప్పుడైనా ప్రభుత్వం ఆలోచన చేసిందా? అదేకాకుండా విద్యుత్తు శాఖ వేరు, సాగు నీటిపారుదల శాఖ వేరు ఈ ముఖ్యమంత్రి గారు ఏనాడైనా రెండు శాఖలకు సంబంధించిన మంత్రులను, అధికారులను కూర్చొబెట్టి మీరు ఎప్పుడు ప్రాజెక్టులను కడతారు? మీకు ఎప్పుడు విద్యుత్తు అవసరం? మీరు విద్యుత్తు ప్రాజెక్టులను ఎప్పుడులోపడ పూర్తి చేస్తారని చెప్పి జాయింట్ మీటింగ్ ఎప్పుడైన కండెక్ట్ చేశారా? అని నేను మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

మ.12.20

జలయజ్ఞం వల్ల తెలంగాణా ప్రాంత ప్రజలకు ఏమైనా ఉపయోగం ఉందా? జలయజ్ఞం వల్ల తెలంగాణా ప్రజలు కష్టాలు పడుతున్నారు. కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు ప్రాజక్టులు కట్టుకుంటుంటే, మన ప్రభుత్వం మన రాష్ట్రంలో కాల్వలు త్రవ్వుతోంది. కనుక కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో నిర్మిస్తున్న ప్రాజక్టులను ఆపి, తెలంగాణా ప్రాంత ప్రజల కన్నీటి కష్టాలను తీర్చవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. పాలమూరు జిల్లాలో భీమా ప్రాజెక్టుకు ఏ.ఐ.బి.పి క్రింద కేంద్రప్రభుత్వం అప్రూవల్ చేసి ఈ సంవత్సరానికి రు.662 కోట్లను కేటాయించింది. రాష్ట్రప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం నుండి నిధులు వచ్చిన తర్వాత భీమా ప్రాజెక్టుకు కేటాయించాలి. కాని, ప్రభుత్వం ఆ పని చేయడం లేదు. ఆ నిధులను తీసుకువెళ్లి వారికి కావలసిన కాంట్రాక్టర్లకు, వేరే ప్రాజక్టులకు మళ్లించారు. ప్రభుత్వానికి పాలమూరు జిల్లా ప్రాజక్టుల మీద ఇంత నిర్లక్ష్యం ఎందుకని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కాబట్టి ఇప్పటికైనా పాలమూరు జిల్లాలోని భీమా, నెట్టంపాడు, కల్వకుర్తి ప్రాజక్టుల నిధులకు సంబంధించి బిల్లులన్నింటిని పాస్ చేసి, కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన నిధులనైనా ప్రాజక్టులకు కేటాయించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. క్రిష్ణా వాటర్ ట్రిబ్యునల్ జడ్జిమెంట్ ప్రకారం మా జిల్లాకు అదనంగా ఆయకట్టు ఇస్తామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న అడ్వకేట్ జనరల్‌ను పదవీకాలం పూర్తికాక ముందే, అతన్ని తొలగించి కొత్త అడ్వకేట్ జనరల్‌ను ప్రభుత్వం నియమించింది. తొలగించిన అడ్వకేట్ జనరల్‌ను తీసుకువెళ్లి, అంతర్ రాష్ట్ర జలవివాదాలకు సంబంధించిన అడ్వకేట్‌గా నియమించడంతో ప్రభుత్వం ఎంతవరకూ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందో చెప్పవలసిన బాధ్యత, మా సందేహాన్ని తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

ఆర్థికమంత్రిగారు రాష్ట్రంలో ఉన్న ఆర్థిక మాంద్యం గురించి చెప్పారు. రాష్ట్రం ఆర్థికమాంద్యంలో ఉన్నప్పుడు, రాష్ట్రంలో ఉన్న అన్ని పత్రికలలో ప్రభుత్వం ఫుల్ పేజ్ ప్రకటనలు ఇస్తున్నారు. రాష్ట్రం ఆర్థికమాంద్యంలో ఉన్నప్పుడు, కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఈ రకమైన ఫుల్ పేజ్ ప్రకటనలు ఇవ్వవలసిన అవసరం ఉందా? ప్రభుత్వం ఈ విషయమై ఆలోచన ఎందుకు చేయదు? ఆర్థికమాంద్యం ఉన్నప్పుడు, ప్రభుత్వం ఖర్చులు తగ్గించుకోవాలి కాని, అడ్డగోలుగా కోట్ల రూపాయలు ఖర్చులు పెట్టి ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతంలో ఆర్థికమంత్రిగారు మాకు కౌన్సిల్‌లో ఒక హామీ ఇచ్చారు. రాష్ట్రం అంతా వరదలు వచ్చి కొట్టుకుపోతుంటే, వరుణదేవుడికి వందనాలు అని ఒక ఫుల్ పేజ్ ప్రకటన ఇచ్చారు. అప్పుడు మేము ఆర్థికమంత్రి గారిని ప్రకటనలు ఈ విధంగా ఎలా ఇస్తారని అడిగాం. భవిష్యత్తులో ఎప్పుడూ కూడా ప్రజలను ఇబ్బంది పెట్టే ఈ విధమైన ప్రకటనలు ఇవ్వనివ్వమని ఆర్థికమంత్రిగారు హామీ ఇచ్చారు. ఇలాంటి ప్రకటనలు ఇచ్చేటప్పుడు ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదు?

ఆర్థికమంత్రి రోశయ్య గారు తమ బడ్జెట్ ప్రసంగంలోని పేజి నంబరు. 7 లో ఇలా అన్నారు. ''గత ఐదు సంవత్సరాలలో మా ప్రభుత్వం మునుపెన్నడూ లేని రీతిలొ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు పరిచిందని, వాటిలో చాలా కార్యక్రమాలు రాష్ట్ర జనాభాలోని దాదాపు 80 శాతం మందికి అందుబాటులోకి వచ్చాయనే విషయం గౌరవనీయులైన సభ్యులకు తెలుసు. ప్రతిపక్షాలలోని మన స్నేహితులు ఎంతో ఆకర్షణీయమైన హామీలు ఇచ్చినప్పటికీ, మా సాంప్రదాయం ప్రకారం మేము ముఖ్యమైన రెండు హామీలు చేశాం.........''. అంటే ఆర్థికమంత్రిగారి ఉద్దేశంలో, ప్రతి పక్షాలు ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మలేదు, ప్రజలు తాము చేసిన హామీలనే నమ్మారు అన్నారు. అందుకేనేమో 2004వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ కూటమికి దాదాపుగా 250 సీట్లు వచ్చాయి. కాని, ఈ సంవత్సరం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి 156 సీట్లు మాత్రమే వచ్చాయి. అంటే దాదాపుగా గత ఎన్నికల కంటే ఇప్పుడు 100 సీట్లు తగ్గాయి. దీన్ని బట్టి ప్రజలు వారిని హర్షిస్తున్నారో, వ్యతిరేకిస్తున్నారో వారికి అర్థంకావడం లేదా?

(కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

తెలంగాణా ప్రాంత ప్రజలు వారికి పట్టం కట్టారని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. కాని 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ప్రాంతంలో 56 స్థానాల్లో పోటీ చేస్తే, 48 స్థానాల్లో విజయం సాధించింది. అంటే తెలంగాణా ప్రాంతంలో 90శాతం విజయాలను కాంగ్రెస్‌పార్టీ సాధించింది. ఈ ఎన్నికలలో 119 స్థానాలలో వారు పోటీ చేస్తే, కేవలం 50 స్థానాలలోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కాంగ్రెస్‌పార్టీ అదనంగా 63 స్థానాలలో పోటీ చేస్తే, వారిని తెలంగాణా ప్రజలు అదనంగా రెండు స్థానాలలో మాత్రమే గెలిపించారు. దీనిని బట్టి తెలంగాణా రాష్ట్ర ప్రజలు వారి పక్షంలో లేరని ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోని 10 మంది మంత్రులకు ముఖ్యమంత్రి గారు టికెట్స్ ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారు టికెట్స్ ఇచ్చి పోటీ చేసిన మంత్రులలో 14మంది మంత్రులు ఓడిపోయారు. కాంగ్రెస్‌పార్టీ సైన్యాధిపతి కూడా ఓడిపోయారు. యుద్ధంలో, కాంగ్రెస్ పార్టీ సైన్యాధిపతే ఓడిపోయారంటే నైతికంగా ఆ పార్టీ ఓటమి చెందినట్లే. టెక్నికల్‌గా వారు అధికారంలోకి వచ్చినా, నైతికంగా వారు ఓటమి చెందారా లేదా అని నేను అడుగుతున్నాను.

హరితాంధ్రప్రదేశ్ అని, స్వప్నాలు నిజమవుతున్నాయి, లక్ష్యాలు నెరవేరుతున్నాయంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చుకుంటోంది. స్వప్నం నిజమయింది. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు మళ్లీ ముఖ్యమంత్రి పదవి తీసుకోవాలనుకున్నారు, తీసుకున్నారు. కనుక వారి స్వప్నం నిజమయ్యింది. అదే విధంగా వారి లక్ష్యాలైన సాక్షి పేపర్, ఓబులాపురం మైనింగ్ కార్పొరేషన్..........

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ విశ్వసనీయత గురించి మాట్లాడుతుంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి కనిపించిన వాడికి, కనిపించని వాడికి అందరికీ రేషన్‌కార్డులు ఇచ్చింది. రాష్ట్రంలో గతంలో 1,35,00,000 రేషన్‌కార్డులు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల సంఖ్య రెండు కోట్లకు పెరిగింది. ఎన్నికలు అయిన తర్వాత, గతంలో వారు ఇచ్చిన రేషన్‌కార్డులనే బోగస్ రేషన్‌కార్డులు అంటున్నారు. అంటే వారికి ఓట్లు అవసరమయినప్పుడు ప్రతి ఒక్కరూ రేషన్‌కార్డుకు అర్హులై, ఓట్లు పొందిన తర్వాత వారందరూ రేషన్‌కార్డులకు అనర్హులవుతారా? ఇదేనా కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయత?

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

SRI MALLU BHATTI VIKRAMARKA:- The scope of discussion at this stage is confined to an examination of the general scheme and the structure of the Budget only. I feel ...... అధ్యక్షా, గౌరవసభ్యులు స్కోప్ ఆఫ్ ద బడ్జెట్ గురించి మాట్లాడితే బాగుంటుంది కాని, వారు మాట్లాడిన ప్రతిసారి రాష్ట్రప్రభుత్వాన్ని, మరిముఖ్యంగా పేదవారి గుండెచప్పుడులు విని వారికై చేపట్టిన సంక్షేమ పథకాలను చేపట్టిన ప్రభుత్వాన్ని విమర్శించడం, బేసిక్ స్ట్రక్చర్‌ను వదిలిపెట్టి ప్రతిపక్షాల వారు మాట్లాడటం చూసి నేను చాలా బాధ పడుతున్నాను. చుండూరు, కారంచేడు, పదిరికుప్పం చరిత్ర కలిగినటువంటి పార్టీలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏమాత్రం అర్థం కావు. ప్రతిపక్షాల వారు కనీసం వాటిని అర్థం చేసుకొనే ప్రయత్నం కూడా చేయడం లేదు........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

**మ. 12.30**

**SRI P. ASHOK GAJAPATHI RJU :** : Sir, I would like to draw your attention to "Rule 152(1)"

"During the days appointed under Rule 151 for general discussion of the Budget, the Assembly shall be at liberty to discuss the Budget as a whole or any question of policy involved therein".

Now, even in the duties of the whip if you want that ,I will also quote that. The Whip is supposed to assist this House. If he misuses the role of the House……..

(INTERRUPTIONS)

MR.DY.SPEAKER: I think we should be liberal. Let the lively debate continue.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, నేను ఎక్కువ వాస్తవాలను మాట్లాడి మా మిత్రులను యిబ్బంది పెట్టదలచుకోలేదు. కొన్ని కఠోరమైన నిజాలను మాత్రం ఈ సభ ద్వారా ప్రజలకు చెప్ప దలచుకున్నాను.

ఈ రోజు విశ్వసనీయతలోకి వద్దాము అధ్యక్షా. వికలాంగులు ప్రతి ఒక్కరికీ రూ. 500 యిస్తామని ఈ ప్రభుత్వం చెప్పింది. ఇంతవరకూ ఎవరికీ యివ్వలేదు అధ్యక్షా. మరి యిదే వారి విశ్వసనీయతా అధ్యక్షా?

అదే విధంగా మీది రైతు రాజ్యమని, రైతులకోసమే మీ ప్రభుత్వం వుందని, గ్రామ సీమల అభివృద్ధే కాంగ్రెసు పార్టీ లక్ష్యమని ఎక్కడ చూసినా ప్రకటనలు యిచ్చుకునే ఈ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి గారు యిచ్చిన రెండు, మూడు ప్రకటనల గురించి చెప్పదలచుకున్నాను.

ముఖ్యమంత్రి గారు జనవరి 31వ తేదీ 2007 న ' గ్రామాలు నివసించడానికి అనువుగా లేవు. అందుకే పల్లె జనం పట్టణ బాట పట్టాలి ' అని అన్నారు. ఇది ముఖ్యమంత్రి గారిచ్చిన స్టేట్‌మెంట్.

అదే విధంగా ' వ్యవసాయ రంగం పై ఆధారపడిన వారి సంఖ్యను తగ్గించి వాణిజ్య సేవల రంగాలవైపు మళ్లించాల్సిన అవసరం వుంది.' అదే విధంగా ' కేవలం వ్యవసాయ రంగం ద్వారా అభివృద్ధి కష్టం . చదువుకున్న వారు వృత్తి నుంచి బయటకు రావాలి. '

అలాగే , ' మద్దతు ధర లేని మిర్చి, పొగాకు పంటలకు ఋణాలు యివ్వవద్దు. ' రాష్ట్ర బ్యాంకర్లకు ముఖ్యమంత్రి గారు యిచ్చిన సూచన అధ్యక్షా యిది. ఏ విధంగా ప్రభుత్వం రైతుల గురించి చెప్పుకుంటుందో , మరి ఈ విధంగా ముఖ్యమంత్రి గారే ఆదేశాలిచ్చి చెబుతూ వుంటే , మాట్లాడుతూ వుంటే ఈ రాష్ట్ర ప్రజలు ఈ కాంగ్రెసు ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమా, పల్లె ప్రజల వ్యతిరేక ప్రభుత్వమా, రాష్ట్ర ప్రజల సంక్షేమ ప్రభుత్వమా అన్నది ఒక సారి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. ఇప్పటి వరకూ నేను ఈ ప్రభుత్వంలోని లోటుపాట్లను ఎత్తి చూపించాను. ఈ సంక్షేమ పథకాలలోని లోటుపాట్లను ఎత్తి చూపించడం జరిగింది. వాటిని సరిదిద్దుతారా లేదా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

అంతేగాకుండా సభ మొదలు పెట్టినప్పటి నుంచి ప్రతి వాళ్లూ మన ఆర్థిక మంత్రి గారి అనుభవం గురించి, ఆయన సీనియారిటీ గురించి, సిన్సియారిటీ గురించి పొగిడారు. నాకు ఏమీ

అభ్యంతరం లేదు. వారు అనుభవంలో దిట్ట. ఎందుకంటే **15** సార్లు బడ్జెట్ పెట్టారు. అనుభవమే కాదు, అణుకువ కూడా వుంది. ఎందుకు చెబుతున్నానంటే ఆ కుర్చీలో చాలా మంది మారారు అధ్యక్షా. కాని ఆర్థిక మంత్రి గారి కుర్చీలో మాత్రం తను మాత్రమే వున్నారు. అంటే ఎంత అణకువగా వున్నాడో ఆ కుర్చీకి ఒకసారి అర్థం చేసుకోవాల్సిన అవసరం వుంది.

వారి అనుభవమూ, అణకువా ఈ రాష్ట్ర అభివృద్ధికీ, ఈ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలయినటువంటి పాలమూరు వంటి జిల్లాల అభివృద్ధికోసం, ఒక్క క్షణం చూసినా, ఒక సారి వారు ఆలోచన చ్గేసినట్లైతే ఈ రాష్ట్రం యిలా వుండేది కాదు అధ్యక్షా.

చివరగా ఒకే ఒక్క పాయింట్ నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. గత సంవత్సరం ముఖ్యమంత్రి గారు మహబూబ్ నగర్ జిల్లా యూనివర్శిటీ కార్యక్రమానికి వచ్చారు. వారు అక్కడికి వచ్చినప్పుడు నేను ముఖ్యమంత్రి గారిని కలసి మా జిల్లా యూనివర్శిటీ అభివృద్ధికి అదనంగా నిధులు యిస్తారేమో అడుగుదామనుకున్నాను.

ఆ రోజు మీటింగులో ముఖ్యమంత్రి గారి పరిపాలన గురించి ఒకామె చాలా స్పష్టంగా చక్కగా మాట్లాడింది అధ్య క్షా. ఆమె మాట్లాడిన తర్వాత ముఖ్యమంత్రి గారు ఆ అమ్మాయిని దగ్గరకు పిలిచి, కన్న తండ్రిలాగా ఆమె తలనిమిరి, కన్న తండ్రి ప్రేమ ఎలా వుంటుందో అలాంటి ప్రేమను చూపించాడు. అప్పుడు ఆ అమ్మాయి ముఖ్యమంత్రి గారిని ఒక విషయం అడిగింది. ' సార్ మాకు యిక్కడ వుండటానికి హాస్టల్సు లేవు. అందుచేత చాలా యిబ్బందులు పడుతున్నాము. కాబట్టి మాకు యిక్కడ వుండి చదువుకునేందుకు గాను దయచేసి మీరు మాకు హాస్టల్సును ఏర్పాటు చేయించండి ' అని అడిగింది అధ్యక్షా. ముఖ్యమంత్రి గారు అప్పుడు స్పష్టంగా వేదిక మీద పాలమూరు జిల్లా యూనివర్శిటీలో వుండి చదువుకునేందుకు విద్యార్థులకు హాస్టల్సు నిమిత్తం నిధులు కేటాయించి, హాస్టలు కట్టిస్తామని చెప్పారు.

మ.**12.40**

నేను ఒక్కటే అడుగుతున్నాను అధ్యక్షా. మీరు యిచ్చిన రూ. **1** కోటీ **62** లక్షలతో మీరు యిచ్చిన హామీని మీరు గుర్తు పెట్టుకుని, విద్యార్థినుల కోసం అయినా, కనీసం మీరు వారి భవిష్యత్తు కోసం అయినా, వారికి మీరు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకునేందుకు అయినా వారికి యిచ్చిన హామీని నిలబెట్టుకునేలా మా పాలమూరు జిల్లాలో హాస్టలుకు నిధులు కేటాయించి వున్నట్లైతే మా పాలమూరు జిల్లా ప్రజలందరూ మిమ్మల్ని అభినందించి వుండేవారం.

ఈ రోజు మీరు చేస్తున్న దానికీ, చెబుతున్న దానికీ ఎక్కడా పొంతన లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగున్నప్పుడే మీరు బడ్జెటును పూర్తి స్థాయిలో పూర్తి చేయలేకపోయారు. మరి ఈ

రోజు యింత యిబ్బందికరమైన పరిస్థితులు వున్నప్పుడు మీరు పెట్టిన బడ్జెటును ఏ విధంగా పూర్తి చేస్తారో, ఏమి చేస్తారన్న విషయాలలో ఈ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత ఆర్థిక మంత్రి గారి మీద, ప్రభుత్వం మీద వున్నదని మీ ద్వారా విన్నవించుకుంటూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు-రూరల్): అధ్యక్షా, ఈ బడ్జెటు మీద ప్రసంగించే అవకాశం నాకు కల్పించి నటువంటి స్పీకరు గారికి, అలాగే మూడు సార్లు ఈ శాసన సభకు వచ్చి ఈ బడ్జెటు సమావేశాల్లో పాల్గొనే అవకాశం నాకు అందించినటువంటి మా ముఖ్యమంత్రివర్యులు శ్రీ రాజశేఖర రెడ్డి గారికి, అలాగే దేశంలోనే ఎక్కడా లేని విధంగా యిన్ని బడ్జెటులు ప్రవేశ పెట్టిన టువంటి ఫైనాన్సు మినిస్టరు గారికి, మా విప్ గారికి నేను ధన్యవాదాలు తెలియ జేసుకుంటు న్నాను.

ఒక విషయం మాత్రం చెప్పాలి. ఈ బడ్జెటు సమావేశాల ప్రారంభంలోనే ముద్దు కృష్ణమ నాయుడు గారు ప్రతి పక్షం నుంచి ప్రారంభించినప్పుడు చాలా సంతోషించాను. ఎందుకంటే ఆయన అంత పవిత్రమైనటువంటి ఉపాధ్యాయ వృత్తి నుంచి వచ్చినటువంటి వ్యక్తి. ఇక్కడ దాదా పు **147** మంది కొత్తగా వచ్చినటువంటి శాసన సభ్యులు వున్నారు. కొత్తగా వచ్చినటువంటి రేవంత్ రెడ్డి వంటి యువకులు చాలా మంది వున్నారు. అటువంటి వారందరికీ ఒక మంచి మార్గ దర్శకత్వం చూపిస్తారు వారని నేను ఆశించాను. కాని మొత్తం వీళ్ల ప్రసంగం అంతా కూడా ఆత్మ స్తుతి - పరనింద తప్ప యింకోటి ఏమీ లేదని మాత్రం నేను మనవి చేస్తున్నాను. చాలా బాధగా వుంది. ఇంతలో ఎంత మార్పండీ? ఎంతలో ఎంత మార్పు వచ్చిందండీ నాయుడి గారిలో.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

అన్నా నేనేమన్నానన్నా? అన్నా ఎన్ని మాట్లాడారన్నా? నేను ఏమన్నా ఒక్క మాటన్నా మాట్లాడానా? నేను ఒక్క చెడ్డమాటన్నా మాట్లాడానా? మీరు చెడిపోయింది కాకుండా, ఆ పిల్లల్ని చెడగొడు తున్నారే. నాకు ఒక్కటి మాత్రం తెలుసు. నాలుకకు మాత్రం నరం లేదు. నాలుక మాత్రం నరం లేనిది కాబట్టి అది ఎలా తిప్పితే అలా తిరుగుతూ వుంటుంది. ఏం చెబితే అది చెబుతుంది. కాని మనసనేది ఒకటి వుంటుంది సార్ ప్రతి ఒక్కరికీ. అది అంత తొందరగా మారదండీ? కానీ దానిని కూడా మార్చుకున్నటువంటి మహానుభావుడు మా ముద్దు కృష్ణమ నాయుడు గారు. ఆయన మారింది కాకుండా రేవంత్ రెడ్డిని చెడగొట్టాడండి.

నేనొక్కటే కోరుతున్నానండీ. స్పీకరు గారూ, ఆ ప్రక్క నుంచి ఈ ప్రక్కకు మారిని వారిని గాని, ఈ ప్రక్క నుంచి ఆ ప్రక్కకు మారిన వారిని గానీ కనీసం రెండు సంవత్సరాలైనా మళ్లా వారు

ఎన్నికయి వస్తే , వాళ్లు ఆ మారిన పార్టీని  విమర్శించకుండా వుండే రూలింగ్ ఏదైనా ఒకటి యివ్వండి సార్.  వాళ్లవల్లే చెడిపోతుందండీ ఈ వాతావరణం .   ఎందుకంటే వాళ్ల లాయల్టీస్‌ను ఎక్కువగా చూపించుకోవడం కోసం అసత్యాలు మాట్లాడేస్తున్నారు.

అదే విధంగా , మా ముఖ్య మంత్రి గారు యువకులను ప్రోత్సహించడంలో మొదట వుంటారు.  ఈ రోజు రేవంత్ రెడ్డి గారు మాట్లాడారు.  మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు యువకులను ప్రోత్సహించడంలో  చూపించే చొరవ  ఇందాక  రేవంతరెడ్డి గారు మాట్లాడిన మాట లలో స్పష్టంగా అందరికీ అర్థమైవుండాలి ప్రతిఒక్కరికీ కూడా.

ఏ పార్టీ అయినా, ఎవరైనా యువతరం రావాలని వాళ్ల భావాలు ఈ సమాజంలో పనికి రావాలన్న ఆలోచనతో వున్నటువంటి నాయకుడండీ మనందరి నాయకుడు, ఈ సభా నాయ కుడు.  అటువంటి  పరిస్థితుల్లో ఈ రోజు ఇందిరమ్మ ఇళ్ల గురించి  మాట్లాడుతూ  నామాల న్నారండీ  ( తెలుగు దేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి)  జాతీయ జెండా అంటే నామాలా సార్? ఒక్క సారి ఆలోచన చేయండి.  ఎంత తప్పు మాట మాట్లాడారో ఒక్కసారి అర్థం చేసుకోండి.  ఆలో చన చేసుకోండి. జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ప్రతి ఇంటి మీదా వేస్తే అది మూడు నామాలా? ఇటువంటి మాటలా?   ఇందిరా గాంధీ బొమ్మ పెడితే,  ఆమె ఆలోచనలే ఈ ప్రణాళికకు మార్గద ర్శకం అయ్యాయండీ.  ఆమె యొక్క తలపులు, ఆమె కన్న కలలు ఈ రోజు రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో సాఫల్యం అవుతున్నాయని మనవి చేస్తున్నాను. అటువంటి తల్లి ఫొటో పెట్టిన దానికి మనం అందరం  గర్వించాలండీ.  వీటిని విమర్శించిన దానికే  మీకు ప్రజలు తిరునామాలు పెట్టా రన్న మాట మాత్రం వాస్తవం .    మీ అందరికీ ప్రజలు తిరునామం పెట్టారండీ.  ఆ విషయాన్ని అర్థం చేసుకోమని మాత్రం  మనవి చేస్తున్నాను.

సార్, పెన్షన్స్ గురించి సార్.    పెన్షన్సు గురించి కూడా విమర్శించాలా సార్?  పెన్షన్సు యిస్తూ వుంటే, ఒక తల్లి , ముసలి తల్లి బాధపడుతూ వుంటే, ఒక ముసలి తల్లికి జరిగిన అన్యా యానికి ఆమె  బాధపడ్తూ వుంటే , అదీ మీ హయాంలో జరిగింది.  అప్పుడు  ఆయన చేసినటు వంటి పాదయాత్రా కార్యక్రమంలో , ఆ యొక్క మహా  సంగ్రామంలో................

(తెలుగు దేశం పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

అప్పుడు నీవు మాతోకాదూ వుండింది?  ఏందన్నా ఆరోజు మనమందరం ఆయనను మెచ్చుకు న్నామా లేదా?  మనం నడవలేము.  ఆ మహానుభావుడు నడిచె.  దానికి మనం బాధపడితే ఎలా? ఏదంటే అది మాట్లాడతారన్నా.   ఆ పెన్షన్సుకు సంబంధించి నేను మాట్లాడుతున్నాను సార్. పెన్షన్సు యిచ్చే సమయానికి ఆ నాటి స్థానిక ఎమ్మెల్యే రాలేదని...  ఎందుకంటే  ఆరోజు రాజశేఖర రెడ్డి గారి పాదయాత్ర ఆ దారిన సాగుతోంది.  ఆ రోజు   ఆ దారిన పోతున్న రాజశేఖర రెడ్డి గారి

పాదయాత్ర ఉత్సవాన్ని చూడలేక , అక్కడకు ఉదయాన రావలసిన శాసన సభ్యుడు సాయంకాలం ఎప్పుడో వస్తుంటే , ఉదయం నుంచీ కడుపు మాడ్చుకుని ఈ పెన్షన్సు కోసం ఒక **30** మంది పడి వున్నారు. ఆ **30** మందీ కూడా వీళ్లు విదిలిస్తున్న రూ.**75** ల కోసం అక్కడ కడుపు మాడ్చు కుని పడి వున్నారు. అదీ **4** నెలలకో, **5** నెలలకో ఒకసారి యిస్తున్నది. జన్మ భూమి అని పేరు పెట్టి, అదీ జనం లేరని వారిచ్చే ఈ **75** రూపాయల పెన్షన్‌ను ఈ **30** మందికి యిస్తామంటూ వారిని ఉదయం నుంచీ సాయంత్రం దాకా నిలబెట్టారు. వారు మండుటెండలో నిలుచుని వున్నారు. ఆ రోజు అక్కడకు పెన్షన్సును యిస్తామన్న ఎమ్మెల్యే రాలేదు గాని, అక్కడకు ఆ సమ యంలో పాదయాత్రలో వచ్చిన రాజశేఖర రెడ్డి గారు వారిని చూసి ఎందుకున్నారమ్మా అని అడిగితే ఆ నాడు వారు చెప్పిన విషయం , ' అయ్యా మేం మూడు నెలల నుంచీ ఈ పెన్షన్సు కోసం ఎదురు చూస్తున్నాము. ఈ రోజు పెన్షను యిస్తామన్నారు. నువ్వు వస్తున్నావని ఈ దారిలో ఆ ఎమ్మెల్యే పత్తా లేకుండా పోయాడు ' అనడం జరిగింది.

( తెలుగు దేశం పార్టీ సభ్యులు శ్రీ ఎమ్. నర్సింహులు నుంచి అంతరాయం )

అన్నా నేను ఏమైనా అన్నానా? ఏదైనా చర్చ సౌమ్యంగా జరిగితే బాగుంటుంది. చర్చ సౌమ్యంగా జరిగితే మా తప్పులుంటే మేం సరిచేసుకునే దానికి మాకు అవకాశం వుంటుంది. అంతే గానీ ఆ మాదిరి క్రూరంగా చూసీ అడిగితే భయం వేస్తుంది సార్. ఆ విధంగా బాగుండదు సార్. క్రూరంగా చూడ కూడదు సార్. ఏదైనా నమ్రతగా, వినయంగా అడగాలి.

సార్, పెన్షన్సు గురించి ఒక్క విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను సార్. రూ. **50** లేక **75** అదీ ఒక గ్రామానికి సంబంధించిన ఒక **20** మందికో, **30** మందికో మీరు యిస్తూ, మూడు నెలల కాలం వారిని కాచుకుని వుండమని, మూడు నెలల జన్మ భూమి కార్యక్రమంలో ఆ శాసన సభ్యుడు వచ్చేదాకా అలా నిలిపి వేయడం జరిగింది. ఆ రోజు ఆ శాసన సభ్యుడు అక్కడికి ఎందుకు రాలేక పోయాడో ఒకసారి మీరు ఆలోచించండి. ఆ రోజు అక్కడ రాజశేఖర రెడ్డి గారి పాదయాత్ర ప్రవాహంలా సాగుతోంది. ఆ ప్రవాహాన్ని చూసి ఆయన రాకపోతే, ఆ వృద్ధులు అక్కడ సాయంకాలం దాకా కాచుకుని వుండాల్సి వచ్చింది. అప్పుడే రాజశేఖర రెడ్డి గారు అక్కడకు రావడం, వారిని ఎందుకు వున్నారని అడగడం జరిగింది. మాకు పెన్షన్సు యిచ్చేది **30** మందికండీ. అందులో కూడా మూడు నెలలకు ఒకసారి రూ. **75** చొప్పున యిస్తుంటే, అది తీసు కోవడానికి వచ్చి వున్నామని చెప్పారు. అంతే కాకుండా వాళ్లు యింకా వాళ్లకేమైనా కొత్త పెన్షన్సు వస్తాయేమోనని కాచుకుని వున్నారట. వాళ్లు కొత్తవి ఏమైనా యిస్తారా అని అడిగితే , ఈ పెన్షన్సు పొందుతున్న **30** మందిలో ఎవరైనా ఒకరు ఛస్తే తప్ప కొత్త వారికి రావడం జరగదని చెప్పారట.

(అంతరాయం)

మా నెల్లూరులో కోమలా విలాస్ అని మలబారు వారి ఒక మంచి హోటల్ వుంది సార్. అక్కడ భోజనం బాగుంటుంది. ఇక్కడ ఒకడు కూర్చుని భోజనం చేస్తూనే వుంటాడు. అక్కడ రెండు మూడు టికెట్సు జరిగి పోతూ వుంటాయి. ఎందుకంటే ఈయన తిని లేస్తేనే గానీ ఆయన కూర్చో వడానికి వీలు లేదు. ఆ విధంగా మనిషి ఛస్తే తప్ప పెన్షన్ యివ్వనటువంటి కాలం మీది. కాబట్టి ఆ కాలాన్ని గుర్తు చేసుకోమని మాత్రం నేను మనవి చేస్తున్నాను.

అలాంటిది ఈ రోజు సాచ్యురేషన్ పాయింట్. ఈ సాచ్యురేషన్ పాయింట్ అనేది అర్థమే కాలేదు. ఎంతమంది వుంటే అంతమందికీ పెన్షన్సు యివ్వాలనేటువంటి మానవీయ హృదయం మా నాయకుడిది, రాజశేఖర రెడ్డి గారిదని మనవి చేస్తున్నాను. ధైర్యంగా, గర్వంగా చెప్పుకోగ లము. ఈ నాయకుడు మా నాయకుడని గర్వంగా తలయెత్తుకునేలా చేసే పరిస్థితి ఈ రోజు మాకు కల్పించారు మా రాజశేఖర రెడ్డి గారని చెప్పి మాత్రం మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

అలాంటిది ఈ రోజు **72** లక్షల మందికి ఈ రోజు ఈ ప్రభుత్వం పెన్షన్సును యిస్తున్నది. అంతే కాదు ఎనిమిదిన్నర లక్షల మందికి , వికలాంగులకు ఈ రోజు మనం పెన్షన్సు యిస్తున్నాం సార్.

ఈ రోజు ఎక్కడ **30** మంది? ఎక్కడ **300** మంది? ఈ రోజు ఒక్కొక్క గ్రామంలో , ఒక్కొక్క డివిజనులో, వార్డులో పోతూవుంటే ..........

( తెలుగు దేశం పార్టీ సభ్యులు డా. ఎస్. జనార్దన రెడ్డి నుంచి అంతరాయం )

నేను నాలుగు రోజుల నుంచి బడ్జెటు మీద మాట్లాడేందుకు కాచుకుని వున్నాను. నువ్వు వద్దులే.... నీతో నాకు కుదరదు. .........

మ.12.50

"ఉపాధి హామీ పథకం' గురించి కూడా వారు మాట్లాడారు.

(అంతరాయం)

మాకు డప్పు కొట్టాల్సిన పనిలేదు. అరే.. బాబూ.. నీకు ఒక విషయం చెపుతున్నాను. మా 'రాజన్న' చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాలన్నింటి గురించి చెప్పాలంటే ఒక్కో సభ్యునికి కనీసం 45 నిమిషాల సమయం పడుతుంది. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన పేర్లను చెప్పడానికే అంత సమయం పడుతుందని తెలియజేస్తున్నాను. రాజశేఖరరెడ్డి గారు అమలు చేసే కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు మీరు గానీ, నేను కానీ, ఇక్కడ ఉన్న వారు, ఒక్క రాజశేఖరరెడ్డి గారు తప్ప ఎవరైనా ఇక్కడ వరుసగా చెప్పగలిగితే మేము వెళ్లిపోతాము. చెప్పమనండి. 'ఉపాధి హామీ పథకాన్ని' కూడా వీరు విమర్శిస్తున్నారు. ఈ కాలంలో ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలనే అభిప్రాయంతో, ఉపాధి హామీని విమర్శించడమనేది చాలా అన్యాయం, అక్రమం అసమర్థత అని మాత్రం మనవి చేస్తున్నాను. ఉపాధి హామీ పథకం చెల్లింపులు ఈ

రోజు పోస్టాఫీసు ద్వారా అందిస్తోంది. ఇటువంటి కార్యక్రమం ఈ దేశంలో మన రాష్ట్రం చేస్తే అన్ని రాష్ట్రాల వారు పొగిడారు. ఇదేమైనా మీరు 'పనికి ఆహార పథకం' అనుకొన్నారా? ★★ © మీ అధినాయకుడు చెప్పినట్లు ★★ మెక్కిన పనికి ఆహార పథకమా? ఎవరు చేశారు ఈ పని అని అడుగుతున్నాను.

(అంతరాయం )

నేను అనలేదు. నేను అనలేదు. ఇది మీ అధినాయకుడు అన్న మాటలే. నాకు అటువంటి మాటలు రావు. మీ నాయకుడు చెప్పిందే నేను అన్నాను.

(అంతరాయం )

మిస్టర్‌డెప్యూటీస్పీకర్ : మీ రంతా కూర్చోండి. నేను మీకు అవకాశం ఇస్తాను. నాగం జనార్ధనరెడ్డి గారు.

డా. నాగం జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ముద్దు కృష్ణమనాయుడుగారి రాజకీయ జీవితం ప్రారంభమైంది తెలుగుదేశం పార్టీ నుండే. తెలుగుదేశం పార్టీ తరఫున వారు చర్చను ఇనీషియేట్ చేస్తే తప్పు పడుతున్నారు. ఈ బడ్జెట్‌ని ప్రవేశపెట్టింది ఎవరు? రోశయ్య గారు ప్రవేశ పెట్టారు. కౌన్సిల్‌లో దస్త్రాలు ఎత్తుకు వచ్చి నీ సంగతి చెపుతానని చెన్నారెడ్డి గార్కి చూపించి, మరుసటి రోజే మంత్రిగా ఇక్కడ కూర్చొని ఆయన బడ్జెట్ ఇక్కడ ప్రవేశపెట్టగా లేనిది.... బడ్జెటుగురించి మాట్లాడే హక్కు ముద్దుకృష్ణమ నాయుడు గార్కి లేదా?

MR. DY.SPEAKER : My request is that House should not resort to allegations and counter allegations.

డా. నాగం జనార్ధనరెడ్డి(నాగర్‌కర్నూల్): అధ్యక్షా, 'ఉపాధి హామీ పథకం' గురించి పెద్దలు చెపుతున్నారు. ఆ రోజు పనికి ఆహారం పథకానికి సంబంధించిన దస్త్రాలన్నిటిని మేము గాంధీ భవన్‌కి పంపించాము. మీకు దమ్ముంటే ఉపాధి హామీ పథకానికి సంబంధించిన దస్త్రాలను ఈరోజు మీ సమక్షంలో పెట్టమనండి. ఎంత అవినీతి జరిగిందో బైటపెడతాము. మా పిల్లేపల్లి మండలంలొ చేసిన పనికి కూలీ అడిగితే ఖాకీలతో కొట్టించారు. ఈ రోజు సోమశిల నుండి నీటిని తీసుకువెళుతుంటే, దాన్ని అడ్డుకోలేని ఈ అసమర్థ ఎమ్.ఎల్.ఏ., ఏదో గొప్పలు మాట్లాడుతున్నారు. నెల్లూరు జిల్లాను ఈ అన్నదమ్ములు కలిసి సర్వనాశనం చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : సార్, అసలు ఆయనకు ఎందుకు అవకాశం ఇచ్చారు? ఇస్తే మాట్లాడతారు. ఊరికే మనిషిని గీరుతారు. ఇది కరెక్టు కాదు. 'అసమర్థత' అన్నావు కదా. మళ్లీ చెపుతాను నీ సంగతి. రేవంత్‌రెడ్డికి ఒక విషయంలో ధన్యవాదాలు చెపుతాను. ఈ ప్రజా సంక్షేమ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలన్ని ఆయన మాకు గుర్తు చేశారు. రెండురూపాయలకు కిలో బియ్యం ఒక బృహత్తర పథకం. దాన్ని రేవంత్‌రెడ్డి గారి నాయకులైన చంద్రబాబునాయుడు గారు ఆపుచేశారు. పేద ప్రజలకు పట్టెడు అన్నం పెట్టాలన్న సంకల్పంతో మళ్లీ ఈ రోజు డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు పునః ప్రారంభించారు. స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ప్రారంభించిన ఈ పథకాన్ని చంద్రబాబునాయుడు గారు ఆపేస్తే, ఈ రోజు మన ముఖ్యమంత్రిగారు ఆ

---

© Expunged as ordered by the Chair

కార్యక్రమాన్ని పునరుద్ధరించారు. ఒక సామెత చెపుతాను. పెద్దవాళ్లందరూ ఒక బావి త్రవ్వితే వారి పిల్లలు వచ్చి ఆ బావిని పూడ్చేశారుట. ఆ విధంగా ఆయన చేశారు. రామారావు గారు ప్రవేశపెట్టిన పథకాన్ని చంద్రబాబునాయుడు గారు పూడ్చేశారు.

(అంతరాయం)

నేడు కిలో బియ్యం 20 నుండి 25 రూపాయలుగా ఉంటే, ఈ ప్రభుత్వం కేవలం రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని అందిస్తోందని తెలియజేస్తున్నాను. టోల్‌గేట్స్ గురించి చెప్పారు.

ఔటర్ రింగ్ రోడ్డు వంకర టింకర్లు తిరిగిందని అన్నారు. వక్ర బుద్ధితో చూసిన వారికి అది వంకర టింకరగానే ఉంటుంది. ఒకసారి ఆ రోడ్డుపై ప్రయాణించి చూడు నేను ఆ రోడ్డుపై 40 కి.మీ. వేగంతో వెళ్లి చూశాను. ఎంతో బాగుంది. వంద కి.మీ.ల వేగంగా వెళ్లవచ్చు. అది మీకు అర్థం కాదు. టోల్‌గేట్ సంస్కృతికి శ్రీకారం చుట్టిన మహానుభావులు తమరేనయ్యా. ఆ టోల్‌గేట్ సంస్కృతిని తీసుకవచ్చింది మీరే.

(అంతరాయం)

నేనేమి మాట్లాడదలచుకోలేదు. ప్రతి ఒక్కటి 'సత్యదూరం'... ★★ అంటే మళ్లీ అన్‌పార్లమెంటరీ వర్డ్ అంటారు. అందుకని సత్యదూరమైన మాటలు చెప్పారు. 'పరనింద వారి జన్మ హక్కు'.

(అంతరాయం)

నేడు ఆరోగ్య శ్రీ కార్యక్రమాన్ని తప్పు పట్టే పరిస్థితికి వచ్చారు. స్వచ్ఛమైన పాలను, స్వచ్ఛమైన పౌష్టికాహారం గుడ్డుని కూడా తప్పు పట్టే పరిస్థితికి వారు వచ్చారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రజల ఆరోగ్యానికి సంజీవని పర్వతం వంటిది. అటువంటి సంజీవనీ పర్వతాన్ని ప్రసాదించింది మన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు. ఎనిమిదివేల మంది చిన్న పిల్లలకు ఆపరేషన్స్ ఈ కార్యక్రమం ద్వారా జరిగాయి. మా జిల్లాకి సంబంధించిన ఆరోగ్య శ్రీ పరిస్థితులు ఎట్లా ఉన్నాయో చెపుతాను. మొన్న ఎలక్షన్స్‌లో కూడా నేను స్వయంగా రెవ్యూ చేశాను.

అదే విధంగా రేషన్ కార్డులు, 15 లక్షల మందికి ఆరోగ్యశ్రీ ఆపరేషన్స్ జరిగాయి.

(అంతరాయం)

మ.1.00

మీరు రూలింగ్ మాత్రం తప్పకుండా ఇవ్వండి. వారు ఎవరినీ విమర్శించకూడదనే రూలింగ్ ఇవ్వండి. వారిని మాట్లాడించవద్దు. పార్టీలు మారేవారిని మాత్రం మాట్లాడనీయవద్దని నేను మనవిచేస్తున్నాను. అసమర్ధ ఎమ్.ఎల్.ఎ.లు అని అన్నారు సర్. వారి దృష్టిలో సత్యాలన్నీ అసత్యాలే, మంచి అంతా చెడే. కడపకు నీరు ఎత్తుకుపోతున్నారని ఆయన అన్నాడు సర్. కడపకు

కాదు, అనంతపూర్‌కు అండీ, అనంతపూర్ జిల్లాకు అండీ. ఎక్కడైతే పెన్నా పుట్టిందో, ఎక్కడనుండైతే పెన్నా ప్రవాహం వస్తుందో అక్కడ గుక్కెడు త్రాగునీరు ఇవ్వటానికి వీలులేదా? ఈ మాట మీరు ఎన్నికల్లో చెప్పలేదే? ఆ టైమ్‌లో కడప, అనంతపూర్‌లలో ఒక్క మాట చెప్పి ఉండకూడదా? అందుకే మీకు అనంతపూర్‌లో బాగా జరిగింది. ఏ ఊరికిపోతే అక్కడ చెక్క భజన, అంతకు మించి ఏమీలేదు. ఏ ఊరికిపోతే అక్కడ నీరన్నీ మీవే అని చెప్పారు. అసలు పెన్నా పుట్టింది ఎక్కడ? ఆ నీరు ఎక్కడనుండి వచ్చింది? కడపలో ఎన్ని ఊర్లు మునిగాయో చెప్పండి. సోమశిల డ్యామ్ కట్టడంవలన నష్టపోయింది కడప ప్రజలు, కడప గ్రామాలు. అటువంటివారికి త్రాగటానికి నీరు ఇవ్వటానికి సమర్ధుడు కావాలా, అసమర్ధుడు కావాలా లేక లోపభూయిష్టంగా ఆలోచించేటువంటి మీవంటివారు కావాలా? మీ మనసు స్వార్ధపూరితంగా ఉంది. ఆ అబ్బాయి ప్రతిదానికి అడ్డం మాట్లాడతాడు. డాక్టర్‌గా ఉన్న మీకు కనీసం ఆ మాత్రం ★★ లేదా?

అధ్యక్షా, వ్యక్తి అభివృద్ధి అయినా, సమిష్టి అభివృద్ధి అయినా ప్రణాళికాబద్ధమైన ఉత్సాహం, సాహసం, ధీరత్వం, తెలివి, సమర్ధత, పరాక్రమంవంటి గుణాలే శ్వాసగా, ధ్యాసగా ప్రజాసేవలో తరించాలని, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలవాలనే అభిప్రాయంతో ఆంధ్ర రాష్ట్ర హితవు కోసం, ఆంధ్రజాతి యశోభివృద్దే ధ్యేయంగా, అదే ధ్యాసగా ఉన్నటువంటి మాన్యశ్రీ రాజశేఖరరెడ్డిగారి నేతృత్వంలో ఈనాడు దేశంలోనే ఎప్పుడూ లేనివిధంగా ప్రథమంగా 15 సంక్షేమ బడ్జెట్‌లకు రూపకల్పనచేసి అరుదైన రికార్డ్‌ను నెలకొల్పిన అపూర్వమైన ఆర్ధికశాఖామాత్యులు రోశయ్యగారిని సభాముఖంగా అభినందిస్తున్నాను. ఈ బడ్జెట్ స్వరూపం ఏవిధంగా ఉందంటే బహుజన హితాయ, బహుజన సుఖాయ అన్న బుద్దభగవానుని ఆదర్శాన్ని అక్షరాలా అమలుచేయటానికి అహర్నిశలు ప్రయత్నిస్తున్న రాజశేఖరరెడ్డిగారి ఆశయాలకు, ఆశలకు ఆదర్శమై నిలుస్తుంది ఈ బడ్జెట్.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: చెక్క భజన చేయమనండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: ఆ భజన చేసిచేసి అక్కడకు వెళ్లావు, అది తెలుసుకో. సర్, ఒక్క విషయం చెబుతాను సర్. ఈ మాదిరిగా గలాభా చేసినవారు మరలా తిరిగిరాలేదు. నేను మూడుసార్లనుండి చూస్తున్నాను సర్. అది అర్ధంచేసుకో.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి: మీ ముఖ్యమంత్రిగారు ఎంత అడ్డం పెట్టినా నేను వచ్చాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అన్నా, కూర్చో. బుద్ధభగవానుని ఆశయాలే తన ఆశయాలుగా తీసుకున్నారు. అందుకు సజీవమైన నిదర్శనమే నేటి మా పరిపాలన అని మనవిచేస్తున్నాను. ప్రజలకు శాంతిని, సంతోషాన్ని, శ్రేయస్సును, సుఖాన్ని కల్పించటమే కర్తవ్యంగా భావించాము.

"శాసించే పెదవులకన్నా సేవించే హస్తాలే పవిత్రమైనవి" అన్న జీసస్ పలుకులకు అనుగుణంగా పనిచేస్తూ రాష్ట్ర సంక్షేమానికి అవసరమైన సకల విజయాలతో నిండిన ఫెలిసిటేటింగ్ బడ్జెట్ ఇది. ప్రతిభావంతులైన ప్రియతమ విత్తమంత్రి రోశయ్యగారిచేత ఇటువంటి ఫెలిసిటేటింగ్ బడ్జెట్ ప్రవేశపెట్టించి జయహో కాంగ్రెస్ అని అన్పించారు. ఈరోజు జయహో కాంగ్రెస్ అని జనమందరితో అనిపిస్తున్నారు మన జన హృదయనేత రాజశేఖరరెడ్డిగారు. అన్నపూర్ణవంటి ఆంధ్రప్రదేశ్‌ను జలయజ్ఞంతో పరిపూర్ణ ధాన్యాగారంగా చేస్తున్న అపర భగీరథుడు రాజన్న అమృతహస్తాల ముద్ర ఈ బడ్జెట్ సమగ్ర స్వరూపంలో కన్పిస్తుందని తెలియచేస్తున్నాను. సంక్షేమానికి, అభివృద్ధికి నిధులు పెంచటమే ఆర్థికమాంద్యానికి సరైన మందని ఆర్థికమంత్రిగారు చెప్పటం నిజంగా హర్షణీయం. ప్రజలు ఆర్థిక పరిపుష్టి పొందాలంటే ఈ సమాజంలో మనీని పంప్ చేయవలసిన అవసరం ఉంది. ఈ డబ్బు ప్రజలచేతికి అందితే వారియొక్క కొనుగోలుశక్తి పెరుగుతుంది. కొనుగోలుశక్తితోపాటు డిమాండ్ కూడా పెరుగుతుంది. వస్తువుల, ఉత్పత్తుల డిమాండ్ పెరుగుతుంది. తద్వారా అభివృద్ధి సాధ్యపడుతుంది. దానికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచే అవకాశం వస్తుంది, ఓడరేవులు వస్తాయి. ఈనాడు నెల్లూరు జిల్లాకు వచ్చిన కృష్ణపట్నం ఓడరేవువల్ల నెల్లూరు స్వరూపమే మారిపోతోంది.

శ్రీ డి. నరేంద్రకుమార్: ఇచ్చింది ఎవరు?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అక్కడ చెట్లు నాటింది ఎవరు? అది చెప్పు. మీరేమీ చేయకపోతే ఆయనవచ్చి చెట్లు నాటారు. అదేవిధంగా విమానాశ్రయాలు, రోడ్లు, పారిశ్రామికవాడలు వస్తాయి. సెజ్‌లు, సెజ్‌లు అని ప్రతిఒక్కరు విమర్శిస్తున్నారు, సెజ్‌లగురించి మాట్లాడుతున్నారు. నెల్లూరులో మేమెన్నడూ చూడలేదు, సెజ్‌లవల్ల 15 ఇండస్ట్రీలు ప్రారంభమయ్యాయి. అదే ఆర్థికమంత్రిగారి ఆలోచనా విధానం. ప్రైవేట్, పబ్లిక్ పార్టిసిపేషన్‌తో ఆర్థిక పరిపుష్టిని సంపాదించుకోవటం మంచిదవుతుంది. ఆ ప్రతిపాదనే మనందరం ఈ బడ్జెట్‌లో చూస్తున్నాము. వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రముఖ ఆర్థికవేత్త ఇక్కడ గవర్నర్‌గా ఉన్నారు. రాజ్యసభ సభ్యులు డాక్టర్ సి. రంగరాజన్‌గారు ఎకనమిక్ టైమ్స్‌లో మే15వ తేదీనాడు చెప్పటం జరిగింది.
మ. 1.10

"Economic and Social Development needs to go hand in hand. It is like walking on two legs and ignoring any one of them will be made the State limping." అని చెప్పారు. అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండూ రెండు చేతుల్లా కలిసి నడవాలని నేను మనవి చేస్తున్నాను. శ్రీ రంగరాజన్ గారు చెప్పిన మాటలు అక్షరాలా మనం అమలు చేయాలని ప్రతిపక్షాల వారిని కోరుతూ ప్రతిపక్షాలన్నీ కూడా రాజశేఖర్‌రెడ్డి గారి వెంట నడిచినప్పుడే మనం అభివృద్ధి సాధిస్తామని మనవి చేస్తున్నాను. (అధికార పక్షం వైపు నుంచి హర్షధ్వానాలు)

అదే విధంగా రంగరాజన్ గారి వాక్యాల్ని ఆచరణలో పెట్టటమే ఈయొక్క బడ్జెట్ లక్ష్యమని తెలియచేస్తున్నాను. అవతల వాళ్లు లోటు బడ్జెట్ అంటున్నారు. దీనికి శ్రీ వాస్తా క్రిష్ణ గారు అనే ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త సూత్రాలను వంద శాతం అమలు చేయాల్సిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. "It is India's second war of independence. The crisis must be tackled on a war-footing. We need urgent regulatory reforms to woo private equity players in investing in the Indian infrastructure for overall economic development." అని శ్రీ వాస్తా కృష్ణమూర్తి గారు ఎకనమిక్ టైమ్సు పత్రికలో చెప్పటం జరిగింది. దాన్ని వంద శాతం అమలు చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల వెనుక పేద ప్రజల బాధలున్నాయి. అంటే మన నాయకుల ఆలోచనల వెనుక ఉన్నటువంటి పేద ప్రజల బాధల్నే ఆర్థిక మంత్రి గారు లెక్కల్లో చూపించారు. అంటే ఈ అంకెల వెనుక పేద ప్రజల బాధలున్నాయి. వాటి పరిష్కార మార్గాలున్నాయి. వాటిని నివారించుకునే ఆలోచన ఉంది. అందుకే బడ్జెట్ సమగ్ర స్వరూపాన్ని సంపూర్ణంగా చదవమని నేను సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. ఇది పేద, మధ్య తరగతి, దళిత, మైనారిటీ, విద్యార్థి, యువజన, మహిళ వర్గాల వారి యొక్క ఆశలకు ప్రతిరూపం అని సవినయంగా మనవి చేస్తున్నాను. ఆంధ్రమాత సేవలో తమ వ్యక్తిగత సుఖశాంతులను కూడా త్యాగం చేయడానికి వెనుదీయనటువంటి ధీర ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖర్‌రెడ్డి గారు అని మనవి చేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరాలు)

అందుకే వారి నేతృత్వంలో రాష్ట్ర ప్రజలు మళ్లీ పునరంకితమవ్వాలని మొన్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని గెలిపించారని తెలియజేస్తున్నాను. రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం వారి అవసరాలను చక్కగా తీర్చి వారి జీవనాన్ని శివమయం చేసి సుందరమయంగా చేయడమే మా లక్ష్యం మా గమ్యంగా సాగుతుందని, సాగుతూనే ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్ గురించి ప్రతిపక్షాల వారు లోటు బడ్జెట్ అని విమర్శించారు. కానీ నేను మనవి చేసేదేమంటే ఈ బడ్జెట్ ప్రజా సంక్షేమ బడ్జెట్ మాత్రమే కానీ లోటు బడ్జెట్ కాదని తెలియచేస్తున్నాను. (ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

నేను చదివింది పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అది కూడా బిఏ వరకే. నేను చంద్రబాబు నాయుడు గారి మాదిరి ఎం.ఏ ఎకనామిక్స్ చేయలేదు, బిఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మాత్రమే చేసాను. ఇప్పుడు లోటు బడ్జెట్ గురించి ప్రముఖ ఆర్థిక శాస్త్ర నిపుణులు శ్రీ ప్రేమ్ శంకర్ ఝా ఎకనామిక్స్ టైమ్స్‌లో ఒక విషయం చెప్పారు. "If the Government feels compelled to undertake more welfare measures this year it should do. Go through a deficit financing, even if that requires to break 1993 understanding with the RBI."

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఈ రోజు ఆర్థిక మాంద్యం అనేదానిని ప్రపంచమంతా ఒక పెద్ద భూతాన్ని చూసినట్లు వణికిపోతున్నది. ఇటువంటి సంకట పరిస్థితుల్లో బడ్జెట్ ఏవిధంగా ఉంటుందో అని అటు అధికార పక్ష ప్రజలు ఇటు ప్రతిపక్షాలు ఎంతో ఆతృతగా చూసారు. ఇక్కడ స్వపక్ష ప్రజలంటే రాష్ట్ర ప్రజలందరూ అని అర్థం. అయితే విత్త మంత్రి రోశయ్యగారు ఈ రాష్ట్ర ప్రజలు ఆనందించేలా మరో ప్రజా సంక్షేమ బడ్జెట్‌ను ఈ ప్రతిపక్షాలు కుంచించుకు పోయేలాగా, ఏడ్పుతో ఉండేలాగా రూ.1,03,485.33 కోట్లతో ఏ రాష్ట్రంలోనూ, ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టడానికి సాహసించలేని భారీ సంక్షేమ ప్రజా బడ్జెట్‌ను శంకరాచార్య మేధస్సుతో, బుద్ధ భగవానుని హృదయానికి దగ్గరగా, మహమ్మద్ ఆలోచనలకి ప్రతి రూపంగా ప్రవేశపెట్టగా వచ్చిందే ఈ బడ్జెట్ అని నేను మనవిచేస్తున్నాను.

(అధికార పక్షం సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

అదేవిధంగా, సోనియా గాంధీ గారు సగటు మనుషుల ప్రయోజనాలకే ప్రణాళికలను తయారు చేయాలని చేసిన సూచనలను, అలాగే భారత్‌లోని పల్లెలకు పట్టణాలకు తారతమ్యం లేకుండా ప్రభుత్వ ప్రణాళికల్ని ప్రజలందరికీ అందించాలన్న మన్మోహన్ జీ గారి భావనను మేళవించి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ చరిత్రలోనే లక్ష కోట్ల రూపాయల పైగా మొత్తంతో భారీ ప్రజాసంక్షేమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజలు విశ్వసించి, ప్రజాహృదయాలను గెలిచిన డా.రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం ఈరోజు ఈ రాష్ట్రం యొక్క ప్రగతిని ఈబడ్జెట్‌తో మలుపు తిప్పిందని మనవిచేస్తున్నాను. ప్రతి జీవిలోనూ భగవంతుడున్నాడు. జీవునికన్నా వేరే దైవం లేదు. ఎవరు జీవారాధకులు అవుతారో, వారే సత్యమైన దైవారాధకులు అన్న స్వామి వివేకానంద పలుకులకు, ఆదర్శానికి ఈ బడ్జెటు నిలువెత్తు దర్పణంగా నిలిచిందని మనవిచేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

సార్, ఆయన పేరు పెట్టుకున్నంత మాత్రాన అంత గొప్పవాడిని మాత్రం కాదు. మా తండ్రిగారు నాకు ఆ పేరు పెట్టారు కాని, నేను అంత గొప్పవాడినని అనుకోవడం లేదు. ఏదో ఆయన బోధించిన విషయాలు చదివి తెలుసుకొని, నేర్చుకొని కొంతైనా మారి మీకన్నా మంచోణ్ణనిపించుకోవాలని భావిస్తున్నాను.

మ.1.20

ఒక లక్షా డెబ్బై ఆరు వేల కోట్ల రూపాయలతో 81 సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి ఒక కోటి ఎకరాలకు పైగా బీడు భూములను హరితం చేసి ఆంధ్రప్రదేశ్‌కు వున్న అన్నపూర్ణ అనే పేరును సార్థకం చేశారు రాజశేఖర్‌రెడ్డిగారని మనవి చేస్తున్నాను. ఇది ఈనాడు వచ్చిన ఆలోచన కాదు అధ్యక్షా ! నాకేదో అధికారం వచ్చింది కదా, చేస్తాననే ఆలోచన కాదు. ఆయన మనసులో వున్న మాటలు గత అసెంబ్లీలో చెప్పినపుడు, ఓహో ఇదేనా ఆ ఆలోచన అని మాబోటి వాళ్లం అనుకున్నాం . మనమే కాదు రాష్ట్ర ప్రజలందరూ కూడా అనుకున్నారు. ఆయన చదువుకుంటున్న సమయంలో, ఆయన ఆ గ్రామాలపై ప్రయాణం చేస్తున్నపుడు అక్కడ వున్నటువంటి పచ్చటి భూములను చూసి, రాష్ట్రంలో ఇతర ప్రాంతాలలో వున్న బీడు భూములును కూడా ఈమాదిరిగా పచ్చటి పొలాలుగా చేస్తే బాగుంటుంది కదా అని రాజశేఖర్ రెడ్డిగారు ఆనాడే ఆలోచన చేశారు. భగవంతుని దయవల్ల ఈరోజు ఆయన ముఖ్యమంత్రి అయ్యారు, తనకున్న ఆలోచనలు సాకల్యం చేసుకున్నారు. కొన్ని లక్షల ఎకరాలను సాగునీటి క్రిందకు తీసుకొచ్చారు. అటువంటి ఆధునిక దేవాలయాలు నేడు రాష్ట్ర రైతాంగాన్ని మహారాజులను చేశాయి. ఇంతకు ముందు ఎవరో మాట్లాడుతూ రైతులను మహారాజులని అన్నారు. నిజంగా నేడు రైతులు మహారాజులే. రాజశేఖర్ రెడ్డి పాలనలో నేడు రైతులు మహారాజులయ్యారు. ఈ ఇందిరమ్మ పాలనలో రైతులందరూ మహారాజులే. వారికే మా అగ్రతాంబూలమని మనవి చేస్తున్నాను. రైతులను మహారాజులను చేసి, ఈ రాష్ట్రాన్ని తద్వారా దేశాన్ని సస్యశ్యామలం చేయడానికి జలయజ్ఞం క్రింద ఈ ఏడాది రూ. 17800 కోట్లు కేటాయించడమన్నది నిజంగా అభినందనీయమని తెలియజేస్తున్నాను. ఈరోజు ఎవరైతే విమర్శిస్తున్నారో వాళ్లే ఆనాడు జలయజ్ఞం ప్రారంభిస్తున్న సమయంలో ఇంత పెద్ద ఎత్తున సాగునీటి ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులెక్కడివి? అని అన్నారు. వారి ఫేస్‌కట్ల లాగానే అందరి ఫేస్‌కట్లు వుంటాయని అనుకుంటున్నారు. మనమేమీ చేయలేం, ఆ ఫేస్‌కట్లు అలాంటివి. నిధులు ఎక్కడి నుంచి తెస్తారు? ఇది జలయజ్ఞం కాదు ధనయజ్ఞమన్నారు. కోర్టుకు కూడా వెళ్లారు. మా నియోజకవర్గం నుంచే ఒక అప్రాచ్చుడు కోర్టుకెళ్లాడు. ఆవిధంగా కోర్టుకెళ్లి, అప్రాచ్యపు పనులు చేసి, సుప్రీంకోర్టువరకు వెళ్లి....

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి : సాగునీటి ప్రాజెక్టులకు రూ. 3వేల కోట్ల రూపాయలు ఎందుకు తగ్గించారో కూడా చెప్పండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : ప్రాజెక్టులు కట్టడమే దండగని అన్నారు మీరు. రాష్ట్ర ప్రజల కడుపు నింపే ఈ జలయజ్ఞం, ఈ ప్రాజెక్టులపై మీకెందుకు ఇంత కడుపు మంట అని అడుగుతున్నాను. ప్రజల కడుపులు నింపే ఈ ప్రాజెక్టులను చూసి మీకెందుకు ఇంతగా కడుపు మండిపోతోందని అడుగుతున్నాను. జలయజ్ఞం క్రింద చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి సమర్థ పాలనకు, నాయకత్వానికి కీర్తి కిరీటాలుగా నిలిచిపోతాయనే అక్కసుతో, ఆక్రోశంతో, ఓర్వలేని తనంతో మీరు ఈనాడు ఇన్ని ఆరోపణలు చేస్తున్నారే తప్ప మరొకటి కాదు . ఒక విషయాన్ని మాత్రం మనవి చేస్తున్నాను, అదృష్టవంతుని ఎవ్వరూ చెడపలేరు, దురదృష్టవంతుని ఎవ్వరూ బాగు చేయలేరు. ఈ జలయజ్ఞంపై మీరు అభాండాలు వేసినందుకు మొన్న జరిగిన ఎన్నికలలో ఇంతింత పెద్దపెద్ద బండలు వేశారు ప్రజలు మీమీద. జలయజ్ఞం వద్దని అంటున్న ప్రతిపక్ష నాయకులను ఒక విషయం అడుగుతున్నాను.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : కృష్ణానది మీద, గోదావరి నది మీద పై రాష్ట్రాలు అక్రమంగా, అన్యాయంగా ప్రాజెక్టులు కడుతుంటే మీకు కళ్లు కనబడడం లేదా?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులను ఒకటి అడుగుతున్నాను. జలయజ్ఞం వద్దంటున్నారు కదా మరి ఏ యజ్ఞం చేయాలి? ఇంకుడు గుంటల యజ్ఞం ఏమైనా చేయమంటారా? ఇంకుడు గుంటలతో ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారా? అని అడుగుతున్నాను. నిన్న మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి ప్రస్తావన వచ్చింది. బ్రహ్మానందరెడ్డిగారి శత జయంతి ఉత్సవాలు ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఆ ఫంక్షన్‌కు నేను కూడా వెళ్లాను . అక్కడ వున్నటువంటి బ్రహ్మానందరెడ్డి చిత్రాలను చూస్తున్నపుడు – ఫోటోలు తీస్తున్నపుడు, రాజశేఖర్‌రెడ్డిగారి వంటి జనాకర్షణ గల నాయకుని ప్రక్కన, ఇటువంటి ఆధునిక దేవాలయాల ప్రక్కన నిలబడి ఫోటోలు తీయించుకునే అదృష్టం మనకు కలిగింది, లేకపోతే ఇంకుడు గుంటల దగ్గర నిలబడి ఫోటోలు తీయించుకునే పరిస్థితి వచ్చి వుండేదని అనుకున్నాం .

అధ్యక్షా, రాష్ట్రంలో పేద ప్రజలకు మెరుగైన, మేలైన కార్పోరేటు వైద్యం అందించాలనే సదుద్దేశ్యంతో దేశంలోనే విప్లవాత్మకమైన ఆరోగ్య శ్రీ పథకాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టారు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ..

(అంతరాయం)

పేదవారికి ఖరీదైన వైద్యాన్ని ప్రభుత్వ ఖర్చుతో అందించాలన్న ముఖ్యమంత్రిగారి చిరకాల కల నేడు పేదలకు ప్రాణపదం అవుతుందని, ప్రాణదానం అవుతుందని మనవి చేస్తున్నాను. జలయజ్ఞంతో అపర భగీరథుడని కీర్తి పొందినటువంటి ముఖ్యమంత్రిగారు ఆరోగ్యశ్రీ తో ప్రాణదాతగా పేదల గుండెలలో శాశ్వతంగా నిలిచిపోతారని మనవి చేస్తున్నాను. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 1100 ల ఆపరేషన్స్ రూ. 3వేల కోట్ల ఖర్చుతో ఈరోజు జరుగుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకానికి రూ. 925.50 కోట్లు కేటాయించిన రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తోందనే మాట చెప్పక తప్పదు. ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి నా అనుభవం ఒకటి

చెబుతాను.   నా నియోజకవర్గంలో ఒక వీధి వుంది.   ఆవీధిలో కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ ఓట్లు పడేవి కావు, ఎప్పుడూ మీకే(తెలుగుదేశం) వేసేవాళ్లు . అటువంటి వీధి దగ్గరకు వెళ్లినపుడు – ఈ వీధిలోకి వెళ్లొద్దురా , ఈ వీధిలోకి వెళితే మనకు ఓట్లు రావు అని మా వాళ్లతో నేనంటే ,  అప్పుడు  ఆ వీధిలో వున్న వాళ్లందరిని ఒకతను బయటకు తీసుకొచ్చాడు.   ఆవీధిలో వుండే 200 కుటుంబాల వాళ్లు బయటకు వచ్చి, సార్ మా వీధికి తప్పకుండా  రండి, గతానికి ఇప్పటికి ఎంత మార్పు వచ్చిందో ఒకసారి మమ్ములను చూడండని చెప్పి మమ్ములను పిలుచుకెళ్లారు.   అందులో ఒకతను నిర్భయంగా చొక్కా విప్పి చూపించాడు, అతనికి బైపాస్ ఆపరేషన్ జరిగింది. ఈరోజు నాప్రాణాలు ఇంకా వున్నాయంటే అది ఆ మహానుభావుడు రాజశేఖర్‌రెడ్డిగారి వల్లనే అని చెప్పాడు.   మనమంతా అనుకున్న విధంగానే  ప్రాణదాతగా నిశ్చలంగా ప్రజల హృదయాలలో నిలిచిపోతారు రాజశేఖర్‌రెడ్డిగారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ.1.30

అటువంటి ఆరోగ్యశ్రీకి కూడా వీళ్లు తెగులు పట్టిస్తున్నారు.  అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పమనండి. జలయజ్ఞంలో, ఆరోగ్యశ్రీలో అవినీతి చూపించండి అని అంటే ......

శ్రీ డి. నరేంద్ర కుమార్‌: మీరు చెప్పిన వీధిపేరు ఏమిటి?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: వై.టి.నాయుడుగారి వీధి .

(అంతరాయం )

ఇప్పుడు బాగుందా. రాజశేఖర్ రెడ్డిగారి  ప్రజా రంజక పథకాల వల్ల, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు  వారి రాజకీయ భవిష్యత్తుకు ఉరితాళ్లు అవుతాయని ఓర్వలేనితనంతో మాట్లాడుతున్నారు తప్ప ఇంకొకటి కాదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి నవ్వులు )

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి: రాజశేఖర్ రెడ్డిగారి ముఖం చూడండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: ఆరోగ్యశ్రీ పథకంలో  రెండు జబ్బులను చేర్చమని రాజశేఖర్ రెడ్డిగారిని, రోశయ్యగారిని కోరుతున్నాను.   జనం కోసం బాధ పడుతుంటే  రెండు రకాల జబ్బులను  పొందుపరచాలి. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చెప్పడం అనేది ఒక జబ్బు. ఆ జబ్బును  ఆట్టిజమ్ అంటారు.   అది మన తెలుగుదేశం నాయకులకు ఉంది.   దానిని ఆరోగ్యశ్రీలో ఇంక్లూడ్ చేయండి.   ఆర్థిక మంత్రి ఆర్థికవేత్తే కాదు ఆరోగ్యం గురించి తెలిసిన వేత్త కూడా .  ఈ మధ్యకాలంలో సన్‌ఫ్లూ, స్వైన్‌ఫ్లూ కంటే కూడా పవర్ ఫ్లూ ఎక్కువ అయింది.   దీనిని కూడా ఆరోగ్యశ్రీలో చేర్చండి.   ఫ్రీగా చేస్తాము.   ఈ బడ్జెట్ చదవగానే మన మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబుగారు  బోలు బడ్జెట్ అని అన్నారు.  బోలు బడ్జెట్ కాదు, ఇది ఫుల్లీ లోడెడ్ బడ్జెట్ అని మనవి చేస్తున్నాను.  ఇటువంటి విమర్శలు చేసేవారికి  భర్తృహరి  ఒక మాట చెప్పారు.  స్వచ్ఛమైన జ్ఞానంతో అహంకరించే మానవుడిని  బ్రహ్మ దేవుడు కూడా సంతోషపెట్టలేడని చెప్పాడు.

రాహుల్‌గాంధీ నాయకత్వంలో  యువతరానికి పెద్దపీట వేయాలని రాజశేఖర్ రెడ్డిగారి నేతృత్వంలో యువత కోసం  గౌరవ విత్త మంత్రిగారు ప్రతి విభాగంలో  ఆ యొక్క పోకడలు కనిపిస్తున్నాయి.

జాతీయ మేధావి శ్రీ బి.ఆర్.కృష్ణ అయ్యర్ రాహుల్‌కు వ్రాసిన బహిరంగ లేఖకు చదువుతాను.

Dear Rahul Gandhi,

Although I have not met you, I have heard of you as one who is compassionate to the poor and by implication a socialist.

ఇది హిందూలో వచ్చిన బహిరంగ లేఖ. దానిని రోశయ్యగారు బడ్జెట్‌లో ప్రతిబింబింప చేశారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: రేపు కంటిన్యూ చేయమంటారా? మీరు ఏమి చేయమంటే అది చేస్తాను. అయామ్ నాట్ ఎ బ్యాడ్ స్టూడెంట్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మీరు ఇంకా టైమ్ కావాలంటే you can continue on Monday. Or if you wish to conclude, you can conclude.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: సోమవారం కంటిన్యూ చేయమంటారా?

MR.DEPUTY SPEAKER: Yes. The House is adjourned to meet again at 8.30 a.m. on 3rd August, 2009.

(Then the House adjourned at 1.37 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 3rd August, 2009.)